ESTD : 1999
# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY

## స్టేట్ విజన్
STATE VISION

మంగళవారం 16-02-2026 పేజీలు : 16

## రామగుండం కార్పొరేషన్ పీఠం
# కాంగ్రెస్ కైవసం...

- మేయర్ గా మహంకాళి స్వామి,
- డిప్యూటీ మేయర్ గా పాతిపెల్లి ఎల్లయ్య.

3 పేజీలో...

# మహాశివరాత్రి సందర్భంగా కేతకీ క్షేత్రాన్ని సందర్శించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ

జహీరాబాద్ ఫిబ్రవరి 16 (విజన్ ఆంధ్ర): మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా ఝరాసంగంలో ఉన్న ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రమైన శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామి దేవస్థానంను రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన మంత్రి గారికి ఆలయ అర్చకులు, దేవాదాయశాఖ అధికారులు పూర్ణకుంభ స్వాగతం పలికి స్వామివారి దర్శనానికి తీసుకువెళ్లారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు వేదాశీర్వచనాలు అందజేసి, అధికారులు తీర్థప్రసాదాలు మంత్రి వెంట ఆందోల్-జోగిపేట మున్సిపాలిటీ ఎన్నికల్లో విజయం సాధించిన నూతన కౌన్సిలర్ సభ్యులు, నియోజకవర్గ ముఖ్య నాయకులు జగన్మోహన్ రెడ్డి, సురేందర్ గౌడ్, కృష్ణారెడ్డి, రామ్ రెడ్డి, మునిపెల్లి



అధ్యక్షులు సతీష్, ధనుంజయ రెడ్డి, మాజీ జెడ్పీ చైర్మన్ సునీత హనుమంతరావు పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్ పురపాలక చైర్ పర్సన్‌గా దండి లక్ష్మి వైస్ చైర్ పర్సన్‌గా చిత్తారి పద్మ

హుస్నాబాద్ పురపాలక చైర్ పర్సన్ గా దండి లక్ష్మి వైస్ చైర్ పర్సన్ గా చిత్తారి పద్మ



7 పేజీలో...

## బాల్య వివాహ నిర్మూలన
# అందరి బాధ్యత



14 పేజీలో...

## దళితులను రక్షించేందుకే జాతీయ ఎస్సీ కమిషన్

- రాజేష్ హత్య కేసు పై జాతీయ ఎస్సీ కమిషన్ అధికారులపై ఆగ్రహం
- కర్ల రాజేష్ హత్య కేసు పై చార్జ్ షీట్ ఎందుకు వేయలేదు
- సీఐతోపాటు వెంటనే ఎస్ఐని సస్పెండ్ చేయాలి
- రాజేష్ డెడ్ బాడీని రీపోస్టుమార్టం చేయాలి
- కమిషన్ ప్రశ్నలకు సమాధానం ఇవ్వకపోతే ఎస్సీ ఎస్టీ సెక్షన్ 4 ప్రకారం
- రాజేష్ తల్లి కి ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలన్నీ వర్తింపజేయాలి

జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామచందర్ స్పష్టం



16 పేజీలో...

## జనగామ మున్సిపల్ చైర్మన్ ఎన్నిక
# వాయిదా



ఎన్నికను వాయిదా వేస్తున్నట్లు మీడియాతో చెబుతున్న ఆర్డీవో గోపి రామ్

10 పేజీలో...

## నిజామాబాద్ మేయర్‌గా
# కూరగాయల ఉమారాణి



నిజామాబాద్ ఫిబ్రవరి 16:( విజన్ ఆంధ్ర ) నిజామాబాద్ నగరపాలక సంస్థ మేయర్ గా కాంగ్రెస్ పార్టీకి చెందిన 49వ డివిజన్ కార్పొరేటర్ కూరగాయల ఉమారాణి ఎన్నికయ్యారు. సోమవారం మున్సిపల్ కార్పొరేషన్ లోని సమావేశం మందిరం లో కాంగ్రెస్, మజ్లిస్ పార్టీల కార్పొరేటర్లు చేతులెత్తి ఉమారాణి ని మేయర్ గా, డిప్యూటీ మేయర్ గా ఎంఐఎం 54 వ డివిజన్ కార్పొరేటర్ సల్మా తహసీన్ లను ఎన్నుకున్నారు. ముందుగా మున్సిపల్ ఎన్నికల్లో గెలుపొందిన కార్పొరేటర్ల చేత నిజామాబాద్ ఆర్డిఓ రాజేంద్ర కుమార్ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం మేయర్ ఎన్నిక నిర్వహించారు. కార్పొరేషన్ లోని 14 మంది మజ్లిస్ పార్టీ కార్పొరేటర్ల మద్దతుతో 17 మంది కార్పొరేటర్లు ఉన్న కాంగ్రెస్

## కుత్బుల్లాపూర్‌లో బీజేపీ బలోపేతానికి దిశానిర్దేశం

- రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావుతో కార్పొరేటర్ రావుల శేషగిరి సమావేశం
- స్థానిక సమస్యలు, సంస్థాగత విస్తరణపై సమగ్ర చర్చ
- కార్యకర్తల సమన్వయంతో ముందుకెళ్లాలని పిలుపు

4 పేజీలో...



## వనదుర్గా క్షేత్రానికి .. సంస్థాన్ బండి పయనం

పాపన్నపేట, ఫిబ్రవరి 16 విజన్ ఆంధ్ర: ఏడుపాయల వనజాతరలో రెండవ రోజు ప్రధాన ఘట్టం బండ్ల ఊరేగింపు భక్తులకు కనువిందు చేయనుంది. జాతరలో మొదటి బండి సంస్థాన్ పాపన్నపేట కావడంతో పోలీస్ బందోబస్తుతో ముందుకు వెళ్తుంది. సోమవారం ఉదయం పాపన్నపేట నుండి నామపూర్ మీదుగా ఏడుపాయలకు బయలుదేరింది. చరిత్రలో ప్రధాన ఘట్టమైన ఈ తంతు ను కనులారా చూసేందుకు పలు గ్రామాలు ప్రజలు భారీ ఎత్తున తరలివచ్చారు. బండి కి పసుపు,కుంకుమ పెట్టి, కొబ్బరికాయలు కొట్టి దుర్గా మాతను స్మరించుకున్నారు .

## నిజామాబాద్ మేయర్‌గా కూరగాయల ఉమారాణి

పార్టీ మేయర్ పీఠాన్ని కైవసం చేసుకుంది. బిఆర్ఎస్ పార్టీ నుండి గెలుపొందిన ఒకే ఒక కార్పొరేటర్ పేట విజయలక్ష్మి కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపారు. మేయర్ పీఠానికి అవసరమైన మ్యాజిక్ ఫిగర్ 33 కాగా రెండు ఎక్స్ అఫీషియో సభ్యులను కలుపుకొని మొత్తం 34 మంది సభ్యులైయ్యారు. దీంతో అధికారులు నిజామాబాద్ మేయర్ గా కూరగాయల ఉమారాణి ఎన్నికైనట్లు అధికారికంగా ప్రకటించారు. మరోవైపు బీజేపీ 28 మంది కార్పొరేటర్లు ఒక ఎంపీ, ఇద్దరు ఎమ్మెల్యేలు ముగ్గురు ఎక్స్ అఫీషియోల సభ్యులతో 31 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు సోమవారం ఉదయం గెలుపొందిన కార్పొరేటర్లను క్యాంపుల నుండి ప్రత్యేక బస్సుల ద్వారా మున్సిపల్ కార్పొరేషన్ కు తరలించారు. ముందుగా నూతనంగా మేయర్గా ఎన్నికైన ఉమారాణి 49వ డివిజన్ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా తనకు మేయర్ పదవి అవకాశాన్ని కల్పించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పెద్దలకి ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఆమె ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.పార్టీకి ఎల్లవేళలా సేవ చేస్తానని, ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉండి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆమె మనస్ఫూర్తిగా ప్రమాణం చేశారు.

## రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన కానిస్టేబుల్‌ను పరామర్శించిన పోలీస్ కమీషనర్

నిజమాబాద్ ఫిబ్రవరి 16:( విజన్ ఆంధ్ర) జిల్లా పాస్ పోర్ట్ కార్యాలయం లో విధులు నిర్వహించే, పోలీస్ కానిస్టేబుల్ ఎన్. గంగా ప్రసాద్ ఈనెల ఆదివారం రోడ్డు ప్రమాదంలో గాయపడిన వెంటనే త్వరిత్తగతినా జిల్లా కేంద్రంలో గల మెడికవర్ హాస్పిటల్ నిజామాబాదు యందు చికిత్స కోసం చేర్పించారు.చికిత్స పొందుతున్న కానిస్టేబుల్ ను పోలీస్ కమీషనర్ శ్రీ పి. సాయి చైతన్య, సోమవారం పరామర్శించారు.

ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ ప్రసాద్ ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అతనికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. బాధితుడి కుటుంబ సభ్యులతో మాట్లాడి , వారికి ధైర్యం చెప్పారు. చికిత్సకు సంబంధించి పోలీస్ శాఖ నుండి పూర్తి సహాయ, సహకారాలు ఉంటాయని, పోలీస్ కమీషనర్ భరోసా



ఇచ్చారు.హౌఈ సందర్భంగా మెడికవర్ హాస్పిటల్ కు చెందిన డాక్టర్ ప్రశాంత్ (పలమనాలజిస్ట్), డాక్టర్ మణిదీప్ రెడ్డి (ఆర్తోపెడిక్ సర్జన్), డాక్టర్ వను ( అనాస్తిషియా ) , జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఎస్సై సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొనడం జరిగింది.

## సీఎం క్రిస్మస్ విందుకు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌కు ఆహ్వానం

### కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పాస్టర్స్, క్రిస్టియన్ అసోసియేషన్ సభ్యుల మర్యాదపూర్వక భేటీ

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 16 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడుని నియోజకవర్గంలోని వివిధ డివిజన్లకు చెందిన పాస్టర్స్, క్రిస్టియన్ అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో నిర్వహించనున్న క్రిస్మస్ విందు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని కోరుతూ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా పాస్టర్స్ సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ, సామాజిక ఐక్యత, సౌభ్రాతృత్వానికి క్రిస్మస్ పర్వదినం ప్రతీక అని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఐకమత్యంతో ముందుకు సాగాలని, శాంతి సందేశాన్ని వ్యాప్తి చేయడమే ఈ విందు లక్ష్యమని తెలిపారు. ఆహ్వానాన్ని స్వీకరించిన కూన శ్రీశైలం గౌడ్ క్రిస్టియన్ సోదర సోదరీమణులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, సమాజంలో సామరస్య వాతావరణం నెలకొల్పడంలో ప్రతి వర్గం పాత్ర కీలకమని పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజల అభ్యున్నతే తన లక్ష్యమని, ప్రతి మత పండుగను సమాన గౌరవంతో జరుపుకోవడం మన సంస్కృతికి ప్రతిబింబమని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌడి శేఖర్, రవికుమార్, సంజీవ్ కుమార్,



క్రిష్ దాస్, డేవిడ్ శెట్టి, ఏసురత్నం, సుధాకర్, స్వీట్ బాబు తదితరులు మరియు వివిధ డివిజన్లకు చెందిన పాస్టర్స్, క్రిస్టియన్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. క్రిస్మస్ విందు కార్యక్రమం శాంతి, సోదరభావాన్ని ప్రతిబింబించేలా విజయవంతం కావాలని పాల్గొన్నవారు ఆకాంక్షించారు.

## ప్రశాంతంగా నిజామాబాద్ మున్సిపల్ ప్రత్యేక సమావేశాలు

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దిశానిర్దేశం కట్టుదిట్టమైన ఏర్పాట్లు**

**సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించిన ప్రిసైడింగ్ అధికారులు**

**నిజామాబాద్ నగర పాలక సంస్థ మేయర్ గా కూరగాయల ఉమారాణి**

**డిప్యూటీ మేయర్ గా సల్మా తహసీన్ ఎన్నిక**

నిజామాబాద్, ఫిబ్రవరి 16 : (విజన్ ఆంధ్ర )నిజామాబాద్ జిల్లాలోని నగర పాలక సంస్థతో పాటు బోధన్, ఆర్మూర్, భీంగల్ మున్సిపాలిటీల ప్రత్యేక సమావేశాలు సోమవారం ప్రశాంతంగా ముగిసాయి. నూతనంగా ఎన్నికైన సభ్యుల ప్రమాణ స్వీకారం, మేయర్/డిప్యూటీ మేయర్, చైర్ పర్సన్/వైస్ చైర్ పర్సన్ ల ఎన్నిక కోసం నిర్వహించిన ఈ ప్రత్యేక సమావేశాలకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి మార్గనిర్దేశంలో అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. నిజామాబాద్ నగరపాలక సంస్థ సమావేశానికి నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్ ప్రిసైడింగ్ అధికారిగా వ్యవహరించగా, బోధన్, ఆర్మూర్ లలో సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియ, భీంగల్ లో జెడ్పీ సీ.ఈ.ఓ సాయగౌడ్ పీ.ఓగా బాధ్యతలు నిర్వర్తించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన మేరకు ఉదయం 11.00 గంటలకు ప్రత్యేక సమావేశాలు ప్రారంభం అయ్యాయి. ఆయా పార్టీల వారీగా సభ్యులు సమావేశ మందిరాలలోకి చేరుకోగా, తెలుగు అక్షరమాలను అనుసరిస్తూ వరుస క్రమంలో నూతనంగా ఎన్నికైన సభ్యులతో ప్రిసైడింగ్ అధికారులు ముందుగా ప్రమాణ స్వీకారం చేయించారు. ఎక్స్ అఫీషియో సభ్యులుగా హోదా కలిగిన ఎం.పీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు సైతం స్పెషల్ మీటింగ్ లకు హాజరై మేయర్/డిప్యూటీ మేయర్, చైర్ పర్సన్/ వైస్ చైర్ పర్సన్ ఎన్నికలో పాల్గొన్నారు. ఎన్నికల సాధారణ పరిశీలకులు సీహెచ్.సత్యనారాయణ రెడ్డి ఎన్నిక ప్రక్రియను నిశితంగా పర్యవేక్షణ జరిపారు.

మద్యాహ్నం 12.30 గంటలకు సరిపడా కోరం ఉందని నిర్ధారించుకున్న మీదట ఎన్నిక ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. నిజామాబాద్ నగర పాలక సంస్థ మేయర్ పదవి కోసం కాంగ్రెస్ అభ్యర్థిగా 49వ డివిజన్ నుండి ఎన్నికైన కూరగాయల ఉమారాణి పేరును ఆ పార్టీకి చెందిన సభ్యుడు అగ్గు బోజన్న ప్రతిపాదించగా, అబుద్ బిన్ అథర్ బలపర్చారు. అలాగే, భారతీయ జనతా పార్టీ మేయర్ అభ్యర్థిగా జి.స్రవంతి రెడ్డి పేరును వీరమాచినేని ప్రమోద్ కుమార్ ప్రతిపాదించగా, ఎర్రం సుధీర్ బలపర్చారు. డిప్యూటీ మేయర్ పదవి కోసం ఎ.ఐ.ఎం.ఐ.ఎం తరఫున సల్మా తహసీన్, బీజేపి అభ్యర్థిగా బంటు రాము పోటీ పడ్డారు. దీంతో అధికారులు చేతులెత్తే విధానం ద్వారా ఎన్నిక జరిపించారు. నగర పాలక సంస్థలో మొత్తం 60 కార్పొరేటర్ లతో పాటు నిజామాబాద్ ఎం.పీ ధర్మపురి అరవింద్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యేలు డాక్టర్ భూపతి రెడ్డి, ధనపాల్ సూర్యనారాయణ, పి.రాకేశ్ రెడ్డిలు ఎక్స్ అఫీషియో హోదాలో ఓటింగ్ ప్రక్రియలో పాల్గొన్నారు. మొత్తం 65 మంది సభ్యులకు గాను 34 మంది సభ్యులు కాంగ్రెస్ అభ్యర్థిని కూరగాయల ఉమారాణిని మేయర్ గా, ఎఐఎంఐఎం అభ్యర్థిని సల్మా తహసీన్ ను డిప్యూటీ మేయర్ గా మద్దతు తెలిపారు. బీజేపీ అభ్యర్థులుగా పోటీ పడిన జి.స్రవంతి రెడ్డి, బంటు రాములకు 31 మంది మద్దతు లభించింది. దీంతో నిజామాబాద్ నగర మేయర్ గా ఉమారాణి, డిప్యూటీ మేయర్ గా సల్మా తహసీన్ లు ఎన్నికైనట్లు ప్రిసైడింగ్ అధికారి ప్రకటించి వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ క్షేత్రస్థాయిలో స్వీయ పర్యవేక్షణ జరుపుతూ, ఎలాంటి గందరగోళానికి తావులేకుండా ఎన్నికల సంఘం నిబంధనలను తు.చ తప్పకుండా పాటిస్తూ, వీడియో చిత్రీకరణ నడుమ పూర్తి పారదర్శకంగా ఈ ఎన్నికల ప్రక్రియను జరిపించారు.

ఇదే తరహాలో బోధన్ మున్సిపల్ చైర్ పర్సన్ గా తూము పద్మాశరత్ రెడ్డి, వైస్ చైర్ పర్సన్ గా ఇలియాస్ అలీని, ఆర్మూర్ లో మున్సిపల్ చైర్ పర్సన్ గా లహరి స్వామి, వైస్ చైర్ పర్సన్ గా కాటిపల్లి వెంకట్ రెడ్డిని, భీంగల్ లో మున్సిపల్ చైర్ పర్సన్ గా బి.నాగమణి స్వామి, వైస్ చైర్ పర్సన్ గా లతలను ఎన్నుకున్నారు. మేయర్/డిప్యూటీ మేయర్, చైర్ పర్సన్/ వైస్ చైర్ పర్సన్ ల ఎన్నికను పురస్కరించుకుని ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు తావులేకుండా మున్సిపల్ కార్యాలయాల వద్ద కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. నిజామాబాద్ నగర పాలక సంస్థ కార్యాలయం వద్ద అదనపు డీ.సీ.పీ బస్వారెడ్డి, ఏ.సీ.పీ ప్రకాష్ ఇతర పోలీసు అధికారులు బందోబస్తును పర్యవేక్షించారు.

# రామగుండం కార్పొరేషన్ పీఠం కాంగ్రెస్ కైవసం...



గోదావరిఖని ఫిబ్రవరి-16(విజన్ ఆంధ్ర) పెద్దపల్లి జిల్లా పరిధిలోని రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించి కార్పొరేషన్ పీఠాన్ని కైవసం చేసుకుంది. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో కార్పొరేటర్ల ప్రమాణ స్వీకారం అనంతరం రామగుండం కార్పొరేషన్ మేయర్ గా మహంకాళి స్వామి డిప్యూటీ మేయర్ గా పాతిపల్లి ఎల్లయ్యను ఎన్నికయ్యారు.

నూతన మేయర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ.... నగర అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల, పారిశుధ్యం, తాగునీటి సమస్యల పరిష్కారం తమ ప్రాధాన్య క్రమంలో ఉంటాయని తెలిపారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా పారదర్శక పాలన అందిస్తామని హామీ ఇచ్చారు. డిప్యూటీ మేయర్‌గా ఎన్నికైన పాతిపెల్లి ఎల్లయ్య మాట్లాడుతూ... పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, నగరాభివృద్ధిలో మేయర్‌కు పూర్తి సహకారం అందిస్తానని పేర్కొన్నారు.

## కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి వారి దేవస్థానంలో హుండీ లెక్కింపు



మల్యాల. ఫిబ్రవరి 16( విజన్ ఆంధ్ర ): మల్యాల మండలంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి వారి దేవస్థానంలో భక్తులు సమర్పించుకున్న కానుకల హుండీ లెక్కింపు వచ్చే గురువారం, ఫిబ్రవరి 19, 2026 రోజున ఆలయ ప్రాంగణంలో ఈ హుండీ లెక్కింపు ప్రక్రియ చేపట్టాలని ఆలయ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.

# రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రతిభ చాటి జిల్లాకు మంచి పేరు తేవాలి

## కలెక్టర్ ఇలా త్రిపాఠి

నిజామాబాద్, ఫిబ్రవరి 16 :( విజన్ ఆంధ్ర) రాష్ట్ర స్థాయిలో నిర్వహిస్తున్న క్రీడా పోటీల్లో జిల్లాకు చెందిన బాలబాలికలు తమ ప్రతిభను చాటి నిజామాబాద్ ప్రతిష్టను పెంపొందించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. ప్రత్యేక అవసరాలు కలిగిన బాలబాలికలకు పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని దోమలగూడలో మంగళవారం నుండి క్రీడా పోటీలు నిర్వహిస్తుండగా, నిజామాబాద్ జిల్లా నుండి 35 మంది బాలబాలికలతో కూడిన బృందం ఈ పోటీల్లో పాల్గొనేందుకు సోమవారం బయలుదేరి వెళ్ళింది. ఈ సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం వద్ద నుండి చిన్నారులు బయలుదేరి వెళ్తున్న ప్రత్యేక బస్సుకు కలెక్టర్ ఇలా త్రిపాఠి జెండా ఊపి, చిన్నారులకు ఆల్ ది బెస్ట్ అని విషెస్ తెలిపారు. రాష్ట్ర స్థాయి క్రీడల్లో రాణించి జిల్లాకు మంచి పేరు తేవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. చిన్నారులను జాగ్రత్తగా తీసుకెళ్లాలని, క్రీడలు ముగిసిన అనంతరం తిరిగి



జాగ్రత్తగా తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీ.ఈ.ఓ అశోక్, భవిత కేంద్రాల కో-ఆర్డినేటర్ శ్రీనివాస్ రావు, ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులు, వారి తల్లిదండ్రులు, రిసోర్స్ పర్సన్లు పాల్గొన్నారు.

# శివనామస్మరణ మధ్య అన్నదాన సేవలు

## భక్తులకు స్వయంగా భోజనం వడ్డించిన సొంటిరెడ్డి పున్నారెడ్డి

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 16 (విజన్ ఆంధ్ర): మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు డివిజన్లలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాల్లో మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి పాల్గొన్నారు. శివరాత్రి పర్వదినం సందర్భంగా ఆలయాలకు విచ్చేసిన భక్తులతో కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన, అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో స్వయంగా భోజనం వడ్డిస్తూ సేవా భావాన్ని చాటుకున్నారు. భక్తులతో మమేకమై వారి క్షేమసమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సొంటిరెడ్డి పున్నారెడ్డి మాట్లాడుతూ, మహాశివరాత్రి వంటి పవిత్ర పర్వదినాలు సమాజంలో ఐక్యత, పరస్పర సహకారం, సేవా స్ఫూర్తిని పెంపొందిస్తాయని అన్నారు. ప్రజల మధ్య సామరస్య వాతావరణం నెలకొనాలంటే ఇలాంటి ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అన్నదాన కార్యక్రమాల



నిర్వహణలో భాగంగా భక్తులకు తగిన సౌకర్యాలు కల్పించిన ఆలయ కమిటీ సభ్యులను ఆయన అభినందించారు. భవిష్యత్తులో కూడా సేవా కార్యక్రమాలను మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపిన మాజీ జెడ్పీటీసి

నందిగామ:ఫిబ్రవరి 16(విజన్ ఆంధ్ర న్యూస్): షాద్ నగర్ మున్సిపాలిటీ చైర్మన్ గా నూతనంగా నియమితులైన అగ్గనూరు బస్వం అప్ప,వైస్ చైర్మన్ అందే మోహన్,మరియు నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లకు సోమవారం కేశంపేట మండల మాజీ జడ్పీటీసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..



# రాష్ట్రంలో 44వేలకు పైగా జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు

## -అక్రిడిటేషన్ ప్రక్రియ మరింత పారదర్శకంగా అర్హులందరికీ న్యాయం

## -రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్: రాష్ట్రంలో అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకూ అక్రిడిటేషన్ కార్డు అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం పట్ల ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డిగారి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పూర్తి నిబద్ధతతో పనిచేస్తోందని పేర్కొన్నారు.

అక్రిడిటేషన్ కార్డుల జారీ విధానం, అక్రిడిటేషన్ కమిటీ ఏర్పాటు తదితర అంశాలపై గురువారం సచివాలయంలోని తన కార్యాలయంలో సమాచార పౌరసంబంధాల శాఖ కమిషనర్ శ్రీమతి సిహెచ్. ప్రియాంక, ముఖ్యమంత్రి సిపిఆర్వో శ్రీ జి. మల్సూర్‌లతో మంత్రి సుదీర్ఘంగా చర్చించారు. ప్రక్రియ పారదర్శకంగా, వేగవంతంగా సాగేందుకు తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు.

అక్రిడిటేషన్ కార్డుల జారీకి సంబంధించి ప్రభుత్వం ముందుగా జి.ఓ. 252 జారీ చేసినట్లు మంత్రి తెలిపారు. అనంతరం జర్నలిస్టు సంఘాలతో సమావేశమై వారి సూచనలు, అభిప్రాయాలను సవివరంగా పరిగణనలోకి తీసుకొని అవసరమైన సవరణలు చేసి జి.ఓ. 103ను జారీ చేసినట్లు వెల్లడించారు. ఈ సవరణల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా మరియు డిజిటల్ మీడియా విభాగాల్లో మొత్తం 44,706 అక్రిడిటేషన్ కార్డులు పొందే అవకాశం కలుగుతుందని తెలిపారు.

గతంలో సుమారు 23 వేల మందికి మాత్రమే అక్రిడిటేషన్ కార్డులు ఉండగా, తాజా నిర్ణయంతో దాదాపు 21 వేలకు పైగా కార్డుల సంఖ్య పెరుగుతుందని మంత్రి వివరించారు.

2.50 లక్షల పైగా సర్క్యులేషన్ ఉన్న 8 పత్రికలకు 6,256 కార్డులు, 75 వేల నుండి 2.50 లక్షల వరకు సర్క్యులేషన్ ఉన్న24 పత్రికలకు 17,784 కార్డులు , 25001 నుంచి 75 వేల వరకు సర్క్యులేషన్ ఉన్న 30 పత్రికలకు 3,390, అదేవిధంగా 15001 నుంచి 25000 వరకు సర్క్యులేషన్ ఉన్న 169 చిన్న పత్రికలకు 11,661 , 15వేలలోపు సర్క్యులేషన్ ఉన్న 113 చిన్న పత్రికలకు 226, పీరియాడికల్స్‌కు 624, 20 న్యూస్ ఏజన్సీలకు 68 అక్రిడిటేషన్‌లు పొందుతాయని తెలిపారు.

అలాగే 21 శాటిలైట్ ఛానళ్లకు 4,431 కార్డులు, 8 జాతీయ ఛానల్స్‌కు 32, వంద లోకల్ కేబుల్ ఛానళ్లకు 200 ,డిజిటల్ మీడియా విభాగానికి 10 కార్డులు మొత్తంగా 44,706 కార్డులు కేటాయించినట్లు తెలిపారు. ఇందులో రాష్ట్ర మరియు జిల్లా స్థాయిలో 16,056, నియోజకవర్గ మరియు మండల స్థాయిలో 28,650 మంజూరు చేస్తున్నట్లు తెలిపారు.

అక్రిడిటేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని, అవసరాన్ని బట్టి మరోసారి సమావేశమై తదుపరి చర్యలు తీసుకోవాలని నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంభంగా ఉన్న మీడియా ప్రతినిధుల గౌరవం, భద్రత, సంక్షేమం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.

# కుత్బుల్లాపూర్‌లో బీజేపీ బలోపేతానికి దిశానిర్దేశం

- రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావుతో కార్పొరేటర్ రావుల శేషగిరి సమావేశం
- స్థానిక సమస్యలు, సంస్థాగత విస్తరణపై సమగ్ర చర్చ
- కార్యకర్తల సమన్వయంతో ముందుకెళ్లాలని పిలుపు



కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 16 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో పార్టీ బలోపేతం, స్థానిక ప్రజా సమస్యల పరిష్కారం, రాబోయే కార్యక్రమాలపై వ్యూహాత్మక చర్చలు జరిగాయి. ఈ మేరకు భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావును కార్పొరేటర్ రావుల శేషగిరి సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గ పరిస్థితులను వివరించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని పలు కాలనీల్లో నెలకొన్న మౌలిక వసతుల లోపాలు, పారిశుధ్య సమస్యలు, డ్రైనేజీ వ్యవస్థ లోపాలు, రహదారుల అభివృద్ధి అవసరం తదితర అంశాలను రాష్ట్ర అధ్యక్షుడి దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల అంచనాలకు అనుగుణంగా పార్టీ కార్యాచరణ ఉండాలని, స్థానిక సమస్యలపై నిరంతరం ప్రజల మధ్య ఉండి పోరాడాలని రాష్ట్ర అధ్యక్షుడు సూచించినట్లు సమాచారం. పార్టీ శక్తివంతమైన నిర్మాణం కోసం బూత్ స్థాయి నుంచి కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. రాబోయే స్థానిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ప్రణాళికాబద్ధంగా కార్యక్రమాలు చేపట్టాలని, యువతను పార్టీ వైపు ఆకర్షించేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని చర్చించినట్లు తెలిసింది. కార్పొరేటర్ రావుల శేషగిరి మాట్లాడుతూ, నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం పార్టీ మార్గదర్శకత్వంలో కృషి చేస్తానని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారంలో బీజేపీ ముందుండి పోరాడుతుందని, ప్రతి కాలనీలో పార్టీ కార్యకర్తలతో కలిసి సేవా కార్యక్రమాలను విస్తరింపజేస్తామని పేర్కొన్నారు. ఈ భేటీతో కుత్బుల్లాపూర్ పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొన్నట్లు కార్యకర్తలు అభిప్రాయపడ్డారు.





## శివనామస్మరణతో మారుమ్రోగినా లింగమూర్తుల దేవాలయం

- ఆలయంలో సోమవారం అన్నదాన వితరణ.
- పాల్గొన్న స్థానిక సర్పంచ్ చినంతంగారి మల్లేష్,వార్డు సభ్యులు

నందిగామ:ఫిబ్రవరి 16(విజన్ ఆంధ్ర న్యూస్) :మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం,సోమవారాలు నందిగామ మండల పరిధిలోని అప్పరెడ్డిగూడా గ్రామ శివారులోని శ్రీ లింగమూర్తుల దేవాలయం శివనామస్మరణతో మారుమ్రోగింది. గృహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని దేవాలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.అదేవిధంగా అప్పారెడ్డిగూడ గ్రామస్థుడు కీర్తిశేషులు నవపేట వెంకటేష్ గౌడ్ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు దేవాలయ ప్రాంగణంలో మంచినీటి ట్యాంక్ ఏర్పాటు చేసి స్థానిక గ్రామ సర్పంచ్ మల్లేష్,వార్డు సభ్యుల తోకలిసి ప్రారంభించారు.అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండి మాణిక్యం భక్తులకు సోమవారం అన్నదాన వితరణ చేశారు. దేవాలయ కమిటీ సభ్యులు బండి మాణిక్యంను ప్రత్యేకంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ దేవాలయ కమిటీ సభ్యులు,ఉప సర్పంచ్ ప్రభు,వార్డుసభ్యులు గ్రామ పెద్దలు సత్యనారాయణ గౌడ్,భగవాన్ దాస్,నవపేట్ యాదగిరి,చెగురి యాదయ్య, గడ్డం గణేష్ , మంచిరాల ప్రభాకర్,మేధారి సాలయ్య,సబ్బ ప్రతాప్,చినంత్రగారి చెన్నకృష్ణ,మేధారి శ్రీనివాస్ బండి సత్యం, నర్సింలు,గ్రామస్తులు, భక్తజన మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బాల్ రెడ్డి నగర్‌లో ఘనంగా సాయిబాబా జయంతి వేడుకలు

### 18వ వార్షికోత్సవ మహోత్సవంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ కేఎం గౌరీష్



కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 16 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని బాల్ రెడ్డి నగర్‌లో ఉన్న శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయం 18వ వార్షికోత్సవ మహోత్సవం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మాజీ కార్పొరేటర్ కేఎం గౌరీష్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సాయిబాబా ఆశీస్సులు ప్రాంత ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. ఆలయ అభివృద్ధికి అవసరమైన సహకారం అందించేందుకు తాను ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని తెలిపారు. భక్తుల ఆధ్యాత్మిక శ్రేయస్సు, ప్రాంతీయ ఐక్యతే తన లక్ష్యమని పేర్కొన్నారు. వార్షికోత్సవం సందర్భంగా అభిషేకాలు, ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమం నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి దర్శనం చేసుకున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పి. సుధాకర్ రెడ్డి, బాల్ రెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పి. దుర్గా రెడ్డి, జి.ఎస్.బి. కృష్ణమూర్తి చారి, బి. లక్ష్మయ్య, పి. లింగారెడ్డి, బి. రాజేంద్రప్రసాద్, పి. భగీరథ రెడ్డి, మోహన్ రావు, అప్పలనాయుడు, జాలునాథ్, బి. రామారావు, పి. నమో నారాయణ, సురేందర్ రెడ్డి, మధుకర్ రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు. మొత్తం కార్యక్రమం భక్తి, ఆనందోత్సాహాల నడుమ సాఫీగా సాగింది.

## గ్రామ సమైక్య భవన నిర్మాణానికి

# భూమి పూజ



గంభీరావుపేట ఫిబ్రవరి. 16(విజన్ ఆంధ్ర) గంభీరావుపేట మండలం ముస్తఫా నగర్ గ్రామంలో ఈజీఎస్ నిధుల ద్వారా 10 లక్షల రూపాయల నిధులతో మంజూరైన గ్రామ సమైక్య భవన నిర్మాణానికి సోమవారం రోజున సర్పంచ్ బండ సుకన్య పాలకవర్గ సభ్యులతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సమైక్య భవనం ద్వారా మహిళా సంఘాలు స్వయం సహాయక సంఘాలు గ్రామాభివృద్ధి కార్యక్రమాలకు ఒక కేంద్రంగా మారుతుందని, అలాగే భవన నిర్మాణం పూర్తయ్యాక గ్రామానికి మరింత ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ,ఉపసర్పంచ్ శివంది దేవేందర్, వార్డు సభ్యులు చెరిపెల్లి సరస్వతి, దోమకొండ కృష్ణ కాంత్, వీరబోయిన రమేష్ ,అనంత భారతి, చెరిపెల్లి సాగర్, మారబోయిన లావణ్య, దోమకొండ దివ్య, మరియు సిసి బాబు జిల్లా గ్రామ సమైక్య మహిళా సంఘం అధ్యక్షురాలు భాగ్య , వివో అధ్యక్షులు సుజాత, సీఏ భారతి, కొక్కు దేవేందర్ యాదవ్, బండ రమేష్, బండ దేవయ్య తో పాటు మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## పంట చేతికొచ్చే వేళ పవర్ కట్‌లు - బోథ్ రైతుల భవిష్యత్తుతో ఆటలాడుతున్న విద్యుత్ శాఖ



బోథ్ ప్రాంతంలోని వ్యవసాయ పొలాలకు విద్యుత్ సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. ముఖ్యంగా పంట చేతికి వచ్చే ఈ కీలక సమయంలో విద్యుత్ సరఫరా నిలిచిపోవడం లేదా అనియంత్రితంగా ఉండడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

పంటలకు నీరు అందించాల్సిన సమయాల్లో విద్యుత్ లేకపోవడం వల్ల పంటలు ఎండిపోతున్నాయి. రైతులు పెట్టిన పెట్టుబడులు ప్రమాదంలో పడుతున్నాయి. విద్యుత్ శాఖ కార్యాలయాలను సంప్రదించినప్పటికీ అధికారులు సరైన సమాచారం ఇవ్వకపోవడం మరింత ఆందోళనకర విషయం. విద్యుత్ సరఫరా ఎప్పుడు అందుతుందో, సమస్య ఎప్పుడు పరిష్కారం అవుతుందో స్పష్టత లేకపోవడం రైతుల్లో అనిశ్చితి కలిగిస్తోంది.

నేను బోథ్ ప్రాంతానికి చెందిన ఆయిల్ పామ్ రైతు భగవాన్ రెడ్డి. మా వద్ద 12 ఎకరాల్లో ఆయిల్ పామ్ , 15 ఎకరాల మక్క పంట సాగు చేస్తున్నాను. ప్రస్తుతం కొనసాగుతున్న అనియంత్రిత పవర్ కట్‌ల వల్ల మా పంట తీవ్రంగా ప్రభావితమవుతోంది. సమయానికి నీరందక పంట దిగుబడులు తగ్గే ప్రమాదం ఉంది.

పంట చేతికి వచ్చే సమయంలో ఇలాంటి పరిస్థితులు రావడం అసలు సమంజసం కాదు. రైతుల కష్టాన్ని గుర్తించి సంబంధిత అధికారులు తమ తీరు మార్చుకొని, నిరంతర మరియు సమయపాలనతో కూడిన విద్యుత్ సరఫరా అందించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలి.

బోథ్ ప్రాంత రైతుల సమస్యలను ప్రభుత్వం అత్యవసరంగా పరిగణించి వెంటనే పరిష్కారం చూపాలని గట్టిగా డిమాండ్ చేస్తున్నాము.లి

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలు –ఒకరి పరిస్థితి విషమం



నల్లబెల్లి, ఫిబ్రవరి 16(విజన్ ఆంధ్ర): జాతీయ రహదారి 365 పై ఆగి ఉన్న ట్రాక్టర్ ను వెనక నుంచి ఆటో ఢీకొట్టడంతో ఇద్దరికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని బిల్ నాయక్ తండా గ్రామ శివారులో సోమవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..మండలంలోని బిల్ నాయక్ తండా గ్రామ శివారు జాతీయ రహదారి 365పై నర్సంపేట నుంచి అడవి మల్లంపల్లి వైపునకు వెళ్తున్న ట్రాక్టర్ అకస్మాత్తుగా ఆగడంతో వెనుక వస్తున్న ఆటో అదుపుతప్పి ట్రాక్టర్ ని ఢీకొట్టడంతో ఆటోలో ప్రయాణిస్తున్న ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు.హుటాహుటిన స్థానికులు వారిని 1033 లో నర్సంపేటలోని ఏరియా ఆసుపత్రికి తరలించారు. పోలీసులు సంఘటనాస్థలానికి చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు.ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం..

## గ్రామ అభివృద్ధిలో విదీ దీపాలు ప్రతమం

- సర్పంచ్ కొమ్ము కృష్ణ
- రెండవ వార్డులో విదీ దీపాల ఏర్పాటు
- హర్షం వ్యక్తం చేసిన కాలనీ వాసులు



నందిగామ:ఫిబ్రవరి 16(విజన్ ఆంధ్ర న్యూస్) : గ్రామ అభివృద్ధిలో విదీ దీపాలు ప్రతమమని మండల కేంద్రమైన నందిగామ గ్రామ సర్పంచ్ కొమ్ము కృష్ణ అన్నారు.నందిగామ మండల కేంద్రంలోని రెండవ వార్డులో సర్పంచ్ కొమ్ము కృష్ణ ,ఉపసర్పంచ్ సారా వెంకటేష్ గౌడ్ తో కలిసి సోమవారం విదీ దీపాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు అగ్గి ప్రసాద్,నాయకులు చించేటి శివకుమార్ గౌడ్,నరేందర్ రెడ్డి,రామచందర్, కరుణాకర్ రెడ్డి,రహమత్ అలీ,మంగలి రామచంద్రయ్య,చంద్ర,రెడ్డి,శ్రీశైలం,మంగలి శ్రీను,శంశుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వారి శోభాయాత్ర



బోధన్, ఫిబ్రవరి 16 (విజన్ ఆంధ్ర) : బోధన్ పట్టణంలోని శ్రీ చక్రేశ్వర స్వామి వారి శోభాయాత్ర ను అత్యంత వైభవంగా,భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆదివారం మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు అందుకున్న శ్రీ చక్రేశ్వర స్వామి శోభాయాత్రను సోమవారం కన్నుల పండుగగా చేపట్టారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శోభాయాత్రను బోధన్ కోర్టు న్యాయమూర్తులు సాయి శివ, కాంచన రెడ్డి లు విచ్చేసి ప్రత్యేక పూజలు చేపట్టి ప్రారంభించారు. మందిరం నుండి ప్రారంభించిన యాత్ర పోస్ట్ ఆఫీస్ మీదుగా పలు పురవీధుల గూండా తిరిగి ఆలయం వరకు చేపట్టారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ కమల, కార్యనిర్వహణ అధికారి రాములు, బోధన్ ఎసిపి శ్రీనివాస్, పట్టణ రూరల్, సిఐలు వెంకటనారాయణ, విజయ్ బాబు, వీడీసీ అధ్యక్షులు గంగాధర్ రావు పట్వారి, కౌన్సిలర్ అశోక్ రెడ్డి, వీడీసీ కార్యదర్శి బీర్కూర్ శంకర్, వినోద్ పట్వారి, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# జీడిమెట్ల, గాజులరామారం సర్కిళ్లలో ప్రజావాణి కార్యక్రమం

### జీడిమెట్లలో దరఖాస్తులు శూన్యం

**- గాజులరామారంలో ఒక టౌన్ ప్లానింగ్ వినతి స్వీకరణ**



కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 16 (విజన్ ఆంధ్ర) కుత్బుల్లాపూర్ జోన్ పరిధిలోని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం ప్రశాంతంగా సాగింది. ప్రజల సమస్యలను నేరుగా స్వీకరించి పరిష్కార మార్గాలు సూచించే ఈ కార్యక్రమం జీడిమెట్ల సర్కిల్-55, గాజులరామారం సర్కిల్-57 కార్యాలయాల్లో నిర్వహించారు.

జీడిమెట్ల సర్కిల్-55 పరిధిలో జరిగిన ప్రజావాణి కార్యక్రమానికి ఈసారి ఒక్క దరఖాస్తు కూడా రాకపోవడం విశేషంగా నిలిచింది. స్థానిక ప్రజలకు ప్రాథమిక సౌకర్యాల విషయంలో పెద్దగా సమస్యలు లేకపోవడం లేదా గతంలో వచ్చిన ఫిర్యాదులు పరిష్కారం కావడం ఇందుకు కారణమై ఉండవచ్చని అధికారులు అభిప్రాయపడ్డారు. అదే సమయంలో గాజులరామారం సర్కిల్-57 పరిధిలో ఒక్క దరఖాస్తు మాత్రమే అందింది. టౌన్ ప్లానింగ్ విభాగానికి సంబంధించిన ఒక వినతిపత్రాన్ని అధికారులు స్వీకరించారు. దరఖాస్తును సంబంధిత విభాగాధికారులకు పంపించి, అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకురావాలని, ప్రతి సోమవారం జరిగే ఈ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని అధికారులు సూచించారు. పారదర్శక పరిపాలనకు ప్రజావాణి వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. కుత్బుల్లాపూర్ జోన్ పరిధిలో ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు కట్టుబడి ఉన్నారని, వచ్చిన ప్రతి వినతిని సమగ్రంగా పరిశీలించి తగిన చర్యలు చేపడతామని స్పష్టం చేశారు.

# పాపయ్యకుంటలో మురుగు కలయికపై ప్రజావాణిలో ఫిర్యాదు

**-- తక్షణ చర్యలు కోరిన కాలనీవాసులు**

**రాజధాని స్కూల్ వైపు నుంచి వచ్చే మురుగును ఎస్ఎన్డిపి నాళాలోకి మళ్లించాలని డిమాండ్ --**

**ఆకుల సతీష్ బృందం ఆందోళన**

నిజాంపేట్, ఫిబ్రవరి 16 (విజిల్ ఆంధ్ర): నిజాంపేట్ పరిధిలోని పాపయ్యకుంటలోకి నిరంతరం మురుగు నీరు చేరుతున్న సమస్యపై స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. చెరువు కాలుష్యంతో ప్రజారోగ్యానికి ముప్పు వాటిల్లుతోందని పేర్కొంటూ ఆకుల సతీష్ బృందం, శ్రీనివాస్ నగర్ కాలనీవాసులు ప్రజావాణి కార్యక్రమంలో అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తుర్క చెరువు ప్రాంతం నుంచి బండారు లేఅవుట్, రెడ్డి అవెన్యూ, గ్రీన్ ఫీల్డ్, మధుర నగర్ ప్రాంతాల గుండా ప్రవహిస్తున్న డ్రైనేజ్ నీరు పాపయ్యకుంటలోకి మళ్లించబడుతోందని ఆరోపించారు. ముఖ్యంగా సర్వే నంబర్ 109 పరిధిలో ఓపెన్ సీవరేజ్ నిరంతరం ప్రవహిస్తూ దోమల పెరుగుదలకు దారితీస్తోందని, భూగర్భ జలాలు కలుషితమవుతున్నాయని తెలిపారు. గత నాలుగేళ్లుగా చెరువులో భారీగా మట్టి పేరుకుపోయి నీటి నిల్వ సామర్థ్యం తగ్గిపోయిందని, చెరువు చుట్టూ నిల్వ నీరు నిలిచిపోవడంతో దుర్వాసన వ్యాపిస్తోందని, దీనివల్ల కాలనీవాసులు అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త డ్రెయిన్ నిర్మాణం చేపట్టడం కంటే, రాజధాని స్కూల్ వైపు నుంచి వచ్చే మురుగు నీటిని ఇప్పటికే ఉన్న ఎస్ఎన్డిపి నాళాలోకి మళ్లించడం సులభతరమైన తక్షణ పరిష్కారమని వారు సూచించారు. ప్రజావాణి ద్వారా నమోదు చేసిన ఫిర్యాదుకు గ్రీవెన్స్ ఐడీ కూడా జారీ చేసినట్లు తెలిపారు. సంబంధిత శాఖలు తక్షణమే పాపయ్యకుంట, పరిసర ప్రాంతాలపై సమగ్ర పరిశీలన నిర్వహించి, చెరువులోకి మురుగు ప్రవాహాన్ని పూర్తిగా నిలిపివేయాలని, పేరుకుపోయిన మట్టిని తొలగించి చెరువును పూర్వ వైభవానికి తీసుకురావాలని డిమాండ్ చేశారు. అక్రమ డ్రైనేజ్ మళ్లింపులపై కఠిన చర్యలు తీసుకుని పాపయ్యకుంటను రక్షించాలని, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని ఆకుల సతీష్ బృందం, శ్రీనివాస్ నగర్ కాలనీవాసులు అధికారులను విజ్ఞప్తి చేశారు. స్థానికుల ఆందోళనలపై అధికారులు ఎంత వేగంగా స్పందిస్తారో చూడాల్సి ఉంది.

# మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌లకు శుభాకాంక్షలు తెలిపిన పోచారం భాస్కర్ రెడ్డి

బాన్సువాడ ఫిబ్రవరి 16 (విజన్ ఆంధ్ర). బాన్సువాడ మున్సిపాలిటీకి నూతన చైర్మన్ వైస్ చైర్మన్ గా ఎన్నికైన వారికి సోమవారం శుభాకాంక్షలు తెలిపిన ఉమ్మడి నిజామాబాద్ డిసిసిబి మాజీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి. బాన్సువాడ మున్సిపల్ చైర్ పర్సన్ గా ఏకగ్రీవంగా ఎన్నికై పదవీ బాధ్యతలు స్వీకరించిన శ్రీమతి కాసుల విజయ బాలరాజు, వైస్ చైర్ పర్సన్ గా ఏకగ్రీవం గా ఎన్నికైన శ్రీమతి రేష్మా బేగం ఏజాజ్ కి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి. ముందు గా నూతనం గా ఎన్నికైన వార్డు కౌన్సిలర్ల తో ప్రమాణ స్వీకారం చేయించిన అధికారులు. మున్సిపల్ చైర్ పర్సన్ స్థానానికి 5 వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి కాసుల విజయ బాలరాజు ఏకైక నామినేషన్ దాఖలు కావడంతో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించిన అధికారులు. అనంతరం వైస్ చైర్ పర్సన్ గా 18 వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి రేష్మా బేగం ఏజాజ్ ది కూడా ఏకైక నామినేషన్ దాఖలు కావడం తో ఏకగ్రీవం గా ఎన్నికైనట్లు ప్రకటించిన అధికారులు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ కి నూతనం గా ఎన్నికైన కౌన్సిలర్లకు శుభాకాంక్షలు తెలిపిన పోచారం భాస్కర్ రెడ్డి. ఈ కార్యక్రమం లో బాన్సువాడ పట్టణ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# క్యాతనపల్లి మున్సిపల్ చైర్మన్ ఎన్నిక వాయిదా

## - ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని విపక్షాల ఆరోపణ

మందమర్రి,ఫిబ్రవరి 16(విజన్ ఆంధ్ర) ?క్యాతనపల్లి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక సోమవారం తీవ్ర ఉద్రిక్తతల మధ్య వాయిదా పడింది. బిఆర్ఎస్,సిపిఐ కౌన్సిలర్లు నిర్ణీత సమయానికి హాజరుకాక పోవడంతో ఎన్నికల అధికారి (తహశీల్దార్) సతీష్ నేటికి వాయిద వేసినట్లు తెలిపారు.

**-పోలీసుల అత్యుత్సాహం**

ఎన్నిక ప్రక్రియలో పాల్గొనేందుకు మున్సిపల్ కార్యాలయం వద్దకు వస్తున్న బిఆర్ఎస్,సిపిఐ అభ్యర్థులను పోలీసులు క్యాతనపల్లి ఆర్ఓబి బ్రిడ్జ్ వద్ద అడ్డుకోవడం వివాదానికి దారితీసింది.గెలిచిన 14 మంది అభ్యర్థులతో చెన్నూరు బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, సిపిఐ రాష్ట్ర నాయకులు వాసిరెడ్డి సీతారామయ్యలు మున్సిపల్ కార్యాలయం కు వెళుతుండగా పోలీసులు అడ్డుకోవడంతో వారు అక్కడే ధర్నాకు దిగారు.మున్సిపల్ కార్యాలయానికి అభ్యర్థులను వెళ్లకుండా అడ్డుకోవడం ఎవరి ఆదేశాల మేరకు జరిగింది? ఇది ఎన్నికల నిబంధనల ఉల్లంఘన కాదా? బాల్క సుమన్,సీతారామయ్య ప్రశ్నించారు.తమకు స్పష్టమైన మెజారిటీ ఉన్నా ఎన్నిక జరగకుండా అడ్డుకోవడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడం కాదా? మండిపడ్డారు.

స్థానిక అధికార యంత్రాంగం స్వతంత్రంగా పనిచేయకుండా అధికార పార్టీకి కొమ్ముకాస్తోందని ఆరోపించారు.

**-ఎన్నిక వాయిదా ఎన్నికల అధికారి వివరణ**

నిర్ణీత సమయానికి తగిన సంఖ్యలో కోరం సభ్యులు రాకపోవడంతో, ఎన్నికల అధికారి, సతీష్ ఎన్నికను వాయిదా వేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించారు. దీనితో మున్సిపల్ కార్యాలయం వద్ద ఉద్రిక్తత చోటు చేసుకోకుండా బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ ఆధ్వర్యంలో భారీగా పోలీసు బలగాలను మోహరించారు.కార్యాలయం వద్ద గుమిగూడిన కాంగ్రెస్, బిఆర్ఎస్,సిపిఐ పార్టీల నాయకులను, కార్యకర్తలను పోలీసులు అక్కడి నుండి పంపించివేసి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.



## సింగరేణి రక్షణ సిబ్బందికి మౌలిక సదుపాయాలు కనిపించాలి

**- జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ కి, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ సల్ల జక్కారెడ్డి కి మెమోరండం అందజేసిన సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షులు నాతాడి శ్రీధర్ రెడ్డి**



నస్పూర్, ఫిబ్రవరి 16 (విజన్ ఆంధ్ర) : శ్రీరాంపూర్ సింగరేణి సంస్థలో పనిచేస్తున్నటువంటి సెక్యూరిటీ సిబ్బందికి పాలికర్బోనట్ స్టిక్ (లాఠీ), హైపవర్ టార్చ్ లైట్ ఇవ్వాలని తద్వారా సింగరేణి ఆస్తుల రక్షణ సమర్ధవంతంగా విధులు నిర్వహించుటకు సామర్థ్యాన్ని పెంచాలని తెలిపినారు. సింగరేణి ఆస్తులను కాపాడటంలో సమర్ధవంతమైన కీలక పాత్ర పోషిస్తున్న సెక్యూరిటీ (రక్షణ) సిబ్బందికి యుద్ధ ప్రతిపాదికన మౌలిక సదుపాయాలు కల్పించుటకు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్, శ్రీరాంపూర్ ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ సల్ల జక్కారెడ్డి కి నాతాడి శ్రీధర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కొమ్మ బాపు ఎస్ అండ్ పిసి పిట్ కార్యదర్శి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు కుమ్మరి చంద్రశేఖర్, కుంట రాజు, ఆకుతోట బాలకృష్ణ, అష్టకాల శ్రీధర్, ఐలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### అర్ధాంతరంగా ఆగిన

## పాఠశాలల భవన నిర్మాణాలు

### పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

నడిగూడెం ఫిబ్రవరి 16 ( విజన్ ఆంధ్ర ) : నియోజకవర్గంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో భవన నిర్మాణాలు అర్ధాంతరంగా ఆగిపోవడంతో అవి శిథిలావస్థలో దర్శనమిస్తున్నాయి. దాదాపు 14 సంవత్సరాల క్రితం కేంద్ర ప్రభుత్వం రాష్ట్రీయ మాధ్యమిక శిక్ష అభియాన్ (ఆర్ఎంఎస్ఏ) పథకం కింద నియోజకవర్గంలోని పలు పాఠశాలలకు నిధులు మంజూరు చేసింది.కొన్ని పాఠశాలల్లో పనులు పూర్తయ్యినా,మరికొన్ని చోట్ల నిర్మాణాలు మధ్యలోనే నిలిచిపోయాయి. మోతే మండలం మామిళ్లగూడెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో,మునగాల మండలం ముకుందాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, నడిగూడెం మండలం రామాపురం, వాయిలసింగారం గ్రామాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో భవన నిర్మాణాలు అర్ధాంతరంగా ఆగిపోయినట్లు తెలుస్తోంది.ప్రతి పాఠశాలకు ఆర్ఎంఎస్ఏ పథకం కింద సుమారు రూ.36 లక్షల చొప్పున నిధులు మంజూరైనట్లు సమాచారం.ఈ భవనాలకు గ్రౌండ్ ఫ్లోర్,ఫస్ట్ ఫ్లోర్ స్లాబులు వేసి పనులు నిలిపివేశారు. కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం, అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా పనులు పూర్తికాక 14 సంవత్సరాలుగా అదే పరిస్థితి కొనసాగుతోంది. కొన్నిచోట్ల భవనాలు శిథిలావస్థకు చేరుకునే పరిస్థితి నెలకొంది. ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ పాఠశాల భవనాల పరిస్థితుల్లో మార్పు రాకపోవడం బాధాకరం.

ఈ భవనాలు పూర్తి అయితే విద్యార్థులకు తరగతి గదుల కొరత తీరి, విద్యా వాతావరణం మెరుగుపడుతుందని ఉపాధ్యాయులు అభిప్రాయపడుతున్నారు.ఇప్పటికైనా సంబంధితఅధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ఈ సమస్యను కోదాడ శాసనసభ్యులు ఉత్తమ్ పద్మావతి రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి,భవనాల పూర్తి కోసం అవసరమైన నిధులు మంజూరు చేయించాలనే అభిప్రాయం గ్రామస్థులలో వ్యక్తమవుతోంది.



# భారత కమ్యూనిస్టు పార్టీ విజయోత్సాహం

### జగద్గిరిగుట్టలో ఎర్రజెండా ఎగురవేయడం ఖాయం... సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్

### కొత్తగూడెం నగర పాలక సంస్థలో ఇరవై మూడు స్థానాలు గెలుపు -- మేయర్ ఎన్నికలో కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి మద్దతు



జగద్గిరిగుట్ట, ఫిబ్రవరి 16 (విజన్ ఆంధ్ర): భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్రవ్యాప్తంగా జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో ప్రజల విశ్వాసాన్ని సంపాదించిందని పార్టీ జిల్లా కార్యదర్శి ఉమామహేష్ పేర్కొన్నారు. కొత్తగూడెం నగర పాలక సంస్థలో ఏ రాజకీయ పార్టీలతోనూ పొత్తు లేకుండా పోటీ చేసి అరవై స్థానాల్లో ఇరవై మూడు స్థానాలు గెలుచుకుని అతిపెద్ద పార్టీగా అవతరించడం విశేషమని తెలిపారు. కొత్తగూడెంలో మేయర్ ఎన్నికల సందర్భంలో కాంగ్రెస్ పార్టీ, భారత రాష్ట్ర సమితి పార్టీలు కమ్యూనిస్టు పార్టీకి సంపూర్ణ మద్దతు ప్రకటించడం ఈ విజయానికి మరింత బలం చేకూర్చిందని అన్నారు. ఈ గెలుపు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కమ్యూనిస్టు శ్రేణులకు స్ఫూర్తిదాయకమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా జగద్గిరిగుట్టలోని పార్టీ కార్యాలయం వద్ద నాయకులు, కార్యకర్తలు స్వీట్లు పంచుకుని విజయోత్సవాలు నిర్వహించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ప్రజలతో కలిసి పోరాడుతున్న పార్టీగా కమ్యూనిస్టు పార్టీపై ప్రజలు విశ్వాసం ఉంచారని ఉమామహేష్ పేర్కొన్నారు. ప్రత్యర్థి పార్టీలు డబ్బు, కులం, మతం ఆధారంగా ప్రభావితం చేయడానికి ప్రయత్నించినప్పటికీ ప్రజలు వాటికి లొంగకుండా కమ్యూనిస్టు పార్టీకి మద్దతు ఇచ్చారని అన్నారు. జగద్గిరిగుట్ట ప్రాంతంలో బస్తీ దవాఖానా ఏర్పాటు, రహదారుల విస్తరణ, ప్రభుత్వ వైద్యశాల కోసం కృషి, పరికిచెరువు పరిరక్షణ, లక్ష్మీ వెంకటేశ్వర స్వామి భూముల సంరక్షణ, బస్సు డిపో ఏర్పాటు వంటి ప్రజా సమస్యలపై పార్టీ నిరంతర పోరాటాలు కొనసాగిస్తోందని తెలిపారు. రానున్న ఎన్నికల్లో జగద్గిరిగుట్ట ప్రజలు కూడా కమ్యూనిస్టు పార్టీకి మద్దతు తెలుపుతారని, ఇందుకు నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శులు హరినాథ్ రావు, రాములు, శాఖ కార్యదర్శి సహదేవరెడ్డి, యువజన సంఘం కార్యదర్శి వెంకటేష్, ప్రజానాట్య మండలి అధ్యక్షుడు బాబు, అలాగే పార్టీ నాయకులు సదానంద్, వెంకటేష్, సహదేవరెడ్డి, కృష్ణ, నాగేష్ చారి, శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ చారి, సామిల్, రవి, జానకిరామ్, ఇమామ్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ మున్సిపల్ చైర్మన్ ఎన్నిక...

### మున్సిపల్ చైర్మన్ గా పుల్కం రాజు, వైస్ చైర్మన్ గా నరాల శేఖర్ ఎన్నిక...



వేములవాడ టౌన్ ఫిబ్రవరి 16 (విజన్ ఆంధ్ర) : వేములవాడ మున్సిపల్ నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు.వేములవాడ పట్టణంలో గతంలో 1 ఉన్న కౌన్సిలర్లను నేడు మున్సిపల్ పీఠం కైవశం చేసుకున్నాము.మొన్నటి ఎన్నికలో గత ప్రభుత్వం చేయని పనులు మేము రెండు సంవత్సరాలలో పూర్తి చేసిన పనుల గురించి చెప్తూ ఓటు అడిగాం.వేములవాడ పట్టణ ప్రజలు మేము చేస్తున్న అభివృద్ధి పనులను చూసి మాకు పట్టం కట్టారు..

వేములవాడ గత ప్రభుత్వంలో వెనక్కి నేటి వేయబడింది.మమ్మల్ని ఆశీర్వదించిన ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు.మేము గత రెండు సంవత్సరాలలో చేస్తున్న పనులకు ఇది పాస్ మార్కులు ఇచ్చినట్లు అయ్యింది.మాపైన బాధ్యత ఇంకా పెరిగింది.ప్రజలు మా పైన పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయయం..

ఎన్నికల సమయంలో మా అభ్యర్థులు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తాం. వేములవాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అబివృద్ధి చేస్తాశీ.రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి దిశగా ముందుకు పోతుంది.గతంలో ఏకైక కౌన్సిలర్ నుండి నేడు మున్సిపల్ పీఠం కైవశం చేసుకున్నాము.

వేములవాడ పట్టణ ప్రజలు విజ్ఞులు, పట్టణ అభివృద్ధి కోరుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా ఇంచార్జి మంత్రులు సహకారంతో ముందుకు వెళ్తున్నాం.వేములవాడ మున్సిపల్ పై కాంగ్రెస్ జెండా ఎగురవేయడం సంతోషం.

వేములవాడ ప్రజల కోసం, ప్రాంతం కోసం ఇచ్చిన హామీలు తప్పకుండా హమలు చేస్తాం.ప్రజలకు అండగా నిలబడతాం.

## మున్సిపల్ చైర్మన్ గా కాసుల విజయ బాలరాజ్





వైస్ చైర్మన్ గా రేష్మ ఎజాజ్

బాన్సువాడ ఫిబ్రవరి 16 (విజన్ ఆంధ్ర). బాన్సువాడ మున్సిపల్ చైర్మన్గా కాసుల విజయ బాలరాజ్ సోమవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈనెల 11న జరిగిన ఎన్నికల్లో బాన్సువాడ మున్సిపాలిటీ 19 వార్డులు ఉండగా అందులో 11 వాళ్లను కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు విజయం సాధించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నుండి కాసుల విజయ మున్సిపల్ చైర్మన్ గా, వైస్ చైర్మన్ గా రేష్మ ఎజాజ్ ఎన్నిక ఎవరు అపోజిషన్ లేకపోవడం తో బాన్సువాడ ఎన్నికల అధికారి సబ్ కలెక్టర్ కిరణ్మయి వారిని అధికారికంగా ప్రకటించారు. బాన్సువాడ మున్సిపల్ చైర్మన్ గా కాసుల విజయ బాలరాజ్, వైస్ చైర్మన్ గా రేష్మ ఎజాజ్ లను సబ్ కలెక్టర్ వారిచే ప్రమాణస్వీకారం చేయించారు.

మున్సిపల్ చైర్మన్ కు ఎంఐఎం పార్టీ మద్దతు తెలిపారు. అంతకుముందు బాన్సువాడ మున్సిపాలిటీ నూతన కౌన్సిలర్లకు సబ్ కలెక్టర్ కిరణ్మయి వార్డుల వారిగా ప్రమాణస్వీకారం చేయించడం జరిగింది. అనంతరం చైర్మన్ కాసుల విజయ మాట్లాడుతూ. బాన్సువాడ మున్సిపాలిటీ అనే రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అందే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వైస్ చైర్మన్ రేష్మ బేగం ఎజాజ్ మాట్లాడుతూ. స్థానిక ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఉమ్మడి నిజామాబాద్ డిసిసిబి మాజీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి సహాయ సహకారాల తో ప్రజలకు ప్రభుత్వ ఫలాలను అందించేందుకు కృషి చేస్తూ అందరికీ అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారం లక్ష్యంగా ఉంటానని తెలిపారు. వైస్ చైర్మన్ గా ఎన్నికకు సహకరించిన ప్రతి కాంగ్రెస్ నాయకులకు అందరికీ పేరు పేరు నా ధన్యవాదాలు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన లు జరగకుండా బాన్సువాడ స్టేషన్ హౌస్ అధికారి తుల శ్రీధర్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు.

# హుస్నాబాద్ పురపాలక చైర్ పర్సన్‌గా దండి లక్ష్మి వైస్ చైర్ పర్సన్ గా చిత్తారి పద్మ

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఫిబ్రవరి 16 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పురపాలక చైర్‌పర్సన్‌గా దండి లక్ష్మి, వైస్ చైర్ పర్సన్ గా చిత్తారి పద్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ మున్సిపాలిటీలో చైర్మన్,వైస్ చైర్మన్ ఎన్నికను హుస్నాబాద్ రెవిన్యూ డివిజనల్ అధికారి వి రామ్మూర్తి ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. శాంతియుతంగా,ప్రశాంతంగా ఘనంగా ముగిసింది. ఈ సమావేశానికి మొత్తం 20 మంది సభ్యులు పాటు ఒక ఎక్స్అఫిషియో సభ్యుడు హాజరయ్యారు. చైర్‌పర్సన్ పదవికి 14వ వార్డు సభ్యురాలు దండి లక్ష్మీ పేరును కౌన్సిలర్ చెన్నవేణి అనూష ప్రతిపాదించగా, ఆకుల రజిత, కేశవేని రమేష్, శోభన్ బాబు తదితర సభ్యులు బలపరిచారు. అనంతరం జరిగిన చర్చల్లో సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమెకు మద్దతు ప్రకటించారు. సభ్యుల సంపూర్ణ సమ్మతితో దండి లక్ష్మీని ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరఫున హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల ప్రత్యేక అధికారి ఆర్డీవో రామ్మూర్తి దండి లక్ష్మీతో అధికారికంగా ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం చైర్ పర్సన్ దండి లక్ష్మికి సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వైస్ చైర్పర్సన్ గా చిత్తారి పద్మ పేరును మరో సభ్యుడు పిల్లి తిరుపతి ప్రతిపాదించగా బొలిశెట్టి రాజు వైద్యం కిరణ్ బలపరిచారు



మిగతా సభ్యుల ఏకగ్రీవంతో చైర్పర్సన్ గా చిత్తారి. పద్మరవీందర్ ను ప్రకటించారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన నూతన మున్సిపల్ చైర్ పర్సన్ దండి లక్ష్మీ మాట్లాడుతూ,ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ హుస్నాబాద్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని,పారిశుద్ధ్యం, తాగునీరు, రోడ్లు, విద్యుత్, డ్రైనేజీ వంటి మౌలిక వసతుల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి పెడతానని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని అభివృద్ధి పనులను వేగవంతం చేయడంతో పాటు, పేదలు, మహిళలు, యువత సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తామని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ బిఆర్ఎస్ కౌన్సిలర్లు, తహసిల్దార్ లక్ష్మారెడ్డి, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ గౌడ్ పాల్గొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొని నూతన చైర్‌పర్సన్, వైస్ చైర్ పర్సన్ కి అభినందనలు తెలిపారు.

**హుస్నాబాద్ మున్సిపల్ లో ప్రమాణ స్వీకారం చేసిన 20మంది కౌన్సిలర్లు**

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పురపాలక సంఘ కార్యాలయంలోని కౌన్సిల్ హాలులో కాంగ్రెస్ 16మంది కౌన్సిలర్లు, టిఆర్ఎస్ నలుగురు కౌన్సిలర్లు మొత్తం 20మంది కౌన్సిలర్లు సోమవారం రోజున ఉదయం పదకొండు గంటలకు స్థానిక ఆర్డిఒ వి. రామ్మూర్తి ద్వారా ఎన్నికైన మున్సిపల్ సభ్యులకు అక్షరామాల ప్రకారం సభ్యులకు ప్రమాణ స్వకారం చేయించారు. ఈ సందర్భంగా ఆర్డిఒ ప్రమాణ స్వీకారం చేసిన సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అంతకు ముందు మంత్రి పొన్నం కాంగ్రెస్16మంది సభ్యులను సభ్యులను బస్సులో మున్సిపల్ కార్యాలయానికి తీసుకువచ్చారు. టిఆర్ఎస్ నలుగురు సభ్యులు పదకొండున్నరకు చేరుకున్నారు. ఎక్స్ ఆఫీసీయో సభ్యులుగా మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, తహసీల్దార్ లక్ష్మారెడ్డి, మున్సిపల్ కమిషనర్ మల్లిఖార్జున్ గౌడ్ సిబ్బంది పాల్గొన్నారు.

# కల్లూరు మున్సిపాలిటీలో చైర్మన్-వైస్‌చైర్‌పర్సన్ ప్రమాణస్వీకారం

కల్లూరు,ఫిబ్రవరి 16(విజన్ ఆంధ్ర) 2019 తెలంగాణ మున్సిపాలిటీల చట్టం (చట్టం 238)లోని క్లాజు 26, సెక్షన్లు 2, 5, 20, 35 మరియు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 18 (తేదీ: 16.01.2020) సవరణల ప్రకారం, కల్లూరు మున్సిపాలిటీ కార్యాలయంలో సోమవారం ఉదయం 11 గంటలకు ప్రమాణస్వీకార కార్యక్రమం నిర్వహించారు. ఖమ్మం జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (ఐపీటీ, రైల్వేస్) ఎం. రాజేశ్వరి ప్రిసైడింగ్ అధికారిగా వ్యవహరించారు. అనంతరం మధ్యాహ్నం 12:30 గంటలకు ప్రత్యేక సమావేశంలో రాష్ట్ర ఎన్నికల సంఘం సర్కులర్ నెం. 201/టీజియస్ఈసి -యూ యల్ బి స్ /2026 ప్రకారం, తొలిసారి ఎన్నికైన 20 మంది కౌన్సిలర్లు ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం. ఎన్నికైన సభ్యులే తిరిగి సమావేశమై, మున్సిపల్ చైర్మన్, వైస్‌చైర్‌పర్సన్ పదవులకు అభ్యర్థుల ను ఎన్నుకున్నారు. ఈ ప్రక్రియలో ధరావత్ మోహన్ తొలి చైర్మన్‌గా, శీలం కోటేశ్వరి వైస్‌చైర్‌పర్సన్‌గా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ ఏం, రామదుర్గా రెడ్డి, మేనేజర్ నందిశెట్టి నాగేశ్వరరావు, నూతన మున్సిపల్ కౌన్సిలర్ లు, తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో యూరియా బస్తాల నిల్వలను పరిశీలించిన ఏవో వెంకటేష్...

విజన్ ఆంధ్ర: శంకరపట్నం: రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడడంతో వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో యూరియా నిల్వలను పరిశీలించి రైతులకు సకాలంలో యువ అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. అందులో భాగంగా కరీంనగర్ జిల్లా, మానకొండూర్ నియోజకవర్గం, శంకరపట్నం మండలం మండల వ్యవసాయ శాఖ అధికారి జి వెంకటే ప్రత్యేక చొరవ తీసుకొని క్షేత్రస్థాయిలో నిలువలను పరిశీలిస్తూ రైతులకు ఆన్లైన్ ద్వారా యూరియాను అందజేస్తున్నారు. ఈ సందర్భంగా ఏవో వెంకటే మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులు యూరియా కొనుగోలు చేసేందుకు ప్రభుత్వాలు నూతన విధి విధానాలను ప్రవేశపెట్టి యూరియా కోసం రైతులు మొబైల్ ఫోన్ లో యూరియా నమోదు చేసుకుని కొనుగోలు చేయాలని యాప్ ను రూపొందించిందని, రాష్ట్రంలో రైతులకు సరిపడే యూరియా అందించేందుకు ప్రభుత్వ ప్రత్యేక చర్యలు తీసుకుందని, అందులో భాగంగా యాప్ ద్వారా యూరియా అందించడం జరుగుతుందని, శంకరపట్నం మండలంలో యూరియా కోసం రైతులే ఇలాంటి దిగులు చెందవద్దని, రైతులకు సరిపడే యూరియా దిగుమతి చేయుటకు ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. మండలంలోని మొలంగూర్, కొత్త గట్టు, లింగాపూర్, ఆముదాలపల్లి, గోదాముల్లో 100 మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు అందుబాటులో ఉందని, మరి రెండు రోజుల్లో 80 టన్నుల యూరియా మండలంలో దిగుమతి చేయుటకు ఉ



న్నతాధికారులు, ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగిందని, మండల రైతులు యూరియా కోసం ఎలాంటి దిగులు చెందకుండా యాప్ ద్వారా నమోదు చేసుకొని ఎలాంటి ఇబ్బందులు లేకుండా యూరియా కొనుగోలు చేయాలని మండల రైతులకు సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా యూరియా అందించడానికి మండలంలోని అన్ని సహకార సంఘం ఆధ్వర్యంలోని గోదాములను, ప్రైవేటు ఫర్టిలైజర్ షాపులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, రైతులకు యూరియా అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు ఏవో వెంకటే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ఏఈవోలు రైతులు తదితరులు ఉన్నారు.

# కొల్లాపూర్ నూతన మున్సిపల్ చైర్మన్గా రెడ్డి జ్యోతి

## -మున్సిపల్ వైస్ చైర్మన్గా రహీం పాషా

కొల్లాపూర్ ఫిబ్రవరి 16 : (విజన్ ఆంధ్ర) : ఇటీవల జరిగిన కొల్లాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి 6వ వార్డు కౌన్సిలర్ గా పోటీ చేసి అత్యధిక మెజార్టీతో గెలుపొందిన బీసీ సామాజిక వర్గానికి చెందిన వాల్మీకి కులస్తురాలు రెడ్డి జ్యోతి సత్యం ను సోమవారం కొల్లాపూర్ మున్సిపల్ చైర్మన్ గా మండల పరిషత్ కార్యాలయంలో ఆర్డీవో బన్సీలాల్ ప్రమాణస్వీకారం చేయించారు. కొల్లాపూర్ 9వ వార్డు కౌన్సిలర్ గా కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసి అధిక మెజార్టీతో గెలుపొందిన రహీం పాష ను వైస్ చైర్మన్ గా ప్రమాణస్వీకారం చేశారు. అంతకుముందు కాంగ్రెస్ పార్టీకి చెందిన 16 మంది వార్డు సభ్యులను ప్రమాణ స్వీకారం చేయించారు. చైర్పర్సన్ డ్రెస్సులో 6వవార్డు కౌన్సిలర్ రెడ్డి జ్యోతిని 8వ వార్డు కౌన్సిలర్ ప్రతిపాదించగా 16వ వార్డు కౌన్సిలర్ శేఖర్ బలపరిచారు. వైస్ చైర్మన్గా పోటీకి దిగిన 9వ వార్డు రహీం పాష ను 14వ కౌన్సిలర్ నరసింహారావు ప్రతిపాదించగా 5వ వార్డ్ కౌన్సిలర్ రమ్యాకుమారి బలపరచడంతో రహీం పాషను




ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి బన్సీలాల్ అధికారికంగా ప్రకటించారు. అనంతరం చైర్పర్సన్ వైస్ చైర్ చైర్ పర్సన్ తో అధికారి ప్రమాణ స్వీకారం చేయించారు. వాళ్ల ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ధ్రువీకరణ పత్రాలను వాళ్లకు అందజేశారు. ఎన్నికైన చైర్పర్సన్ వైస్ చైర్ పర్సన్ వార్డు కౌన్సిలర్లకు మంత్రి జూపల్లి కృష్ణారావు పుష్పగుచ్చం అందజేసి శాలువాకప్పి అభినందించారు.

గెలుపొందిన సభ్యులు వార్డు కౌన్సిలర్లుగా ప్రమాణస్వీకారం చేసి మంత్రి జూపల్లి కృష్ణారావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ నూతన చైర్మన్ రెడ్డి జ్యోతి సత్యం మాట్లాడుతూ, తనపై నమ్మకంతో మంత్రి జూపల్లి కృష్ణారావు కొల్లాపూర్ మున్సిపల్ చైర్మన్ గా తనకు అవకాశం ఇచ్చినందుకు మున్సిపల్ చైర్మన్గా తన విధి నిర్వహణ కొల్లాపూర్ పట్టణ అభివృద్ధి ధ్యేయంగా వార్డ్ కౌన్సిలర్లను కాంగ్రెస్ పార్టీ నాయకులను పట్టణ ప్రజలను కలుపుకొని పనిచేస్తానని అందుకు మంత్రి జూపల్లి కృష్ణారావు గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని ఆమె అన్నారు. అలాగే అధికారులు, గెలుపొందిన వార్డ్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లాపూర్ పట్టణ ప్రజలు అభివృద్ధిలో తనకు సహకరించాలని ఆమె కోరారు. అలాగే నాకు ఈరోజు మున్సిపల్ చైర్మన్ గా ఈ అవకాశం రావడానికి కారకులైన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు 6వ వార్డు ఓటర్ మహాశయులకు ప్రత్యేకంగా రుణపడి ఉంటానని ఆమె తెలిపారు. ఈ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో ఎన్నికల అధికారులు, వైస్ చైర్మన్ రహీం పాష, వార్డ్ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కొండగట్టు అంజన్న సేవలో సినీ నటుడు యాక్షన్ కింగ్ అర్జున్

మల్యాల. ఫిబ్రవరి 16( విజన్ ఆంధ్ర) :మల్యాల మండలంలో కొండగట్టు ఆంజనేయస్వామి ని ప్రముఖ సినీ నటుడు, యాక్షన్ కింగ్ అర్జున్ సర్జా దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న అర్జున్‌కు కొండగట్టు ఆలయ ఈవో మరియు వేద పండితులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు.
అర్జున్ స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు స్వామివారి శేష వస్త్రాన్ని కప్పి, తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం వేద పండితులు ఆయనకు ఆశీర్వచనం పలికారు.
దర్శనం అనంతరం అర్జున్ మాట్లాడుతూ కొండగట్టు అంజన్నను దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని, స్వామివారి కృప అందరిపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఆలయ పరిసరాలను చూసి ప్రశాంతత లభించిందని ఆయన పేర్కొన్నారు.

## మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన కొండూరి రవీందర్ రావు



గంభీరావుపేట ఫిబ్రవరి 16 ( విజన్ ఆంధ్ర) గంభీరావుపట మండలం కేంద్రంలో గత 20 రోజుల క్రితం టి యు డబ్ల్యు జే ఐ జేయు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అబ్దుల్ రహీం తల్లి మృతి చెందిన విషయం తెలుసుకొని సోమవారం రోజున మాజీ కే డి సి సి బి చైర్మన్ కొండూరి రవీందర్ రావు అబ్దుల్ రహీం కుటుంబ సభ్యులను పరామర్శించారు. మరియు సముద్ర లింగపూర్ గ్రామంలో భూమయ్య గారి తల్లి చనిపోగా వారి చిత్ర పటానికి నివ్వాళి అర్పించి, వారి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట ముస్తఫా నగర్ ఉపసర్పంచ్ శివంది దేవేందర్, వార్డు సభ్యులు వీరబోయిన రమేష్, తో పాటు పలువురు పాల్గొన్నారు.

## సేవే పరమో ధర్మం..

### అదే భావంతో అన్నప్రసాద వితరణ: అత్తెల్లి జగన్నాథ్ రెడ్డి

### - నేడు చేవెళ్ల జాతరలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం

చేవెళ్ళ,ఫిబ్రవరి 16 (విజన్ ఆంధ్ర): సేవే పరమో ధర్మం అనే స్ఫూర్తితో మహాశివరాత్రి సందర్భంగా భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహిస్తున్నామని చేవెళ్ల యువకుడు, సామాజిక సేవకుడు అత్తెల్లి జగన్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వెంకటేశ్వర ఆలయ పుష్కరిణి (గుండం) హనుమాన్ ఆలయ ఆవరణలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మహా శివుడు, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కృపాకటాక్షాలు భక్తులందరిపై ఉండాలని కోరుకుంటూ ప్రతి ఏడాది నిర్వహిస్తున్న ఈ సేవా కార్యక్రమాన్ని ఈసారి కూడా భక్తిశ్రద్ధల మధ్య నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. సేవా భావంతో కొనసాగుతున్న అన్నప్రసాద వితరణ కార్యక్రమం భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని అందిస్తూ ప్రత్యేక గుర్తింపు పొందుతోంది. కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

# ప్రజాసేవ నా లక్ష్యం

## .. మున్సిపాలిటీ చైర్మన్ వినయ్





స్టేషన్ ఘన్ పూర్, ఫిబ్రవరి 16 (విజన్ ఆంధ్ర): ఎమ్మెల్యే కడియం శ్రీహరి దీవెన, ప్రజల ఆశీస్సులతో మున్సిపాలిటీ చైర్మన్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన నేను ప్రజాసేవ లక్ష్యంగా, మున్సిపాలిటీ అభివృద్ధిగా పనిచేస్తానని మున్సిపాలిటీ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్ అన్నారు. సోమవారం పదవీ ప్రమాణ స్వీకారోత్సవం అనంతరం మున్సిపాలిటీ కార్యాలయం నుండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తనకు ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని దుర్వినియోగం చేయకుండా కౌన్సిలర్ల తోడ్పాటు, అధికారుల సహకారంతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆధ్వర్యంలో స్టేషన్ ఘన్ పూర్ మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతాను అన్నారు.
" కుటుంబానికి పెద్దదిక్కుగా"
ఏఆర్ కానిస్టేబుల్ తాటికొండ వీరస్వామి ఏలీషాలకు ముగ్గురు సంతానం. పెద్ద కుమారుడు వినయ్ కుమార్, రెండో కుమారుడు అజయ్ కుమార్, కూతురు షర్మిల.15 ఏళ్ల క్రిందట తండ్రి, పదేళ్ల కిందట తల్లి చనిపోవడంతో వినయ్ కుమార్ కుటుంబానికి పెద్దదిక్కుగా మారాడు. హైదరాబాదులో బి ఎ, ఎల్ ఎల్ బి పూర్తిచేసిన వినయ్ కుమార్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, చింత కుంట్ల నరేందర్ రెడ్డి ప్రోత్సాహంతో రాజకీయాల్లోకి ప్రవేశించాడు. గత మూడేళ్లుగా ఆ ఇద్దరి నాయకులకు నమ్మిన బంటుల నడుచుకుంటున్న వినయ్ కుమార్ అలియాస్ సన్నీని మున్సిపాలిటీ ఎన్నికల్లో అవకాశం అందుకొని 13వ వార్డు కౌన్సిలర్ గా గెలవడం కాక ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆశీస్సులతో చైర్మన్ పీఠాన్ని అధిరోహించగలిగాడు.

## కేతకీలో కొనసాగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు



జహీరాబాద్ ఫిబ్రవరి 16 (విజన్ ఆంధ్ర): శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఝరాసంగంలోని దక్షిణ కాశీగా పేరొందిన ఈ పుణ్యక్షేత్రం భక్తులతో కిటకిటలాడుతోంది. సోమవారం సందర్భంగా కూడా భక్తుల రద్దీ మరింత పెరిగింది. ఉమ్మడి జిల్లా నుంచే కాకుండా కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక రుద్రాభిషేకాలు నిర్వహించగా, అమ్మవారికి కుంకుమార్చనలు నిర్వహించారు. రుద్రస్వకార హోమం, నవగ్రహ శాంతి హోమం భక్తిశ్రద్ధలతో సాగాయి. సాయంత్రం 5 గంటలకు నంది వాహన సేవను ఘనంగా నిర్వహించారు. స్వామివారి దర్శనం కోసం ఏర్పాటు చేసిన క్యూలైన్లు భక్తులతో కిక్కిరిసిపోయాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎండోమెంట్ శాఖ అధికారులు, పోలీసు సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లు చేసి నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. ఆలయ చైర్మన్ చంద్రశేఖర్, ఈఓ రుద్రప్ప ఆధ్వర్యంలో తగిన సదుపాయాలు కల్పించారు. భక్తుల "హర హర మహాదేవ" నినాదాలతో ఆలయ పరిసరాలు మారుమోగుతున్నాయి.

## బైక్ దొంగిలించిన ఖైదీకి ఏడాది జైలు శిక్ష...

బోధన్, ఫిబ్రవరి 16 (విజన్ ఆంధ్ర) : జైలు వాహనాన్ని,నగదును దొంగిలించి పరారైన కేసులో నిందితుడికి బోధన్ కోర్టు ఏడాది జైలు శిక్ష ఖరారు చేసినట్లు పట్టణ సీఐ వెంకటనారాయణ పేర్కొన్నారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం నిజామాబాద్ సెంట్రల్ జైలులో శిక్ష అనుభవిస్తున్న కత్రోత్ జీవన్ (40) అనే ఖైదీ, జూన్ 29, 2025న బోధన్ లోని పెట్రోల్ బంక్ వద్ద విధులు నిర్వహిస్తుండగా అక్కడ ఉన్న జైలు వాహనాన్ని (టిఎస్ 11 ఈడి 2415), 16,000 నగదును దొంగిలించి పరారయ్యాడు. దీనిపై బోధన్ పట్టణ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ కేసును విచారించిన బోధన్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ పూజిత నిందితుడు జీవన్‌ను దోషిగా తేల్చి ఒక సంవత్సరం కఠిన కారాగార శిక్ష, 500 జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కేసులో సమర్థవంతంగా విచారణ జరిపిన సీఐ వెంకటనారాయణ, ఎస్ఐలు బి.మనోజ్ కుమార్, భాస్కరా చారి, ఏపీపీ రహీముద్దీన్, లైజన్ ఆఫీసర్ ప్రభు చరణ్, సి.డి.ఓలు సృజన్, నర్సింగ్‌లను సీపీ అభినందించారు.

## అంగరంగ వైభవంగా పంగిడి మల్లన్న పెద్ద పట్నం



తరిగొప్పుల, ఫిబ్రవరి 16 ( విజన్ ఆంధ్ర ) జనగామ జిల్లా తరిగొప్పుల మండలం అబ్దుల్ నాగారం గ్రామ శివారులో పంగిడి మల్లన్న వద్ద భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మహాశివరాత్రి ని పురస్కరించుకుని స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా తెల్లవారుజామున పెద్ద పట్నం కార్యక్రమాన్ని బెల్లం పరమేశ్వర్, నరసయ్య కళాబృందం సుమారు మూడు గంటలకు పైగా పంచవర్ణాలతో పెద్దపట్నాన్ని వేశారు. రాత్రంతా శివనామస్మరణలతో జాగారం చేసిన భక్తులు పెద్దపట్నాన్ని తొక్కేందుకు ఉత్సాహం కనబరిచారు. ముందుగా ఆలయ పూజారులు, యాదవ సంఘం సభ్యులు ఉత్సవ విగ్రహాలను తీసుకొని పట్నం దాటారు. అనంతరం భక్తులను అనుమతించడంతో శివసత్తులు కేకలతో పట్నం పైకి ఒక్కసారిగా దూసుకెళ్లి ఆటపాటలతో ఆనందం పొందారు. అధిక సంఖ్యలో భక్తులు రావడంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా యాదవ సంఘం అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన మామిడాల మల్లేష్ మహా అన్నదాన కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో మేకల రాజు, కాసాని గాలయ్య, బుట్టి శ్రీశైలం, బుట్టి గట్టయ్య, కుంభం రమేష్, పెండ్లి సంపత్, కటము నరేష్,అపరాప రమేష్,గాలి బిక్షపతి, నరాల కుమార్ గాలి పోశయ్య, అపరాప కనకయ్య, రాజు, మానుక కనకరాజు నరేంగెల చంద్రం, కాటం మల్లేష్, సారయ్య నరాల గట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ ను చుట్టూ ఉన్న నాలుగు జిల్లాల మాదిరిగా అభివృద్ధి చేస్తాం

### నూతన పాలక వర్గానికి శుభాకాంక్షలు

### బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్


హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఫిబ్రవరి 16 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మున్సిపాలిటీ నూతన పాలకవర్గానికి బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ దండి లక్ష్మీ, వైస్ చైర్మన్ చిత్తారి పద్మలను కుర్చీలో కూర్చోబెట్టి మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం మీడియా సమావేశంలో మాట్లాడుతూ హుస్నాబాద్ ప్రజలు అభివృద్ధి కాంక్షించి నాపై విశ్వాసం ఉంచి కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులను మున్సిపల్ పాలక వర్గంగా గెలిపించారన్నారు. హుస్నాబాద్ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా హుస్నాబాద్ చుట్టు ఉన్న నాలుగు జిల్లా కేంద్రాల మాదిరి మరింత అభివృద్ధి చేస్తామని,ఎన్నికల ముందే రాజకీయాలు ఎన్నికల తరువాత



రాజకీయాలకు అతీతంగా హుస్నాబాద్ అభివృద్ధి చేస్తామని,అన్ని పార్టీలు సహకరించాలన్నారు.పాలకవర్గం మొత్తం కలుపుకుంటూ అభివృద్ధి చేస్తామని,రాజకీయం చేయాలనుకుంటే కాంగ్రెస్ పార్టీ చరిత్ర గల పార్టీ రాజకీయాలు వేరు అభివృద్ధి వేరు అన్నారు.అందరం కలిసి హుస్నాబాద్ లో మౌలిక సదుపాయాలు,వారి జీవన స్థితి గతులు మెరుగుపరిచి ఊరు పెరిగితే ఉపాధి పెరుగుతుందని,విద్య , వైద్యం ,ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడానికి, శానిటేషన్ , డ్రింకింగ్ వాటర్ , స్ట్రీట్ లైట్స్ మున్సిపల్ యొక్క బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తామన్నారు. కొత్త పాలకవర్గం చైర్ పర్సన్ దండి లక్ష్మీ, వైస్ చైర్మన్ చిత్తారీ పద్మ లు ఎన్నికయ్యారు వారికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు మమ్మల్ని ఆశీర్వదించిన మాదిరి అందరినీ కలుపుకొని హుస్నాబాద్ అభివృద్ధి చేస్తామని,హుస్నాబాద్ అభివృద్ధి లో ఒక మోడల్ రుపొందిస్తామన్నారు.శాసన సభ్యుడిగా పాలక వర్గానికి అండగా ఉ ంటానని,మౌలిక సదుపాయాల కల్పనలో ముందుంటాం,అన్నిటికన్నా ముందు ప్రతి అంశంలో మా కొత్త టీం ముందుంటుందన్నారు.ఈ కార్యక్రమంలో నూతన కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.అనంతరం మున్సిపల్ కార్యాలయం ముందు, స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో పాటాకులు కాలుస్తూ సంబరాలు జరిపారు. మున్సిపల్ కార్యాలయంలో మరియు గాంధీ చౌరస్తాలో గాంధీ విగ్రహాలకు పూలమాల వేసి మంత్రి నివాళులు అర్పించారు.

---

# నర్సాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ వనముల బుచ్చేష్ యాదవ్



నర్సాపూర్ 16 ఫిబ్రవరి (విజన్ ఆంధ్ర) నియోజకవర్గ కేంద్రమైన నర్సాపూర్ పట్టణంలో మున్సిపల్ కార్యాలయంలో సోమవారం నాడు ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా పట్టణ ప్రజలతో విజయం సాధించడం జరిగింది అంతేకాకుండా మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఎమ్మెల్సీ అంజిరెడ్డి గారి సహకారంతో పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయించి అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానన్నారు.తనపై నమ్మకంతో ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉండి తన వంతు నిస్వార్థ సేవలు అందిస్తామన్నారు.నన్ను ఆదరించి గెలిపించిన ప్రజలందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

# 'స్టేషన్' మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా

### ..చైర్మన్ తాటికొండ వినయ్

### .. వైస్ చైర్మన్ నీల రాజమ్మ

స్టేషన్ ఘన్ పూర్, ఫిబ్రవరి 16 (విజన్ఆంధ్ర) : జనగామ జిల్లా స్టేషన్ ఘన్ పూర్ మున్సిపాలిటీ పై కాంగ్రెస్ జెండా ఎగిరింది. కొత్త పాలకవర్గం సోమవారం కొలువు తీరింది. ఉదయం 11 గంటలకు ప్రత్యేక వాహనంలో స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి పర్యవేక్షణలో పోలీస్ బందోబస్తు మధ్య 13 మంది కౌన్సిలర్లు మున్సిపాలిటీ కార్యాలయానికి చేరుకున్నారు. అనంతరం టిఆర్ఎస్ నుండి గెలిచిన ఐదుగురు కౌన్సిలర్లు మున్సిపాలిటీ కార్యాలయానికి చేరుకున్నారు. అనంతరం ఆర్డీవో డిఎస్ వెంకన్న తెలుగు అక్షర క్రమంలో కౌన్సిలర్లచే ప్రమాణస్వీకారం చేయించారు.

" చైర్మన్ గా వినయ్, వైస్ చైర్మన్ గా రాజమ్మ "

స్టేషన్ ఘన్ పూర్ చైర్మన్ గా తాటికొండ వినయ్ కుమార్, వైస్ చైర్మన్ గా నీల రాజమ్మలు ఎన్నికయ్యారు. తాటికొండ వినయ్ కుమార్ (13వ వార్డు) పేరును హరినాథ్ (2వ వార్డ్) ప్రతిపాదించగా బొల్లు లక్ష్మి(15 వార్డు) బలపరచగా 12 మంది సభ్యులు చేతులెత్తి మద్దతు ప్రకటించారు. వైస్ చైర్మన్ గా నీల రాజమ్మ (11 వ వార్డు) పేరును 18వ వార్డు సభ్యుడు పొన్న రవి ప్రతిపాదించగా తోకల అనూష (10 వార్డు) మద్దతు ప్రకటించారు.



" భారీ ర్యాలీ"

మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ పీఠాలను కైవసం చేసుకున్న కాంగ్రెస్ శ్రేణులు జై కాంగ్రెస్ నినాదాలతో పురవీధులను మారుమ్రోగించారు. మున్సిపల్ కార్యాలయం నుండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వరకు డప్పు చప్పుల్లు, డిజే పాటలతో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.

# -- టేకులసోమారంలో ఘనంగా గంధం ఉర్సు ఉత్సవాలు

యాదాద్రి ఫిబ్రవరి 16 వలిగొండ (విజన్ ఆంధ్ర) మండల పరిధిలోని టేకులసోమవారం గ్రామంలో పారిశ్రామికవేత్త కాంగ్రెస్ జిల్లా నాయకులు చేకూరి మల్లేశం ఆధ్వర్యంలో సోమవారం హజరత్ జిందేషా మదార్ షరీఫ్ రహమతుల్లా హి ఉర్సు ఉత్సవాలను గ్రామంలోని పీర్ల కొట్టం ఉన్న ప్రాంతం నుండి కులమతాలకు అతీతంగా ముస్లిం మత పెద్దలు డప్పు చప్పులతో యువకుల కేరింతలతో దర్గా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు దర్గాపై భక్తితో పూలచేధర్ సమర్పించడం ప్రార్థనలు దువా వేయడం కవ్వాలిలు వినడం ఈ ఉత్సవాలలోని దర్గాను దర్శించుకుని ఆశీర్వాదాలు పొందుతారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు వాకిటి అనంతరెడ్డి కాంగ్రెస్ మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఎలిమినేటి సురేష్ బత్తిని లింగయ్య సహదేవ్ బీసీ సంఘం మండల అధ్యక్షుడు సాయి యాదగిరి కాసుల వెంకన్న కొండూరు సాయి ముస్లిం మత పెద్దలు గ్రామ పెద్దలు మహిళలు చేకూరి మల్లేశం యువసేన సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు



# గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ నూతన పాలకవర్గం కొలువుదీరింది

### - నూతన చైర్‌పర్సన్‌గా గంగిశెట్టి చందన

### - వైస్ చైర్‌పర్సన్‌గా కళ్యాణ్ కర్ పద్మాబాయి ఎన్నిక

గజ్వేల్, 16 ఫిబ్రవరి 2026 (విజన్ ఆంధ్ర) : గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ నూతన పాలకవర్గం కొలువుదీరింది. సోమవారం నాడు స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఆర్‌డిఓ చంద్రకళ అధ్యక్షతన ఎన్నికైన సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడింది. మున్సిపాలిటీలో గెలుపొందిన 20 మంది వార్డు సభ్యులు (కౌన్సిలర్లు) ప్రిసైడింగ్ అధికారి సమక్షంలో పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. మొదటగా ప్రమాణ స్వీకారం అత్తెల్లి శ్రీనివాస్ 20వ వార్డు స్వతంత్ర అభ్యర్థి, అనంతరం కప్ప మమత 1వ వార్డు కౌన్సిలర్, కళ్యాణ్ కర్ పద్మాబాయి 17వ వార్డు కౌన్సిలర్ (వైస్ చైర్ పర్సన్), కాముని మురళి 3వ వాడు కౌన్సిలర్, బాపు రాజు 10వ వార్డ్ కౌన్సిలర్, భవాని 11వ వార్డు కౌన్సిలర్, గుంటుకు లక్ష్మి 14వ వార్డ్ కౌన్సిలర్, గోలి మమత 2వ వార్డ్ కౌన్సిలర్, గంగిశెట్టి చందన 19వ వార్డు కౌన్సిలర్ (చైర్ పర్సన్), నక్క సంతోషి 15వ వార్డు కౌన్సిలర్, నరసింహారెడ్డి 12వ వార్డు కౌన్సిలర్, బొగ్గుల స్వప్న 6వ వార్డ్ కౌన్సిలర్, మన్నె రూప 5వ వార్డ్ కౌన్సిలర్, విష్ణువర్ధన్ రెడ్డి 7వ వార్డు కౌన్సిలర్, మామిడి శ్రీధర్ 18వ వార్డు కౌన్సిలర్, మర్కంటి భాగ్యలక్ష్మి 13వ వార్డు కౌన్సిలర్, గూగులోత్ రమేష్ 8 వ వార్డు కౌన్సిలర్, రొట్టెల శ్రీనివాస్ 4వ వార్డ్ కౌన్సిలర్, ఉపేందర్ రెడ్డి 9వ వార్డు కౌన్సిలర్, నాయిని సత్యలక్ష్మి 16వ వార్డ్ కౌన్సిలర్లుగా ప్రమాణ స్వీకారం నిర్వహించారు. అనంతరం మున్సిపల్ చైర్‌పర్సన్ , వైస్ చైర్‌పర్సన్ పదవులకు పరోక్ష ఎన్నిక నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ



తరపున చైర్‌పర్సన్ అభ్యర్థిగా పోటీ చేసిన గంగిశెట్టి చందనకు 14 మంది సభ్యులు మద్దతు తెలపడంతో ఆమె ఘన విజయం సాధించి, పదవీ బాధ్యతలు చేపట్టారు. వైస్ చైర్‌పర్సన్‌గా కళ్యాణ్ కర్ పద్మాబాయి ఎన్నికయ్యారు. ఈమెకు కూడా 14 మంది సభ్యులు తమ మద్దతును ప్రకటించారు. ఎన్నికైన చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ అభ్యర్థులకు మొత్తం 14 ఓట్లు లభించాయి. బిఆర్ఎస్ పార్టీకి చెందిన 11 మంది కౌన్సిలర్లు, ఒక స్వతంత్ర అభ్యర్థి, ఒక బిజెపి అభ్యర్థి, ఎక్స్ అఫీషియో మెంబర్‌గా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి తమ ఓటు హక్కును వినియోగించుకొని బిఆర్ఎస్ అభ్యర్థులకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన చైర్‌పర్సన్ మరియు వైస్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణ అభివృద్ధికి అందరి సహకారంతో కృషి చేస్తామని, ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి అధికారులు, రాజకీయ నాయకులు మరియు పట్టణ ప్రముఖులు హాజరై నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# బెజగామా గ్రామంలో ఉచిత వైద్య శిబిరం



## - మెడిసిటి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచితంగా మందుల పంపిణీ

గజ్వేల్, 16 ఫిబ్రవరి 2026 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం బెజగామా గ్రామంలో సోమవారం మెడిసిటి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం మరియు మందుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ సకీర్త గోపాల్ అధ్యక్షత వహించి, శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సకీర్త గోపాల్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్యంపై శ్రద్ధ వహించి, వారి ఇంటి వద్దకే మెరుగైన వైద్య సేవలు అందించే ఉద్దేశంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మెడిసిటి హాస్పిటల్ నుండి వచ్చిన నిపుణులైన వైద్యులు గ్రామ ప్రజలకు వివిధ రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. శిబిరానికి వచ్చిన రోగులకు బీపీ, షుగర్ మరియు ఇతర సాధారణ వ్యాధులకు సంబంధించిన పరీక్షలు నిర్వహించారు. వాతావరణ మార్పుల వల్ల వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్య బృందం సూచించింది. పరీక్షల అనంతరం బాధితులకు మెడిసిటి హాస్పిటల్ తరపున ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మెడిసిటి హాస్పిటల్ వైద్య బృందం, గ్రామ ఉప సర్పంచ్ కరుణాకర్, వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి సంతోష్ రెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. తమ గ్రామంలో ఇటువంటి శిబిరం ఏర్పాటు చేసినందుకు గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తూ సర్పంచ్, మెడిసిటి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

# గ్రామాభివృద్ధిలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యులు కావాలి

నేలకొండపల్లి, ఫిబ్రవరి 16 (విజన్ ఆంధ్ర) : గ్రామాభివృద్ధి లో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని అమ్మగూడెం "పంచాయతీ సర్పంచ్ పొట్ల లక్ష్మి సూచించారు. మండలంలోని అమ్మగూడెంలో సోమవారం సీసీ రోడ్ల నిర్మాణాకి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు...గ్రామాభివృద్ధి కోసం పాలకవర్గం శక్తి వంచన లేకుండా కృషి చేయనున్నట్లు తెలిపారు. దీనికి తోడు అధికారులతో పాటు రాజకీయాలకు అతీతంగా ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. పంచాయతీ ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు కార్యాచరణ ను రూపొందించనున్నట్లు తెలిపారు. మండలం లో అమ్మగూడెం ను ఆదర్శ పంచాయతీ గా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పంచాయతీ అభివృద్ధి కి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వేణు. వార్డు సభ్యులు భవాని, కళ్యాణి. గ్రామ పెద్దలు చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు: సత్యం. అడపాల రవీందర్, సురేష్, రమణ తదితరులు పాల్గొన్నారు.

# -మరిగిన నూనెతో తినుబండరాలు తయారీ

## -ప్రజల ప్రాణాలతో చెలగాటం

## -పట్టించుకోని సంబంధిత అధికారులు



నర్సాపూర్ 16 ఫిబ్రవరి (విజన్ఆంధ్ర) నియోజకవర్గంలోని హత్నూర మండల్ దౌల్తాబాద్ పట్టణంలో చౌక నూనెతో నిత్యం పిల్లలు తినే తినుబండరాలు ఎలాంటి అనుమతులు లేకుండా తయారీ చేస్తున్నారు. ఇది ఇలా ఉండగా ఇలాంటి తినుబండరాలు తినడం వల్ల ప్రజలకు పక్షవాతం బీపీ షుగర్ క్యాన్సర్ లాంటి రోగానపడి ప్రజలు దావఖాండ్ల చుట్టూ తిరుగుతూ విసిగిపోతున్నారని కొందరు ఆవేదన వ్యక్తం చేశారు. పని చేసుకోవడం చేతగాక ఏదో చెడు ఆలోచనతోటి నాణ్యతలేని నూనె పిండి ల తోటి చిన్నపిల్లలు తినే తినుబండరాలు తయారు చేస్తూ మండల్ లోని ఇరు గ్రామాలకు తిరుగుతూ కిరాణా షాపులలో సప్లై చేస్తూ తక్కువ ధరలకే తినుబండరాలు అమ్ముతున్నామని తప్పుడు ప్రచారాలతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నరు. ఈ తినుబండరాలు తయారు చేసే వారి పైన చట్టపరమైన శిక్షలు విధించాలని సంబంధిత అధికారులను కోరారు

# సిఎం కప్ జిల్లా స్థాయిలో గోల్డ్ మోడల్

## రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన తాడిచెర్ల యువకుడు కూరాకుల ప్రవీణ్



మల్హర్, ఫిబ్రవరి 16 విజన్ ఆంధ్ర. మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామానికి చెందిన కూరకుల ప్రవీణ్ సీఎం కప్ లో భాగంగా భూపాలపల్లి జిల్లాస్థాయి 400 మెన్ ఓపెన్ కేటగిరి రన్నింగ్లో అథ్లెటిక్స్ లో గోల్డ్ మెడల్ సాధించి రాష్ట్రస్థాయికి ఎంపిక అయ్యారు. తాడిచెర్ల గ్రామం నుండి ఓపెన్ కెటగిరిలో మెన్ రన్నింగ్ లో 400 గోల్డ్ మోడల్ సాధించడం పట్ల పలువురు నాయకులు, సన్నిహితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రవీణ్ రాష్ట్ర స్థాయి లో సైతం మంచి ప్రతిభ కనపరిచి సత్తా చాటాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలుపుతున్నారు

# కాంగ్రెస్ పాలనలో బీ ఆర్ ఎస్ ఆదిపత్యం ఏంటీ

**=పార్టీ కోసం పని చేసిన వారికి పదవి ఇవ్వాలని ప్రతిపాదించిన..**

**=పార్టీ ఫిరాయిస్తేనే అభివృద్ధి జరుగుతుందా**

**జగిత్యాల రాజకీయాలతో పదో షెడ్యూల్ లో మార్పులు సవరించాలి అని ఎద్దేవా**

**=బీ ఆర్ ఎస్ ఎమ్మెల్యే ఆధిపత్యం కింద పనిచేయాలన**

**=ఈ అవమానాలు ఎంతకాలం భరించాలి.**

**=మామల్ని ఎందుకు ఇంత మానసిక క్షోభకు గురి చేస్తున్నారు.**

**=జీవన్ రెడ్డిని ఒంటరిగా చేయడమే ఎమ్మెల్యే లక్ష్యంగా ఉంది**



జగిత్యాల ఆర్ సి : ఫిబ్రవరి 16 (విజన్ ఆంధ్ర) జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీ ఆర్ఎస్ ఆధిక్యం ప్రదర్శిస్తున్నారూ, కాంగ్రెస్ కు సంబంధం లేని బీ ఆర్ ఎస్ ఎమ్మెల్యే సంజయ్ జోక్యం తో మున్సిపల్ ఎన్నికల్లో కార్యకర్తలు తమ హక్కులు కోల్పోయారు. విధిలేని పరిస్థితిలో స్వతంత్రులుగా బరిలో నిలిచారు. వారికి ప్రచారం నిర్వహించిన జగిత్యాల మున్సిపాలిటీ ఎన్నికల్లో 23 మంది బీ ఫారం మీద గెలిచారు. మరో ఇద్దరి ఏం ఐ ఎం సభ్యుల మద్దతు ఉంది. ఎమ్మెల్యే ప్రతిపాదించిన అభ్యర్థులకు వ్యతిరేకంగా పోటీ చేసి స్వతంత్రులు 9 మంది గెలిచారు. పార్టీ కోసం పనిచేసిన వారికి పదవి ఇవ్వాలని, అవకాశవాదులకు అవకాశం ఇవ్వవద్దని, ఏవిధమైన బేరసారాలకు పాల్పడకూడదని పేర్కొన్నా.

పార్టీకి కట్టుబడి ఉన్నామని స్పష్టంగా పేర్కొన్నాప్పటికీ అయిన ఎమ్మెల్యే మరో నలుగురును క్యాంపు కు తరలించారు. ప్రభుత్వం మారినా.. గెలిపిసిన ఓడినా పార్టీ కోసం పని చేసిన వారికి పదవి ఇవ్వాలని కోరినా.

ఛైర్పర్సన్ పదవి కోసం మాత్రమే ప్రతిపాదన చేసిన

వైస్ ఛైర్పర్సన్ నియామకం గురించి చర్చించలేదు.

ఇంతకు దిగజారిస్తారా అని ప్రశ్నించిన. జగిత్యాల మున్సిపాలిటీ ఛైర్పర్సన్ కు వ్యక్తిగతంగా వ్యతిరేకత కాదు పార్టీ కోసం పని చేసిన వారి కి కేటాయించాలని కోరిన జనవరి 25 న ఎమ్మెల్యే సంజయ్ ను సమాండ్ల శ్రీనివాస్ కలిశారు

బీ ఫామ్ ఇచ్చారు పార్టీని నమ్ముకున్న వారికి కాకుండా వలస వాదులకు ఛైర్పర్సన్ పదవి ఇవ్వడం ఏవిధంగా జీర్ణించుకోవాలి.. అని ప్రశ్నించారు. బీ ఫామ్ ఇవ్వడమే సరికాదు అంటే ఛైర్పర్సన్ పదవి కట్టబెట్టడం

కార్యకర్తలను తీవ్ర మనోవేదనకు గురి చేస్తోంది.

ఛైర్పర్సన్ గాంధీ భవన్లో ప్రకటించిన బి ఫామ్ ఇచి లాక్కున్నారు. ఎమ్మెల్యే సారథ్యంలో కొనసాగేట్టు ఉంటేనే పార్టీ లో ఉండండి అనే విధంగా ఉంది. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మనోభావాలు గౌరవించాలి. జగిత్యాల లో సంజయ్ కు పవర్ ఆఫ్ అట్టర్నీ రాసిచ్చిన్నారా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల హక్కుల కాపాడకుండా మనో వేదన అనుభవిస్తూ ఎంతకాలం కొనసాగుతూ అని బీ ఆర్ ఎస్ ఎమ్మెల్యే ఆధిపత్యంలో కాంగ్రెస్ పార్టీ లో కొనసాగాలన. ఆవేదన వ్యక్తం చేశారు. వలసవాదులను మా నెత్తిమీద రుద్దడం ఏమిటి అని జీవన్ రెడ్డి ఎద్దేవా చేసారు

మా ఆత్మ గౌరవం ఏమి కావాలి జగిత్యాల లో కాంగ్రెసు జెండా ఎగురవేశామని సంబురపడటమా చొక్కరవు ఆధ్వర్యంలో నేను కాంగ్రెస్ లో చేరిన. ఏమన్న అంటే సంజయ్ కాంగ్రెస్ మాది అంటడు మరి 20 ఏళ్ళు ఎక్కడ బతికినావ్ మమల్ని ఎందుకు గోస పోసుకుంటున్నావ్ అభివృద్ధి కోసం ప్రభుత్వంతో కలిసి చేయడం తప్పు కాదు బీ ఆర్ ఎస్ ఎమ్మెల్యే అని చెప్పుకుంటూ కాంగ్రెస్ పార్టీ అంతర్గత వ్యవహారాల్లో ఎందుకు జోక్యం చేసుకుంటున్నావు.

ఒక రాజకీయ పార్టీ నుండి ఎంపికై, ఇంకో రాజకీయ పార్టీ లో జోక్యం చేసుకోవడం, అంటకగటం ఏమిటి జగిత్యాల రాజకీయాలతో రాజ్యాంగంలో 10 షెడ్యూల్లో మరో ఆర్టికల్ చేర్చాల్సిన అవసరం ఉన్నట్టు ఉంది అని ఎద్దేవా చేశారు. ఈ అవమానాలు ఎంతకాలం భరించాలి. 15 వార్డుల్లో స్వతంత్ర అభ్యర్థిని నిలబెట్టి, యూత్ కాంగ్రెస్ అభ్యర్థిని ఓడించారు. నీ పుణ్యమా అని.. బీ ఫామ్ తీసుకున్న వారికి చేయలేకపోయినా

నేను ప్రచారం చేస్తే 45 సీట్లు గెల్చేవి. ప్రచారం చేయలేకపోవడం తో ఎంతో మానసికంగా క్షోభ అనుభవించిన. కాంగ్రెస్ కు వ్యతిరేకముగా ఎక్కడా మాట్లాడలేదు. ఈ వేధింపులు ఇప్పటితో ముగిసేవి కావు ఏమైనా ఎమ్మెల్యే ఉన్నంత కాలం ఉంటాయి.

జగిత్యాలను ఎమ్మెల్యే కు పవర్ ఆఫ్ అట్టర్నీ రాసిచ్చారా

ఇంత ఆత్మ క్షోభ అనుభవిస్తూ కొనసాగటం ఎలా అని ఊహించుకోలేకపోతున్న.

నేను వ్యక్తిగతంగా ఏమి కోరుకోవడం లేదు.

వైస్ ఛైర్పర్సన్ కి ఛైర్పర్సన్ పదవి ఇస్తే సంతోషించేవాడిని.

జీవన్ రెడ్డిని ఒంటరిని చేయడమే ఎమ్మెల్యే లక్ష్యంగా కనపడుతుంది.

కాంగ్రెస్ కు ఓటు వేస్తామని చెప్పిన తీసుకెళ్ళడం ఏమిటి

టికెట్ రాని కోసం కొట్లాడి గెలిపించిన అభ్యర్థులను బెదిరించి, తీసుకెళ్లినా, వారి మనసు జీవన్ రెడ్డి తో ఉంటది. అభివృద్ధి అనేది పౌర హక్కు గత ప్రభుత్వం హయంలో తెలంగాణ అర్బన్. ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కింద 60 కోట్లు వచ్చినాయి..

నేను మామిడి మార్కెట్ ఏర్పాటు చేసిన, విద్యుత్ సబ్స్టేషన్ ఏర్పాటు చేసిన. అభివృద్ధి రెండు రకాలుగా ఉంటది. ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా చేపట్టేది.. ప్రత్యేక నిధులతో చేసేది. ప్రత్యేకంగా నాక్ కేంద్రం, జే ఎన్ టి యు కళాశాల, వ్యవసాయ కళాశాల ఏర్పాటు చేసిన. మరి పార్టీ ఫిరాయిస్తేనే అభివృద్ధి జరుగుతుందా అని నిలదీశారు. వై ఎస్ రాజశేఖర్ రెడ్డి హయంలో జగిత్యాల. పట్టణానికి 25 కోట్లు కేటాయించి, ఫిల్టర్ బెడ్ నిర్మించి, నిరంతరం నీరు సరఫరా చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కాళ్లల కట్టే అడ్డం పెట్టి మా హక్కులు కొల్లగొడుతున్నావ్

జగిత్యాల అభివృద్ధినీ అడ్డుకుంటున్నావు అని ఎమ్మెల్యే సంజయ్ను విమర్శించారు. జీవన్ రెడ్డి

# అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించండి

## జిల్లా జాయింట్ కలెక్టర్ డా.నిధి మీనా




కడప,ఫిబ్రవరి 16 (విజన్ ఆంధ్ర) ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలను ప్రత్యేక శ్రద్ధతో పరిష్కరించాలని

అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా అధికారులను ఆదేశించారు సోమవారం కలెక్టరేట్లోని సభా భవన్ సమావేశ హాలు నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా జాయింట్ కలెక్టర్ వారి తో పాటు డి ఆర్ ఓ విశ్వేశ్వర నాయుడువివిధ శాఖల జిల్లా అధికారులు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహిస్తోందన్నారు ఈవేదిక ద్వారా అంతే అర్జీల పరిష్కారంలో అధికారులు అలసత్వం వీడి ప్రత్యేక శ్రద్ధ పెట్టి పనిచేయాలని, అర్జీలకు అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారంఅందించాలనన్నారు. ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకం గా విచారణ చేసి,అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరి గా పరిష్కరించాలన్నారు. అర్జీలు పెండింగ్ లేకుండా రీఓపెన్ కాకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు సూచించారు.క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. ఎండార్స్ ఇచ్చిన అర్జీలకు జిల్లా అధికారులు ఖచ్చితంగా పరిశీలించాలన్నారు.

పిజిఆర్ఎస్ లో రీ ఓపెన్ అయిన అర్జీలను మరింత నాణ్యతతో పరిష్కరించాలని, జిల్లా అధికారులకు అందిన అర్జీలను పరిష్కరించేందుకు సమయం కేటాయించి సమీక్ష చేయాలన్నారు. అలాగే అర్జీలు బియాండ్ ఎస్ ఎల్ ఏ లేకుండా చూడాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో జడ్పి సిఇఓ ఓబుళమ్మ, ఎంప్లాయిమెంట్ మరియు టూరిజం శాఖ అధికారి సురేష్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పురపాలక సంఘం కౌన్సిలర్‌గా రాట్టెల శ్రీనివాస్ ప్రమాణ స్వీకారం

గజ్వేల్, 16 ఫిబ్రవరి 2026 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పురపాలక సంఘం నూతన కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారోత్సవం సోమవారం నాడు మున్సిపల్ కార్యాలయంలో అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో 4వ వార్డు బిజెపి కౌన్సిలర్‌గా రొట్టెల శ్రీనివాస్ పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారం అనంతరం రొట్టెల శ్రీనివాస్ మాట్లాడుతూ తనను నమ్మి, భారీ మెజారిటీతో గెలిపించిన 4వ వార్డు ప్రజలకు ఆయన పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. వార్డు ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా, నిరంతరం అందుబాటులో ఉంటూ వార్డు అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మౌలిక సదుపాయాల కల్పనలో 4వ వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతానని, ప్రజా పక్షాన గళం వినిపిస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

# 10వ వార్డ్ కౌన్సిలర్ బాదావత్ బేబీశ్రీ రవి నాయక్‌కు ఘన సన్మానం..



మరిపెడ, విజన్ ఆంధ్ర / ఫిబ్రవరి 16 : మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ 10వ వార్డు బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా గెలుపొందిన బాదావత్ బేబీశ్రీ రవి నాయక్ ప్రమాణ స్వీకారం నిర్వహించారు, ఈ సందర్భంగా వారిని 10 వ వార్డు ప్రజలు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు, ఈ సందర్భంగా 10 వ వార్డు కౌన్సిలర్ బాదావత్ బేబీశ్రీ రవి నాయక్ మాట్లాడుతూ.. 10 వ వార్డ్ ప్రజలకు రుణపడి ఉంటానని మమ్మల్ని నమ్మి మాకు ఓటు వేసి గెలిపించిన ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు, మా మీద నమ్మకంతో మా గెలుపుకు కృషిచేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు,10 వ వార్డు అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని వారన్నారు, ఈ కార్యక్రమంలో గోల్కొండ వెంకన్న,ఐనాల పరశురాములు,భాషిపంగు వీరబాబు, ఉప్పలయ్య, కృష్ణ తదితరులు ఉన్నారు

### నార్నూర్ మండలంలోని చోర్ గామ్ మహాశివరాత్రి సందర్భంగా

# శోభాయాత్ర

**పాల్గొన్న ఆదిలాబాద్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ జనార్దన్ రాథోడ్**

నార్నూర్,ఫిబ్రవరి 16, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా నార్నూరు మండలంలోని చోర్ గామ్ లో ఉన్న పుణ్యక్షేత్రం శివాలయం మందిరంలో మహాశివరాత్రి ని పురస్కరించుకొని అంగరంగ వైభవంగ ఈ శోభయాత్ర వేడుకలో ఆదిలాబాద్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ జనార్దన్ రాథోడ్‌లి మరియు భాక్చంద్ మహారాజ్, సంత్ శ్రీ సురజ్ మహారాజ్ ,శ్రీరామ్ మహారాజ్, పాల్గొని రతం ద్వారా స్వాగతం పలికారు. భక్తులు మహిళలు యువకులు శోభయాత్రలో నృత్యం చేశారు. వారితో పాటు కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గజానంద్ నాయక్,రమేష్ నాయక్, కారోబార్ దేవ్ సింగ్,గ్రామ సర్పంచ్ కుంద్ర ధర్ము,ఉప సర్పంచ్ శేర్ సింగ్,మేస్రం ప్రకాష్ పటేల్,అర్జున్,సుభాష్, నర్సోడ్ సింగ్,నానక్ రామ్, రాజేష్, మరియు చోర్ గామ్ గ్రామ ప్రజలు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జనగామ మున్సిపల్ చైర్మన్ ఎన్నిక వాయిదా

**-కాంగ్రెస్,బిఆర్ఎస్ లకు చెరి 15 మంది కౌన్సిలర్లు**

**-ఎంపీ చామల సహా 15 మంది కౌన్సిలర్ల నిరసన**

**-పోలీసులు కాంగ్రెస్‌కు కొమ్ముకాస్తున్నారని పల్లా ఆరోపణ**

**-పల్లా సహా కౌన్సిలర్లు మున్సిపల్ ఎదుట బైటయింపు**

జనగామ ప్రతినిధి,(విజన్ ఆంధ్ర): జనగామ మున్సిపల్ ఎన్నిక మంగళవారానికి వాయిద పడింది. 30 మంది సభ్యులు ఉన్న ఈ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీకి 13, బిఆర్ఎస్ కు 13 మంది కౌన్సిలర్లు ఉన్నారు. నలుగురు ఇండిపెండెంట్ లుగా గెలిచారు. ఆ నలుగురు ఇండిపెండెంట్ లు ఈ ఎన్నికల్లో కీలకంగా మారారు. 5వ వార్డ్ కౌన్సిలర్ మిద్దెపాక భాస్కర్, 15వ వార్డు కౌన్సిలర్ మారబోయిన పాండులు కాంగ్రెస్ గూటికి చేరగా, 8వ వార్డ్ కౌన్సిలర్ సందుపట్ల మంజుల, 23వ వార్డు కౌన్సిలర్ భూష పర్వతాలు బిఆర్ఎస్ తో ఉండిపోయారు.

భారీ బందోబస్తు నడుమ

సోమవారం క్యాంపు నుండి నేరుగా జనగామ మున్సిపాలిటీకి చేరుకున్న కౌన్సిలర్లు మొదట ప్రమాణ స్వీకారం చేపట్టిన అనంతరం వీడియో ప్రజెంటేషన్ సమక్షంలో అక్కడికి హాజరైన సభ్యులందరికీ సంతకాలు సేకరించారు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జనగామ ఆర్డీవో గోపీరామ్. అలాగే జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిలు ఎక్స్ అఫీషియో సభ్యులుగా హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీ నుండి చైర్మన్ అభ్యర్థిగా కడకంచి బాలమణి పేరును 15వ వార్డు కౌన్సిలర్ పాండు సూచించగా, బిఆర్ఎస్ పార్టీ నుండి చైర్మన్ గా గోపగాని సుగుణాకర్ ను తొమ్మిదో వార్డు కౌన్సిలర్ గుడిగంటి వెన్నెల ప్రతి పాయించారు. ఇరుపార్టీల నుండి కౌన్సిలర్లు వారి వారి చైర్మన్ అభ్యర్థులను బలపరచాల్సి ఉండగా చామల కిరణ్ కుమార్ ఎన్నికల అధికారితో మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కౌన్సిలర్లను ఇబ్బందులకు గురి చేస్తున్నారని,దీనిపై పోలీస్ స్టేషన్లో కేసు నమోదయిందని, రేపటి వరకు చైర్మన్ ఎన్నికను వాయిదా వేయాలని కోరారు. దీంతో 15 మంది కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు ఎన్నికల అధికారి పోడియం ఎదుట బైఠాయించి చైర్మన్ ఎన్నికను వాయిదా వేయాలని పట్టుబట్టారు. పూర్తి కోరమ్ ఉన్నందున ఎన్నికలు వాయిదా వేసే అవకాశం లేదని గోపి రామ్ పదేపదే చెబుతూ వచ్చారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలంటే సభ్యులకు స్వేచ్ఛ కావాలని, అందువల్ల రేపటి వరకు వాయిదా వేయాలని కాంగ్రెస్ సభ్యులు పట్టుబట్టడంతో ఆందోళన వాతావరణం నేపథ్యంలో రిటర్నింగ్ అధికారి ఈ ఎన్నికను మంగళవారానికి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. కాగా, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సహా ఆ పార్టీకి చెందిన15 మంది కౌన్సిలర్ లు మున్సిపల్ కార్యాలయం ఎదుట బైఠాయించి కాంగ్రెస్ పార్టీ పోలీస్ బలగాలను ఉపయోగించి ఎన్నికలను వాయిదా వేయించిందని, డిసిపి రాజమహేంద్ర నాయక్, ఏసిపి పండరీ చేతన్ లు ప్రభుత్వానికి కొమ్ముకాస్తున్నారని, తప్పుడు కేసులు నమోదు చేసి వాస్తవాలను వక్రీకరిస్తున్నారని పల్లా ధ్వజమెత్తారు. మున్సిపల్ కార్యాలయం ఎదుట బైఠాయించి ఆ పార్టీ కౌన్సిలర్లతో సహా ఆందోళన చేపట్టారు. దీనిపై చామల మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎన్నికల్లో గెలిచిన కౌన్సిలర్లను బెదిరింపులకు గురి చేస్తున్నారని,ఇలాంటి సమయంలో ఎన్నికలు నిర్వహించడం సబబు కాదని తాము కోరడంతో రిటర్నింగ్ అధికారి వాయిదా వేసినట్లు చెప్పారు. ఇదిలా ఉంటే 15వ వార్డు సభ్యుడు మారబోయిన పాండు,5వ వార్డు సభ్యుడు మిద్దపాక భాస్కర్ల ను ఎమ్మెల్యే పల్లా బెదిరింపులకు దిగుతున్నారదని, వారికి ప్రాణహాని ఉందని మీడియా ఎదుట వారు వాపోయారు. కౌన్సిలర్లు ఆ తర్వాత తిరిగి క్యాంపుకు వెళ్లిపోయారు. ఆధ్యాంతం ఆసక్తిగా మారిన ఈ ఎన్నిక ఎట్టకేలకు వాయిదా పడింది. మంగళవారం అయిన సజావుగా ఈ ఎన్నిక జరుగుతుందా? అనేది ఇప్పుడు ఆసక్తి ఆసక్తిగా మారింది.

# చేవెళ్ల మున్సిపాలిటీకి తొలి చైర్‌పర్సన్‌గా దేవర సమతా వెంకటరెడ్డి ఎన్నిక



**- ఏకగ్రీవంగా ఎన్నికైన చైర్‌పర్సన్, వైస్ చైర్మన్ బాధ్యతల స్వీకారం**

చేవెళ్ల,ఫిబ్రవరి 19 (విజన్ ఆంధ్ర) : నూతనంగా ఏర్పాటు చేసిన చేవెళ్ల మున్సిపాలిటీలో తొలి చైర్‌పర్సన్‌గా దేవర సమతా వెంకటరెడ్డి, వైస్ చైర్మన్‌గా కాసుల రాములు గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఎన్నికల ప్రక్రియ అధికారికంగా పూర్తయ్యింది. కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ కార్యదర్శి మల్గారి జనార్దన్ రెడ్డి జారీ చేసిన విప్‌ను ఎన్నికల అధికారికి ముందస్తుగా అందజేయడంతో సభ్యులు పార్టీ నిర్ణయం మేరకు హాజరయ్యారు. ఉదయం 10:30 గంటలకు కౌన్సిలర్లు సమావేశ మందిరానికి చేరుకోగా, ఎన్నికల అధికారి రంగారావు ఆధ్వర్యంలో 18 వార్డుల సభ్యులతో తెలుగు అక్షరమాల క్రమంలో ప్రమాణ స్వీకారం నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం 12:30 గంటలకు చైర్‌పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నికలు చేపట్టారు. చైర్‌పర్సన్ పదవికి దేవర సమతా వెంకటరెడ్డి పేరును 15వ వార్డు కౌన్సిలర్ బండారి శైలజారెడ్డి ప్రతిపాదించగా, 14వ వార్డు కౌన్సిలర్ మద్దెల శ్రీనివాస్ మద్దతు తెలిపారు. వైస్ చైర్మన్ పదవికి కాసుల రాములు గౌడ్ పేరును 8వ వార్డు కౌన్సిలర్ దావల్గారి గోపాల్ రెడ్డి సూచించగా, 11వ వార్డు కౌన్సిలర్ పైండ్ల మధుసూదన్ రెడ్డి బలపరిచారు. ఇతర నామినేషన్లు లేకపోవడంతో ఇద్దరూ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. తదనంతరం నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులతో ప్రమాణ స్వీకారం చేయించి అధికారిక పత్రాలను అందజేశారు. కార్యక్రమానికి చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, టీపీసీసీ కార్యదర్శి మల్గారి జనార్దన్ రెడ్డి, మొయినాబాద్ మాజీ జెడ్పీటీసీ కాలె శ్రీకాంత్, డీసీసీ ఉపాధ్యక్షుడు బండారి ఆగిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, ముడిమ్యాల్ పిఏసిఎస్ చైర్మన్ గోనే ప్రతాప్ రెడ్డి సహా కాంగ్రెస్ నాయకులు హాజరై నూతన చైర్‌పర్సన్, వైస్ చైర్మన్‌లను శాలువాలు, పూలమాలలతో అభినందించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ దేవర సమతా వెంకటరెడ్డి మాట్లాడుతూ... చేవెళ్ల పట్టణ అభివృద్ధిని ప్రాధాన్యంగా తీసుకుని ప్రజల ఆశలను నెరవేర్చే విధంగా పనిచేస్తానని తెలిపారు. మౌలిక వసతుల మెరుగుదల, పారిశుధ్యం, తాగునీటి సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారిస్తానని పేర్కొంటూ, ప్రజల సహకారంతో మున్సిపాలిటీని ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని అన్నారు.



**40 వ వార్షిక ఉర్సు ఆరాధన మహోత్సవంలో పాల్గొన్న మంత్రి దామోదర రాజనర్సింహా**

**-ఘనంగా ఉత్సవాలు - భక్తులకు ఏలాంటి ఇబ్బందులు రావద్దు.**

**-అధికారులందరు సమన్వయంతో పని చేయాలి.**

అందోల్ /సంగారెడ్డి ఫిబ్రవరి 16 : వట్ పల్లి మండల కేంద్రంలోని ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రం శ్రీ శ్రీ శ్రీ సద్గురు వెంకట్ ఖ్వాజా దాస్ గారి 40వ వార్షిక ఆరాధన మహోత్సవం (ఉర్సు ఉత్సవం) లో వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా పాల్గొన్నారు.దర్గాలో చదర్ ను సమర్పించి ప్రత్యేక ప్రార్థన కార్యక్రమంలో పాల్గొన్నారు.దర్గా కమిటీ ఆధ్వర్యంలో మంత్రి ని ఘనంగా సన్మానించారు.అనంతరం మంత్రి భక్తులతో కలిసి సామూహిక భోజనం చేశారు.ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహా మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు సంగమేశ్వర్ పాటిల్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రమేష్ జోషి, సర్పంచులు రవీందర్, విశ్వాస్, లింగారెడ్డి, కార్తీక్ గౌడ్,నాయకులు శివ చరణ్, వినయ్ గౌడ్, మండల యూత్ అధ్యక్షులు వెంకట్ రావు,యువ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, ఖాజా, ఇస్మాయిల్, సత్యం, ప్రవీణ్ గౌడ్, వెంకట్ గౌడ్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ విజయానికి ప్రజల మద్దతే బలం

**- బీజేపీ జిల్లా యువ నాయకుడు డాక్టర్ మల్గారి వైభవ్ రెడ్డి**

**- ప్రమాణ స్వీకారం అనంతరం గెలుపొందిన ముగ్గురు కౌన్సిలర్లకు ఘన సన్మానం**

చేవెళ్ల,ఫిబ్రవరి 16 (విజన్ ఆంధ్ర): బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థుల విజయానికి ప్రజల మద్దతే ప్రధాన బలమని బీజేపీ జిల్లా యువ నాయకుడు డాక్టర్ మల్గారి వైభవ్ రెడ్డి పేర్కొన్నారు. చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలో భారతీయ జనతా పార్టీ తరపున గెలుపొందిన ముగ్గురు కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం సోమవారం మున్సిపల్ కార్యాలయంలో జరిగింది. ప్రమాణ స్వీకారోత్సవం అనంతరం ముగ్గురు కౌన్సిలర్లు దేవర మనీషా, కరికే మీనాక్షి, పెద్దోళ్ల దయాకర్ ను శాలువాలు కప్పి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా యువ నాయకులు డాక్టర్ వైభవ్ రెడ్డి మాట్లాడుతూ... చేవెళ్ల ప్రజలు భారతీయ జనతా పార్టీపై ఉంచిన నమ్మకానికి ఇది నిదర్శనమని, గెలుపొందిన కౌన్సిలర్లు ప్రజల ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి, పారదర్శక పాలన అందించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. మున్సిపల్ పరిధిలో సమగ్ర అభివృద్ధి కోసం పార్టీ తరపున సంపూర్ణ సహకారం అందిస్తామని ఆయన పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి దిశగా ముందుకెళ్తామని కౌన్సిలర్లు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ సన్మాన కార్యక్రమంలో బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు అత్తెల్లి అనంత్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు సామ విఠల్ రెడ్డి, కరికె సత్యం, పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అందోల్ - జోగిపేట మున్సిపల్ చైర్మన్ గా సోమిరెడ్డి గారి కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ (చిట్టీ బాబు)

అందోల్ /సంగారెడ్డి ఫిబ్రవరి 16 (విజన్ ఆంధ్ర ): అందోల్–జోగిపేట్ మున్సిపాలిటీలో సోమవారం 20 మంది కౌన్సిలర్ ప్రమాణ స్వీకారం పూర్తిచేశారు. అందోల్ – జోగిపేట మున్సిపల్ కార్యాలయంలో నూతన చైర్మన్ గా సోమిరెడ్డి గారి కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ (చిట్టి బాబు) ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మున్సిపల్ ప్రమాణస్వీకారం మహోత్సవం ఘనంగా జోగిపేట మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్న సందర్భంగా 16 మంది కాంగ్రెస్ కౌన్సిలర్లు ముగ్గురు బిఆర్ఎస్ కౌన్సిలర్లు ఒకరు ఇండిపెండెంట్ ఎన్నుకున్న కౌన్సిలర్ల చేత ప్రమాణస్వీకారం చేయించిన డిస్ట్రిక్ట్ సివిల్ సప్లై ఆఫీసర్ అంబదాస్ ప్రమాణ స్వీకారం చేయించారు.

## ముధోల్ లో ఫుడ్ సేఫ్టీ అధికారి తనిఖీలు

ముధోల్:ఫిబ్రవరి 16:విజన్ ఆంధ్ర. నిర్మల్ జిల్లా :ముధోల్ మండల కేంద్రంలో పలు దుకాణాల్లో జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి బి. ప్రత్యూష సోమవారం తనిఖీలు చేపట్టారు. దుకాణంలో ఉన్న ఆహార వస్తువులు, తదితర దుకాణాల ప్యాకెట్ల గడువును పరిశీలించారు. దుకాణ యజమాన దారులు నాణ్యత లోపించకుండా వస్తువులను విక్రయించాలని సూచించారు. అదేవిధంగా బేకరీ, స్వీట్ హోమ్ లో తనిఖీలు చేసి శాంపిళ్లను ల్యాబ్ కు పంపించారు. దుకాణదారులు లైసెన్స్ లను కలిగి ఉండాలని తెలియజేశారు.ఈమె వెంట సిబ్బంది ఇసాక్, ఇమ్రాన్ ఉన్నారు.

# కామారెడ్డి మున్సిపల్ కాంగ్రెస్ కైవసం

**.. కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గా ఇప్ప ఉమారాణి**

**.. వైస్ చైర్ పర్సన్ గా కాసర్ల గోదావరి**

కామారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 16 (విజన్ ఆంధ్ర): ఎట్టకేలకు కామారెడ్డి మున్సిపల్ ని కాంగ్రెస్ కైవసం చేసుకుంది. ఉదయం 11 గంటలకు ప్రమాణ స్వీకారం ప్రారంభం కావలసి ఉండగా, టిఆర్ఎస్ అభ్యర్థులు ఉదయం 9:30 నిమిషాలకు కామారెడ్డి మున్సిపల్ కి చేరుకోగా, కాంగ్రెస్ అభ్యర్థులు ఉదయం 11 గంటలకు, బిజెపి అభ్యర్థులు ఉదయం 11:30 నిమిషాలకు కామారెడ్డి మున్సిపల్ కు చేరుకున్నారు. అనంతరం మున్సిపల్ లో ప్రమాణ స్వీకారం కొనసాగింది. ఇటీవల స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొందిన ఇప్ప ఉమారాణి మున్సిపల్ చైర్ పర్సన్ గా కాంగ్రెస్ పార్టీ లో చేరగా ఆమెకు చైర్ పర్సన్ గా ఇషాక్ షేర్ ఉమారాణిని చైర్ పర్సన్ గా ప్రతిపాదించగా కాంగ్రెస్ కౌన్సిలర్ అంజాద్ బలపరిచారు. ఆమె కు బిఆర్ఎస్ అభ్యర్థులు సంపూర్ణ మద్దతు తెలిపి ఉమారాణిని చైర్ పర్సన్ గా ఎన్నుకున్నారు. బిజెపి చైర్ పర్సన్ గా బరిలో దిగిన సుజిత ను బిజెపి కౌన్సిలర్ గా గెలుపొందిన ప్రీతి జైన్ ప్రతిపాదించగా, 11వ వార్డు బీజేపీ కౌన్సిలర్ కాసర్ల రాణి బలపరిచారు. కాగా ఆమెకు కామారెడ్డి ఎమ్మెల్యే రమణారెడ్డి,16 మంది బీజేపీ కౌన్సిలర్లు మద్దతు ఇవ్వగా సంపూర్ణ మెజార్టీ లేకపోవడంతో కాంగ్రెస్ అభ్యర్థి ఇప్ప ఉమారాణి చైర్ పర్సన్ గా గెలుపొందారు. వైస్ చైర్మన్ గా కాసార్ల గోదావరిని 45వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి పిట్ల వేణు ప్రతిపాదించగా 18 వ వార్డు బి ఆర్ ఎస్ కౌన్సిలర్ హాఫీజ్ బేగ్ బలపరిచారు. బిజెపి నుండి వైస్ చైర్మన్ బరిలో మోటూరి శ్రీకాంత్ ను బీజేపీ కౌన్సిలర్ కుంట లక్ష్మారెడ్డి ప్రతిపాదించగా, బీజేపీ కౌన్సిలర్ నరేందర్ రెడ్డి బలపరిచారు. కాగా మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ గా కాసర్ల గోదావరికి కాంగ్రెస్, బిఆర్ఎస్ సభ్యులు సంపూర్ణ మద్దతు తెలపడంతో వైస్ చైర్ పర్సన్ బి ఆర్ఎస్ అభ్యర్థి కాసర్ల గోదావరి వైస్ చైర్మన్ గా ఎన్నికయ్యారు.

కాంగ్రెస్ కు బి ఆర్ ఎస్ మద్దతు:

క్యాంపు రాజకీయాల్లో భాగంగా బిఆర్ఎస్ అభ్యర్థిగా గెలుపొందిన లక్ష్మీనారాయణ తమ పార్టీ అధిష్టాన సంపూర్ణ మద్దతు ఏ పార్టీ కి తెలుపుతుందో ఆ పార్టీకే తమ మద్దతు ని ఇస్తామని తెలుపడం తో కామారెడ్డి లో మరోసారి కాంగ్రెస్, బి ఆర్ ఎస్ పొత్తు బయటపడింది. ఎన్నికల ముందు మాటల యుద్ధం కురిపించుకునే పార్టీలు కామారెడ్డి లో రెండు ఒకటి కావడంతో ప్రజలు ఆశ్చర్యానికి గురయ్యారు. ఏది ఏమైనప్పటికి కామారెడ్డి మున్సిపల్ చైర్మన్ ఇటీవల స్వతంత్ర అభ్యర్థిగా ఆపిల్ గుర్తు నుండి గెలుపొంది కాంగ్రెస్ పార్టీలో చేరిన స్వాతంత్ర అభ్యర్థి ఇప్ప ఉమారాణి చైర్ పర్సన్ గా ప్రమాణ స్వీకారం చేయగా, వైస్ చైర్ పర్సన్ గా కాసర్ల గోదావరి ప్రమాణ స్వీకారం చేశారు. కామారెడ్డి మున్సిపల్ లో మొత్తం 49 కౌన్సిలర్లు ఉండగా, మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ మినహా 47 మంది కౌన్సిలర్లుగా ప్రమాణ స్వీకారం చేశారు.

– అంబరాన్ని అంటిన సంబరాలు :

కామారెడ్డి మున్సిపల్ కాంగ్రెస్ కైవసం చేసుకోవడంతో కామారెడ్డి మున్సిపల్ ఎదుట కాంగ్రెస్ శ్రేణులు, వైస్ చైర్ పర్సన్ ను బిఆర్ఎస్ శ్రేణులు కైవసం చేసుకోవడం తో బిఆర్ఎస్ శ్రేణులు సంబరాలు నిర్వహించుకున్నారు.

# మహా శివరాత్రి వేడుకల్లో భాగంగా పలు ఆలయాల్లో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక పూజలు



జగిత్యాల ఆర్ సి ఫిబ్రవరి 16 (:విజన్ ఆంధ్ర) మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ధర్మపురి నియోజకవర్గంలోని పలు దేవాలయాల్లో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులతో కలిసి శివార్చనలు చేసి ప్రజల సంక్షేమం కోసం ప్రార్థనలు చేశారు.నేరెళ్ల గ్రామంలోని శ్రీ సాంబశివ ఆలయంలో మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించి దేవాలయ అభివృద్ధిపై ఆలయ కమిటీ సభ్యులతో చర్చించారు. అనంతరం బుగ్గారం గ్రామంలోని శ్రీ సాంబశివ నాగేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. దేవాలయం వద్ద కల్యాణ మండపం నిర్మాణానికి రూ. 20 లక్షల నిధులు కేటాయించినట్లు ప్రకటించారు. అవసరమైతే మరిన్ని నిధులు సమకూర్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి హామీ ఇచ్చారు.

పెగడపల్లి మండలంలోని రాజారాంపల్లి తండాలో శ్రీ శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణానికి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకల్లో పాల్గొని భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆలయ నిర్మాణానికి ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం అందిస్తామని మంత్రి పేర్కొన్నారు.

**శివుని విగ్రహం ఆవిష్కరించిన మంత్రి అడ్లూరి.**

మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా పెగడపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమాల్లో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు పాల్గొన్నారు. పెగడపల్లిలోని పోలీస్ స్టేషన్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన శివుని విగ్రహాన్ని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు ఆవిష్కరించారు. అనంతరం పెగడపల్లిలోని స్వయంభూ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో మంత్రి గారికి స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక మంత్రి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.



## చిన్న బుగ్గరాంలో శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మాహారాజ్ జెండ ఆవిష్కరణ

నేరడిగొండ (విజన్ ఆంధ్ర) :15 నేరడిగొండ మండల కేంద్రంలోని చిన్న బుగ్గరంలో జెండా ఆవిష్కరణ.బంజారాల ఆరాధ్య దైవం శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి 287వ సందర్భంగా 15 ఫిబ్రవరి ఆదివారం రోజున చిన్న బుగ్గరాం తండాలో శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ .భోగ్ బండర్ కార్యక్రమం నిర్వహించరు అనంతరం గ్రామ నాయక్ మాట్లాతూ మద్యం నిషేధించాలి వల్ల కలిగే నష్టంలు మాత్రమే యువకులు సేవాలాల్ మహారాజ్ మార్గంలో నడవాలి గ్రామ నాయక్ సూచించారు ఈ కార్యక్రమానికి రాథోడ్. చాత్రునాయక్.రాథోడ్. ఉత్తమ్. మాజీ సర్పంచ్ పవార్ విలాస్ రావు. పవార్ లక్ష్మిన్. ఆడే. బాబియ్యా. రాథోడ్ వసత్. ఉప సర్పంచ్ జాదవ్ రూప్ చంద్. పవార్ సోమేశ్వర్. కేతావత్. ధారా సింగ్. జాదవ్. రాజు.పూజారి. జాదవ్. సుధాకర్. నాందేవ్ రాథోడ్. గ్రామ కామటి నారాయణ రాథోడ్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# దాతల సహకారం మరువలేనిది



**-- పరస పట్టాభిరామారావు....**

కారేపల్లి, ఫిబ్రవరి16 (విజన్ ఆంధ్ర) : గుడి అంతర్నిర్మానం కొరకు దాతలు చేసిన సహాయ సహకారాలు మరువలేనివని ఆలయ ధర్మకర్త పరసా పట్టాభిరామారావు అన్నారు. సింగరేణి మండల గేటుగారేపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణంలో సోమవారం ఆయన మాట్లాడుతూ గేట్ కారేపల్లి శివాలయము ఎంతో పురాతనమైనది.రామలింగేశ్వర స్వామి భక్తులు కోరిన కోరికలు తీర్చే మహిమగల స్వామి, ఆయన మీద భక్తితో భక్తులు ఆలయ ప్రాంగణంలో కళ్యాణ మండపం నిర్మాణం కొరకు గోవింద్రాల గ్రామానికి చెందిన బాసూనాయక్ 2 లక్షలు రూపాయలను ఆలయ ప్రాంగణంలో నాపరాళ్ల ఏర్పాటుకు మాలోతు కిషన్ లక్ష రూపాయలు,గుడి అంతరాలయంలో గ్రానైట్ రాళ్ల ఏర్పాటుకు జనార్ధన్,పరస సనత్ కుమార్ 40,000లు,ధ్వజ స్తంభం మెరుగుల కొరకు రేవూరి మానవ సీత (ఎన్నారై) వరంగల్ నివాసి 18,600 రూపాయలను వితరణ చేసినారు.వారు చేసిన వితరణతో దేవాలయ పరిసరాలను అంతరాలను ఎంతో సుందరంగా తయారు చేయడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా వితరణ చేసిన దాతలను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఈసం ఎల్లయ్య, పరస సనత్ కుమార్,ఆలయ పూజారి వలివేటి సురేందర్ శర్మ, గ్రామస్తులు సాయిని తిరుపతయ్య,సాయిని నరసింహారావు,నూకల నాగేశ్వరరావు,ఆలయ సిబ్బంది పర్స సాయి, కృష్ణ గ్రామస్తులు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా అధ్యక్షుడి ఇంటి పై దాడి చేసిన కార్యకర్తలపై కేసు నమోదు

మెట్ పల్లి డివిజన్ రిపోర్టర్, ఫిబ్రవరి 16 ( విజన్ ఆంధ్ర ) : మెట్ పల్లి పట్టణంలో మున్సిపల్ చైర్మన్ ఎన్నిక అనంతరం బిజెపి కార్యకర్తలు రాచకొండ యాదగిరి ఇంటిపై దాడికి ప్రయత్నించారు. జగిత్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు రాచకొండ యాదగిరి ఆలస్యంగా విప్ జారీ చేయడంతో చైర్మన్ అవ్వలేకపోయామని భావించిన బిజెపి కార్యకర్తలు బొడ్ల రమేష్, బొడ్ల గౌతం, సుంకేటి విజయ్, రణదీర్ మరియు అతని అనుచరులు కలిసి దాడికి ప్రయత్నించారు. వెంటనే సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన జరిగిన ప్రదేశానికి వెళ్ళి పరిస్థితిని అదుపులోకి తేవడం జరిగింది. రాచకొండ రంజిత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితులపై కేసు నమోదు చేసినట్లు మెట్ పల్లి ఎస్సై పబ్బ కిరణ్ కుమార్ తెలిపారు. ఎన్నికలకు సంబంధించిన విషయాలపై గొడవలు పెట్టుకోవడం, దాడులకు దిగడం వంటి వాటి పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై కిరణ్ కుమార్ పేర్కొన్నారు.

# మరిపెడ మున్సిపాలిటీ చైర్‌పర్సన్‌గా వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి

**వైస్ చైర్మన్ గా కాలం సునీత రవీందర్ రెడ్డి ప్రమాణ స్వీకారం..**

**అభివృద్ధే లక్ష్యమని హామీ..**

మరిపెడ, విజన్ ఆంధ్ర / ఫిబ్రవరి 16 : మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలో నూతన చైర్ పర్సన్ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. నూతన మున్సిపల్ చైర్‌పర్సన్‌గా వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయగా, వైస్ చైర్‌పర్సన్‌గా కాలం సునీత రవీందర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు.మరిపెడ మున్సిపల్ లో నూతనంగా గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు , బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు , ప్రమాణ స్వీకారం చేశారు.

ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్ ముఖ్య అతిథిగా హాజరై నూతనంగా ఎన్నికైన మరిపెడ మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్‌లను అధికారికంగా ప్రకటించారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగగా, ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్ మాట్లాడుతూ.. డోర్నకల్ నియోజకవర్గాన్ని దత్తత తీసుకుంటామన్నారు అభివృద్ధే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.నూతన చైర్‌పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలు ఇచ్చిన గెలుపు బాధ్యతగా భావించి పట్టణ అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థ, వీధి లైట్ల ఏర్పాటు, పారిశుధ్యం, పరిశుభ్రత కార్యక్రమాలను వేగవంతం చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు మౌలిక వసతులు మెరుగుపరచడమే తమ ప్రథమ కర్తవ్యమని అన్నారు,

వైస్ చైర్‌పర్సన్ కాలం సునీత రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి కౌన్సిలర్‌తో కలిసి సమన్వయంతో పని చేస్తూ మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. పట్టణ పరిశుభ్రత, మౌలిక సదుపాయాల బలోపేతం ప్రజలకు మెరుగైన సేవలు అందించడంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని చెప్పారు.

ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న వివిధ వార్డు కౌన్సిలర్లు, రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి కార్యక్రమాలకు సహకరిస్తామని వెల్లడించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పారదర్శక పాలన అందించాలని,

మరిపెడ మున్సిపాలిటీలో నూతన నాయకత్వ బాధ్యతలు స్వీకరించడంతో పట్టణ అభివృద్ధిపై ప్రజల్లో ఆశలు పెరిగాయి. కొత్త పాలకవర్గం చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలు మున్సిపాలిటీ రూపురేఖలను మార్చే దిశగా సాగుతాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు



వంటికొమ్ము యుగంధర్ రెడ్డి, స్నేహ యూత్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ జిల్లా యువ నాయకులు నూకల అభినవ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి, కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్ద బోయిన ఐలమల్లు, పట్టణ అధ్యక్షులు షేక్ తాజుద్దీన్, మాజీ సర్పంచ్ పానుగోతు రాంలాల్,మాజీ ఎంపీటీసీ గంధసిరి అంబరీష,

షేక్ అఫ్జల్, కాలం రవీందర్ రెడ్డి, మచ్చ వెంకట నరసయ్య, అల్వాల ఉపేందర్ ప్రజాపతి, గంధసిరి బిక్షపతి, పొన్నం వినయ్ ,ముదిరెడ్డి నరేష్ రెడ్డి, నల్లు శ్రీకాంత్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ యుత్ అధ్యక్షులు బానోత్ నరేష్, కొన్నె సోమన్న, తదితరులు పాల్గొన్నారు

# మల్లార్ లో వైభవోపేతంగా మహాశివరాత్రి

## తాడిచెర్ల, నైన గుళ్లు, పెద్దతూండ్ల లో శివ పార్వతుల కళ్యాణం

మల్హర్, ఫిబ్రవరి 15 విజన్ ఆంధ్ర : మండలంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం మహ శివరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. మండలంలోని నైన గుళ్ళు, తాడిచెర్ల హనుమత్సహిత ఆలయం, పెద్దతూండ్ల హనుమత్ దత్తాత్రేయ సహిత శ్రీమద్రాజరాజేశ్వరీ పంచాయతన ఆలయం, శ్రీహనుమత్ వారాహి సహిత ఆలయం గాదంపల్లిలో ఆయా ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మహాశివరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. లోకకళ్యాణార్థం మంగళవాయిద్యాలతో శివ పార్వతుల కళ్యాణ మహోత్సవం, గణపతి పూజ, రుద్ర హోమాలు, స్వస్తి పుణ్యావాచనం, రక్షబంధనము తదితర పూజలను వేద పండితులు మంత్రోచ్చారణల నడుమ జరిగింది. నైన గుళ్ల ఆలయానికి వచ్చిన భక్తులకు ఏఎమ్మార్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు భక్తులకు పులిహోర ప్యాకెట్లు, ప్రసాద వితరణ అందజేశారు. అంతకుముందు కొయ్యూరు, తాడిచెర్ల, పెద్దతూండ్ల గ్రామంలోని ప్రధాన వీధుల్లో ఉత్సవమూర్తి విగ్రహాలతో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం ఆలయం వద్ద వేద మంత్రోచ్చరణల మధ్య అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఐత కోమల రాజిరెడ్డి, మాజీ ఎంపిపి చింతల పల్లి మలహాల్ రావు అమల దంపతులతో పాటు ఫాక్స్ మాజీ చైర్మన్ ఇప్ప మొండయ్య, కొయ్యూరు సర్పంచ్ కొండ రాజమ్మ, కొయ్యూరు ఉప సర్పంచ్ సవేందర్, పెద్దతూండ్ల సర్పంచ్ బండారి నర్సింగ రావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా యూత్ కార్యదర్శి మండల రాహుల్, మాజీ సర్పంచ్ మల్క మోహనరావు, మల్కా భాస్కర్ రావు, వార్డు సభ్యులు తిర్రి అశోక్ గౌడ్, జంబోజు సంధ్యారాణి రవీందర్, కేశవచారి, మల్క సతీష్, మేనం వెంకటేష్, కుమార్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్ బి ఐ నూతన భవనం ప్రారంభోత్సవం

పెన్ పహాడ్, ఫిబ్రవరి 16 ( విజన్ ఆంధ్ర) : మండల పరిధిలోని అన్నారం బ్రిడ్జి గ్రామంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ అన్నారం బ్రిడ్జి గ్రామ శాఖ సోమవారం బ్రాంచ్ మేనేజర్ కె పతాంజలి చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగినది. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ అన్నారం చుట్టుప్రక్కలున్న గ్రామాలు ఈ బ్యాంకు సేవలను ప్రతి ఒక్క కస్టమర్ సులువుగా ఉపయోగించుకోవాలని పాత భవనంలో నుంచి తీసివేసి , క్రొత్త భవనంలోకి ప్రారంభించడం జరిగినది అన్నారు.

ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ఫీల్డ్ ఆఫీసర్, పి మధుకర్ రెడ్డి, శ్రీకాంత్, ఇర్ఫాన్, అంజయ్య ఏ పి ఎం, సర్పంచులు సుంకరి రామారావు, ముత్తినేని శ్రీనివాస్, శోభ శ్రీనివాస్, ధనియాకుల సత్యనారాయణ, యగ్గడి రామనాథం, మురళి, తదితరులు పాల్గొన్నారు

# బాల్య వివాహ నిర్మూలన అందరి బాధ్యత

టేకులపల్లి విజన్ ఆంధ్ర ఫిబ్రవరి 16 : ప్రచార రథాన్ని కొనసాగించిన టేకులపల్లి ఎమ్మార్వో వీరభద్రరావు యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సంస్థ టేకులపల్లి. నందు బాల్యవివాహాల మీద అవగాహన కోసం ప్రచార రథాన్ని ఎస్సై రాజేందర్ ఎంపీడీవో సూపరిటెండెంట్ శ్రీనివాసరావు ప్రతి ఊర్లో ప్రతి గ్రామంలో ఇలాంటి మంచి కార్యక్రమం జరగాలని ప్రతి గ్రామపంచాయతీ గ సెక్రటరీలకు మరియు అంగన్వాడీ టీచర్లు ఆశ వర్కర్లు ద్వారా ప్రజలకు అవగాహన చేయాలని సహకరించాలని చెప్పారు. బాల్యవివాహాల మీద అందరికీ అవగాహన ఉండాలని, చట్టాలు చాలా కఠిన తరంగా ఉన్నాయని విషయాల గురించి తెలిపారు. ఇలా బాల్యవివాహాలు ప్రోత్సహించిన వారికి సహకరించిన వారికి దానిలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఈ శిక్ష అనేది అమలవుతుందని ఒకే రకమైన చట్టం ఉంటుందని దీనికి లక్ష రూపాయల వరకు జరిమానా రెండు సంవత్సరాల వరకు జైలు శిక్ష విధించబడుతుందని తెలిపారు. అవగాహన కల్పించడం కోసం జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ మరియు ఎయిడ్ సంస్థ సహకారంతో ఈ ప్రచార రథాన్ని కొనసాగించటం మాకు మా నియోజకవర్గ ప్రజలకు అవగాహన కల్పించడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. చిన్న వయసులో పిల్లలకు పెళ్లిళ్లు చేయడం వలన హార్మోన్స్ డెవలప్ కాకపోవడం వలన పుట్టే పిల్లలు అంగవైకల్యంతో పుడతారని, వారికి రక్తహీనత లోపాలు వస్తాయని మరియు శరీర సంబంధమైన వ్యాధులు త్వరగా సంక్రమించే అవకాశం ఉంది కనుక ఆడపిల్లలకి త్వరగా పెళ్లిళ్లు చేయొద్దని తెలిపారు. 18 సంవత్సరాలలోపు ఆడపిల్లకి 21 సంవత్సరాలలోపు మగ వ్యక్తికి పెళ్లిళ్లు చేయడం నేరమని చట్టపరిధిలోకి వస్తారని అలాగే ఆడపిల్లలకి భవిష్యత్తు పరంగా అభివృద్ధి చెందడం ఉండదని చదువులకు దూరం అవుతారని ఈరోజు వాళ్ళనే రేపటి పౌరులు కనుక దేశాన్ని ముందుకు నడిపించే బాధ్యత వాళ్ళ మీద ఉన్నది కనుక చిన్న వయస్సులో పెళ్లిళ్లు చేసి వాళ్ళ జీవితం అనర్థాలకు గురి చేయొద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ రాజేష్, కమ్యూనిటీ సోషల్ మొబలైజర్స్ మోహన్, మాన్సింగ్, జ్యోతి ,మౌనిక, తదితరులు పాల్గొనడం జరిగింది.

# విద్యార్థులకు దిక్సూచి ఏఐఎస్ఎఫ్

## విద్యార్థి వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలు.....రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్.....



నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రతినిధి,ఫిబ్రవరి16(విజన్ ఆంధ్ర); సోమవారం హాలియా పట్టణంలో ఏఐఎస్ఎఫ్ నల్లగొండ జిల్లా 24 మహాసభలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలో విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం శ్వేతారణ పతాకాన్ని ముఖ్య అతిథిగా వచ్చిన సంఘం రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ ఎగరవేసి అనంతరం ఏర్పాటు చేసిన ప్రతినిధుల సభలో ఆయన మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్న ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని కొనియాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యను అంగట్లో సరుకులాగా మార్చి పేదవాడికి అందని ద్రాక్ష లాగా చేశాయని, నేడు ప్రభుత్వ విద్య పతనం అయ్యే పరిస్థితికి వచ్చిందని వాపోయారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన విద్యా విధానం వల్ల పేదవాడికి నష్టం జరుగుతుందని అన్నారు. లౌకికవాద దేశంలో విద్యను కాషాయకరణ చేయడం సమంజసం కాదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వికసిత్ భారత్ సంకల్ప అదిస్టాన్ బిల్లును వెంటనే వెనక్కి తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బడ్జెట్లో విద్యకి కేంద్ర ప్రభుత్వం పది శాతం, రాష్ట్ర ప్రభుత్వం 30% నిధులు కేటాయించాలని, రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్లో ఉన్నటువంటి ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విశిష్ట అతిథులుగా పాల్గొన్న మాజీ నాయకులు పల్లా నరసింహారెడ్డి,పల్లా దేవేందర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలు ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ సమరశీల పోరాటాలు నిర్వహించాలని, పేద విద్యార్థులకు న్యాయం కోసం ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలకు జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు సభాధ్యక్షులు గా వహించారు. ఈకార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ, మాజీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జిల్లా యాదయ్య, పొదిళ్ల శీను, రాజేష్, సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రమావత్ శోభన్ బాబు, జిల్లా కమిటీ సభ్యులు శైలజ, శివ, వినయ్,విప్లవ్, ఉదయ్,పరమేష్, శ్రీకాంత్, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్పర్సన్ సమిండ్లా వాణి శ్రీనివాస్ నీ సన్మానించిన సీనియర్ నాయకురాలు కౌన్సిలర్ అరవ లక్ష్మి



జగిత్యాల జగిత్యాల ఆర్ సి ఫిబ్రవరి 16 ( విజన్ ఆంధ్ర) జగిత్యాల మున్సిపాలిటీ చైర్ పర్సన్గా సమిండ్లా వాణి శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా ఎన్నికైన చైర్పర్సన్ సమిండ్లా వాణి శ్రీనివాస్ కు కౌన్సిలర్ అరవ లక్ష్మి శుభాకాంక్షలు తెలిపారు. పట్టణ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, ప్రజా సమస్యల పరిష్కారంలో పాలకవర్గం సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జగిత్యాల పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని నూతన పాలకవర్గం స్పష్టం చేసింది...

## వేలాది మందికి ఘనంగా అన్నదాన కార్యక్రమం

పెన్ పహాడ్, ఫిబ్రవరి 16 ( విజన్ ఆంధ్ర) : మండలంలోని నాగులపహాడ్ గ్రామంలోని కాకతీయుల కళావైభవం శ్రీశ్రీశ్రీ త్రికూటేశ్వరాలయం వద్ద నిర్వహిస్తున్న మహా జాతరకు సోమవారం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మూడు రోజులు జరిగే జాతర సందర్భంగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించిన దాత సంకర మద్ది నర్సిరెడ్డి జ్ఞాపకార్థం వారి సతీమణి సంకరమద్ది కళావతి, కుమారులు -కోడలు సంకర మద్ది నాగార్జున రెడ్డి - అనూష, సంకరమద్ది శ్రావణ్ రెడ్డి - దివ్య, మన మళ్ళు, సంకర మద్ది విహాన్ రెడ్డి, నిహాన్ రెడ్డి, అయాన్ వారి యొక్క కుటుంబం, దేవాలయ ఉత్సవ కమిటీ తో కలిసి అన్నదాన కార్యక్రమం ప్రారంభించడం జరిగినది. . ఉత్సవ కమిటీ చైర్మన్ ఒగ్గు సతీష్ మాట్లాడుతూ కబడ్డీ, వాలీబాల్ కోలాటం క్రీడలతోపాటు ప్రభ బండ్ల ఊరేగింపు ఈ సందర్భంగా ఉంటాయన్నారు. త్రి కూ టేశ్వరా స్వాములను దర్శించుకోవటానికి వచ్చిన ప్రజల అందరిపై ఆ స్వామి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి సంకర మద్ది నిరంజన్ రెడ్డి , ఉప సర్పంచి రాయి రమేష్, దేవాలయ కమిటీ చైర్మన్ ఒగ్గు సతీష్, వైస్ చైర్మన్ ఒగ్గు దేవయ్య మచ్చ బక్కయ్య, ప్రధాన కార్యదర్శి సంకరమది సుధీర్ రెడ్డి, కందుకూరి నరేష్ కోశాధికారి, గౌరవ అధ్యక్షులు కొండ జానకి రాములు, మద్ది శ్రావణ్ రెడ్డి, తండు బిక్షం, సంకరమద్ది రాఘవరెడ్డి, మీసాల సోమయ్య, నవీన్, సందీప్, విజయ రామారావు నాగరాజు, దేవాలయ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు .

# మాలోత్ సుశీల మృతి...

## కుటుంబానికి తీరని లోటు

## -- కుటుంబానికి అండగా ఉంటాం: సర్పంచ్ ఆంగోత్ మత్రు

కారేపల్లి,ఫిబ్రవరి 16 (విజన్ ఆంధ్ర) : దుబ్బతండా గ్రామానికి చెందిన మాలోత్ సుశీల హఠాన్మరణం గ్రామానికి తీరని లోటనీ సర్పంచ్ ఆంగోత్ మత్రు అన్నారు. సోమవారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఆంగోత్ మత్రు గారు మాట్లాడుతూ.... సుశీల మరణ వార్త బాధించిందని,వారి కుటుంబానికి దేవుడు అండగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. గ్రామంలో ఎవరికి ఈ కష్టం వచ్చినా గ్రామపంచాయతీ తరఫున తాను ముందుండి సహాయం చేస్తానని చెప్పారు. మాలోత్ సుశీల మృతి గ్రామానికి తీరని లోటని పేర్కొంటూ...వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి,భవిష్యత్తులో కూడా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పిస్తూ,తన వంతు సహాయంగా రూ. 5,000/- (ఐదు వేల రూపాయలు) అందజేశారు.



# ప్రశాంతంగా మున్సిపాలిటీల ప్రత్యేక సమావేశాలు

## 3 మున్సిపాలిటీల్లో చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ ఎన్నిక పూర్తి





అలంపూర్ ఫిబ్రవరి 16 (విజన్ ఆంధ్ర) అలంపూర్ నియోజక వర్గంలోని 3 మున్సిపాలిటీలకు నిర్వహించిన ప్రత్యేక సమావేశాలు ప్రశాంతంగా ముగిశాయి. నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారం, అలాగే చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ ఎన్నికల కోసం ఈ సమావేశాలను నిర్వహించారు. జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ బి.ఎమ్.సంతోష్ మార్గనిర్దేశంలో అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఉదయం 11 గంటలకు 3 మున్సిపాలిటీల్లో ప్రత్యేక సమావేశాలు ప్రారంభమయ్యాయి. అయిజ మున్సిపల్ ప్రత్యేక సమావేశం అధీకృత అధికారి జడ్పీ సీఈవో నాగేంద్రం, మున్సిపల్ కమిషనర్ సైదులు ఆధ్వర్యంలో జరిగింది. తెలుగు అక్షరమాల క్రమంలో నూతనంగా ఎన్నికైన సభ్యులతో ముందుగా ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం మధ్యాహ్నం 12:30 గంటలకు సరిపడా కోరం ఉందని నిర్ధారించిన తర్వాత ఎన్నికల ప్రక్రియను ప్రారంభించారు.

ఎన్నికల ప్రక్రియ మొత్తం నిబంధనల మేరకు, పారదర్శకంగా పూర్తయ్యింది. అయిజ మున్సిపాలిటీ చైర్మన్ గా బి ఆర్ ఎస్ పార్టీ నుండి సి.ఎమ్ సురేష్, వైస్ చైర్మన్ గా మాల నరసింహులు ఎన్నికయ్యారు. వడ్డేపల్లి లో ఆల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ పార్టీ నుండి చైర్మన్ గా మంజుల, వైస్ చైర్మన్ గా సారంద ఎన్నికయ్యారు. అలంపూర్ మున్సిపాలిటీ లో చైర్మన్ గా బి ఆర్ ఎస్ నుండి పింఢి జయరాములు, వైస్ చైర్మన్ గా బి.విక్రమ్ ఎన్నికయ్యారు. చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ ఎన్నికల సందర్భంగా అన్ని మున్సిపల్ కార్యాలయాల వద్ద పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు.



## కౌన్సిలర్ దూత మల్లేశ్‌కు ఘన సన్మానం

చేవెళ్ల,ఫిబ్రవరి 16 (విజన్ ఆంధ్ర): చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని ఊరెళ్ల 1వ వార్డు కౌన్సిలర్‌గా బీఆర్ఎస్ అభ్యర్థి దూత మల్లేష్ సోమవారం ప్రమాణ స్వీకారం పూర్తి చేసుకున్న అనంతరం ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీఎంఎస్ మాజీ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ ఆధ్వర్యంలో నూతన కౌన్సిలర్ దూత మల్లేష్‌ను శాలువాతో పాటు పూలమాలలు వేసి అభినందించారు. నేతలు మాట్లాడుతూ.. ఊరెళ్ల 1వ వార్డు అభివృద్ధికి కౌన్సిలర్‌గా దూత మల్లేష్ సమర్థవంతంగా పనిచేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి, వార్డు అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, బీఆర్ఎస్ కార్యకర్తలు, వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన కౌన్సిలర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# శివనామస్మరణతో మార్మోగిన అంతారం..

## - పంచలింగేశ్వర గుట్టపై మహా శివరాత్రి ఆధ్యాత్మిక వైభవం

చేవెళ్ల,ఫిబ్రవరి 16 (విజన్ ఆంధ్ర): చేవెళ్ల మండలం అంతారం గ్రామంలో కొలువైన శ్రీ అమృత పంచలింగేశ్వర ఆలయం మహా శివరాత్రి పర్వదినాన భక్తిశ్రద్ధలతో పరవశించింది. సోమవారం ఉదయం నుంచే వేలాది మంది భక్తులు గుట్టపైకి చేరుకొని శివనామస్మరణతో ఆలయ పరిసరాలను ఆధ్యాత్మిక వాతావరణంతో నింపారు. శశిభూషణాచారి, రాఘవాచారి, భాను చారి ఆధ్వర్యంలో ఉదయం విశేష బిల్వార్చన, అమ్మవారికి కుంకుమార్చన, రుద్ర హోమం వంటి ప్రత్యేక పూజా కార్యక్రమాలు వైదికంగా నిర్వహించారు. శివలింగాభిషేకం, మంత్రోచ్చారణల నడుమ జరిగిన పూజలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన ఉగ్గి హైమావతి-వజ్రలింగం దంపతులు అగ్ని గుండం నిర్వహించి స్వామివారికి ప్రత్యేక అభిషేకం జరిపించారు. అగ్ని గుండం కార్యక్రమం భక్తుల్లో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని రగిలించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పార్వతీ పరమేశ్వరుల కల్యాణోత్సవంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ దంపతులు జుట్టు మంజుల రామస్వామి, కావలి స్వరూప వెంకటేష్ బాబు పాల్గొని స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. భక్తుల సౌకర్యార్థం సర్పంచ్ రామస్వామి ఆధ్వర్యంలో ఆలయ ఆవరణలో అన్నప్రసాదం ఏర్పాటు చేయగా, పెద్ద సంఖ్యలో భక్తులు ప్రసాదం స్వీకరించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు సహా పరిసర గ్రామాల నుంచి వచ్చిన శివభక్తులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి సందర్భంగా భక్త మార్కండేయ శివాలయంలో పవిత్ర నది జలాలతో ఏకవార రుద్రాభిషేకం



అచ్చంపేట ఫిబ్రవరి 16 (విజన్ ఆంధ్ర) మహాశివరాత్రి పర్వదినము పురస్కరించుకొని అచ్చంపేట పట్టణంలోని శ్రీ భక్త మార్కండేయ శివాలయంలో రాత్రి 12 గంటల సమయంలో లింగోద్భవం విశేష ద్రవ్యములతో పవిత్ర నది జలాలతో ఏకవార రుద్రాభిషేకం ఘనంగా నిర్వహించారు తదనంతరం కోట ప్రశాంతి కిషోర్ కర్నాటి నిర్మల నారాయణ దంపతులచే పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం నిర్వహించడం జరిగింది సోమవారం మధ్యాహ్నం ఒంటిగంటకు అమ్మవారి ఒడిబియ్యం పకం చేసి భక్తులకు అన్న ప్రసాదం వితరణ చేయడం జరిగింది మహా శివరాత్రి రోజున భక్త మార్కండే ఆలయంలో భక్తులు వందలమంది శివుని దర్శించుకొని పూజలు చూశారు

## శ్రీ భక్తమార్కండేయ ఆలయ వార్షికోత్సవ పాంప్లెంట్ ఆవిష్కరణ..

నారాయణఖేడ్ ఫిబ్రవరి 16 ( విజన్ ఆంధ్ర ): నారాయణఖేడ్ పట్టణ వెంకటాపూర్ చౌరస్తాలో గల శ్రీ భక్త మార్కండేయ ఆలయం మొదటి వార్షికోత్సవ పాంప్లెంట్ ఆలయ కమిటీ సభ్యులు, బాధ్యులు సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫిబ్రవరి 23వ తేదీ సోమవారం నిర్వహించనున్న ఆలయ వార్షికోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని చంద్రమౌళీశ్వర బ్రహ్మసూత్ర లింగాన్ని దర్శించుకోవాలని చెప్పారు. కార్యక్రమాలను వేద పండితులు బ్రహ్మశ్రీ గురురాజు శర్మ,వారి శిష్య బృందం ఆధ్వర్యంలో గణపతి హోమం, ప్రత్యేక అభిషేకం, శివపార్వతుల కళ్యాణం,సాయంత్రం నాలుగు గంటలకు దత్తాత్రేయ టెంపుల్ నుండి శ్రీ భక్త మార్కండేయ ఆలయం వరకు ఊరేగింపు,మహిళల కోలాటం తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలియజేశారు. కార్యక్రమంలో మాధవానంద సరస్వతి స్వామీజీ, వైరాగ్య శిఖామణి అవధూత మహారాజ్,సంగ్రామ్ మహారాజ్, కరణ్ గజేంద్ర భారతి మహారాజుల దివ్య ప్రవచనాలు ఉంటాయన్నారు.భక్తులకు మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశామన్నారు.



# శంకరపట్నంలో బిజెపి సంబరాలు...

విజన్ ఆంధ్ర :శంకరపట్నం: తెలంగాణలో జరిగిన కార్పొరేషన్ మున్సిపల్ ఎన్నికల్లో ఫలితాలను ఈ నెల 14వ తేదీన ఎన్నికల కమిషన్ ప్రకటించగా, సోమవారం కార్పొరేషన్ మున్సిపల్ చైర్మన్ ల ఎన్నిక వైస్ చైర్మన్ ఎన్నికల కమిషన్ నిర్వహించింది. కరీంనగర్ కార్పొరేషన్ లో 66 డివిజన్లు ఉండగా అత్యంత రాజకీయ పరిణామాలతో కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ చొరవతో కరీంనగర్ కార్పొరేషన్ మేయర్ పదవిని డిప్యూటీ మేయర్ పదవిని కైవసం చేసుకున్నారు. శంకరపట్నం మండలంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు ఏనుగుల అనిల్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో జాతీయ రహదారిపై బాణాసంచా కాల్చి మిఠాయి పంపిణీ చేసి బిజెపి శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వంకాయ గూడెం సర్పంచ్ వెన్నం మల్లేష్, సమ్మిరెడ్డి, కొయ్యడ అశోక్ యాదవ్, శ్రీనివాస్, రాజు, నరేందర్, సారయ్య, రాజిరెడ్డి, పాటు తదితరులు పాల్గొన్నారు.



## గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కౌన్సిలర్‌గా ప్రమాణ స్వీకారం చేసిన గోలి మమత సంతోష్

గజ్వేల్, 16 ఫిబ్రవరి 2026 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ నూతన కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారోత్సవం సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో 2వ వార్డు బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్‌గా గోలి మమత సంతోష్ అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారం అనంతరం గోలి మమత సంతోష్ మాట్లాడుతూ తన గెలుపుకు అహర్నిశలు కృషి చేసిన 2వ వార్డు ప్రజలకు, బిఆర్ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఆమె హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. వార్డులోని సమస్యల పరిష్కారమే తన మొదటి ప్రాధాన్యత అని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఆమె హామీ ఇచ్చారు. పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చూస్తానని, తనపై నమ్మకంతో గెలిపించిన ప్రతి ఒక్కరి నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.



### పరిసరాలు పరిశీలిస్తూ...

## రోగుల్స్ సేవలు తెలుసుకుంటూ...

**-సీహెచ్సీ లో కాయకల్ప బృందం క్షేత్ర స్థాయి పరిశీలనలి**

నేలకొండపల్లి,ఫిబ్రవరి 16 (విజన్ ఆంధ్ర) : స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను సోమవారం కాయకల్ప బృందం పరిశీలించింది. కాయకల్ప ఇంటర్నల్ అసిస్టెంట్ డాక్టర్.ముక్కంటేశ్వరరావు బృందం ఆకస్మికంగా పరిశీలించింది. హాస్పిటల్లోని పరిసరాలను పరిశీలించారు. రికార్డుల ను తనిఖీ చేశారు. రోగులకు అందుతున్న ఆహారం నాణ్యత ను పరిశీలించారు. రోగుల వద్ద కు వెళ్లి వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. మందుల పంపిణీ... ఎన్ని రకాల మందులు ఉన్నాయి. ఎంత మందికి అందిస్తున్నారు. ప్రతీ రోజు ఓపీ ఎంతంటుంది. వారికి అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. హాస్పిటల్ లో పారిశుద్ధ్యం ను పరిసరాలు తిరిగి పరిశీలించారు. అనంతరం వైద్యాధికారులతో ప్రత్యేక సమావేశం ను నిర్వహించారు. కాయకల్ప కు అవసరమైన సౌకర్యాలు గురించి చర్చించారు. వైద్య సేవల పట్ల సంతృప్తిని వ్యక్తం చేసినట్లు వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ మంగళ, డాక్టర్.కె.రాజేష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

### నిరుపేద కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం మన ఊరు మన బలగం సభ్యులు



గంభీరావుపేట ఫిబ్రవరి 16 (విజన్ ఆంధ్ర) : గంభీరావుపేట మండలం సముద్ర లింగాపూర్ గ్రామంలో,తాటికొండ హరి ప్రసాద్ కుటుంబానికి మన ఊరు మన బలగం సభ్యులు వద్ద కమ్మరి వాళ్ళ కుటుంబానికి 35 వేల రూపాయలు కుటుంబ సభ్యులకు అందజేశారు. మరియు బంక రాజవ్వకు మృతిచెందగా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కమ్మరి గంగ సాయవ్వ రాజారం, మరియు గ్రామస్తులు ఫౌండేషన్ సభ్యులను అభినందించారు.

## ఆర్టిస్ట్ రాజును ఆదుకోవాలి

**పర్యావరణ ఉద్యమకారుడు కొల్లు లక్ష్మీ నారాయణ**

విజన్ ఆంధ్ర (కోదాడ ) మంచానికే పరిమితమైన ప్రముఖ డ్రాయింగ్ టీచర్ సరికొండ రాజు వైద్య ఖర్చులకు ఆర్థిక సహకారమందించి ఆదుకోవాలని పర్యావరణ ఉద్యమకారుడు కొల్లు లక్ష్మీనారాయణ కోరారు. సోమవారం కోదాడలోని తన సోదరుడి ఇంట్లో రాజును పరామర్శించి .10,000 ఆర్థిక సహాయమందించారు. కోదాడలో వివిధ పాఠశాలల్లో డ్రాయింగ్ టీచర్ గా విద్యార్థులకు కుంచె కళను బోధించిన సరికొండ రాజుకు 2012లో పక్షవాతం వచ్చింది. నాడు పలువురు మానవతావాదులు ఆదుకోవడంతో సోదరులు వైద్యం చేయించారు..కాగా కుంచె పట్టి విద్యార్థులకు చిత్రకళను నేర్పిన సామాజిక చైతన్యవంతుడు నేడు కాలు చెయ్యి కదపలేని స్థితిలో మంచానికే పరిమితం కావటం అత్యంత బాధాకరమన్నారు. ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు, టీచర్లు ముందుకు వచ్చి రాజు చిత్రాకళా ప్రదర్శనను ఏర్పాటు చేసి ఆర్థిక సహాయానికి తోడ్పాడాలని కోరారు. చిత్రాకళా ఉపాధ్యాయుడు సరికొండ రాజుకు నగదు తో పాటు మొక్కను బహుకరిస్తున్న పర్యావరణ ఉద్యమకారుడు కొల్లు లక్ష్మీ నారాయణ

# ముధోల్ శివాలయానికి భక్తుల దర్శ



మహా శివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మండల కేంద్రమైన ముధోల్ శ్రీ పశుపతినాథ్ ఆలయానికి సోమవారం భక్తుల పోటెత్తారు. శివరాత్రి వేడుకలను పురస్కరించుకొని రెండు రోజులు పాటు జరిగిన జాతర ఉత్సవాలు ముగిశాయి. శ్రీ పశుపతినాథునికి ఆలయ పూజారి ప్రణీత్ మహారాజ్ ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా అన్న పూజ నిర్వహించారు. ఆలయంలో హర హర శంభో శంకర అనే నామస్మరణతో మార్మోగిపోయాయి. భక్తులు నియమనిష్ఠలతో ఉపవాస దీక్షలను చేపట్టారు.జాతర సందర్భంగా భక్తులకు పెద్ద ఎత్తున రావడంతో గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నప్రసాద స్వీకారానికి దాదాపు పదివేల మంది వరకు భక్తులు వచ్చినట్లు తెలిపారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా విస్తృతంగా ఏర్పాటు చేశారు. అదేవిధంగా గ్రామ పంచాయతీ ఈవో అన్వర్ అలీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సిబ్బంది ఎప్పటికప్పుడు ఆలయ పరిసరాలను శుభ్రం చేయించారు. జాతర సందర్భంగా ఆలయ పరిసర ప్రాంతాల్లో వివిధ రకాల వస్తువులు, తినుబండారాల దుకాణాలు పెద్ద ఎత్తున వెలిశాయి. రంగుల రట్నాలు జాతరలో ఆకర్షణంగా నిలిచాయి.మహిళలు వివిధ రకాల వస్తువులు కొనుగోలు చేశారు. గ్రామంలోని ప్రతి ఒక్కరూ కుటుంబ సమేతం గా ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు తీర్చుకున్నారు. జాతర ఉత్సవా లను పురస్కరించుకొని భక్తుల సందడి నెలకొంది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముధోల్ సిఐ రవీందర్ నాయక్ ఆధ్వర్యంలో ఎస్సై బిట్ల పెర్సిస్ గట్టి పోలీసు సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

## కౌన్సిలర్గా ప్రమాణ స్వీకారం చేసిన గుంటుకు లక్ష్మి శ్రీనివాస్

**- గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు**



గజ్వేల్, 16 ఫిబ్రవరి 2026 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ నూతన కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారోత్సవం సోమవారం నాడు అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో 14వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్గా గుంటుకు లక్ష్మి శ్రీనివాస్ పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. పదవీ ప్రమాణ స్వీకారం అనంతరం గుంటుకు లక్ష్మి శ్రీనివాస్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో గెలిపించిన 14వ వార్డు ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. వార్డు సమస్యల పరిష్కారమే లక్ష్యంగా, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటానని ఆమె హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తమపై నమ్మకంతో బి-ఫామ్ అందజేసిన గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, సిద్దిపేట డిసిసి అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డికి, తన గెలుపు కోసం అహర్నిశలు శ్రమించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తానని, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తానని ఆమె పేర్కొన్నారు.

## అలిగి విప్ ధిక్కరించిన మాజీ చైర్పర్సన్ ఆడువాలా జ్యోతి

**-పార్టీ అధిష్ఠానం నిర్ణయం మేరకు చైర్ పర్సన్ ఎన్నిక జరిగింది..**

**-39 మంది మద్దతు ఉన్నతర్వత నేను మద్దతు ఇవ్వాల్సిన అవసరం లేదు..,**

**నేను వేరేవారికి కూడా మద్దతు తెలపలేదు..**



జగిత్యాల ఆర్ సి ఫిబ్రవరి 16(విజన్ ఆంధ్ర) : తాజా మాజీ చైర్ పర్సన్ 40 వ వార్డు నుండి కౌన్సిలర్ గా గెలిచిన అడువాల జ్యోతి లక్ష్మణ్ చైర్పర్సన్ రేసులో ఉన్నారు.. ఆమె కూడా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తో కలిసి క్యాంపు వెళ్లారు చివరి వరకు తమకే చైర్పర్సన్ స్థానం వరిస్తుందని నమ్మకంతో ఉండి ఆమె ప్రయత్నాలు ఆమె చేసింది.మంత్రి లక్ష్మణ్ కుమార్ తోను చైర్ పర్సన్ స్థానం తమకే కేటాయించాలని చివరి వరకు కోరింది.ఈమె కూడా సంజయ్ కుమార్ వర్గానికి సంబంధించిన అభ్యర్థి కావడం ఎమ్మెల్యే మాత్రం 43 వ వార్డు నుండి గెలిచిన సమిండ్ల వాణి వైపు మొగ్గు చూపడంతో కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన మరియు స్వతంత్రులు 39 మంది వాణి అనుకూలంగా ఓటు వేయగా జ్యోతి మాత్రం తటస్థంగా ఉండిపోవడమే కాకుండా పార్టీ కండువా కూడా తీసివేస్తూ మున్సిపల్ కార్యాలయం నుండి బయటకు వచ్చింది ఆ తర్వాత ఆమె విలేకరులతో మాట్లాడుతూ పార్టీ అధిష్ఠానం నిర్ణయం మేరకు చైర్పర్సన్ స్థానం ఎన్నిక జరిగింది.ఇప్పటికే కోరం పూర్తయింది 39 మంది సభ్యులు సమీండ్ల వాణి కి మద్దతు తెలిపిన తర్వాత నా అవసరం ఏమీ లేదు అలాగని నేను ఇతరులకు కూడా మద్దతు తెలుపలేదు.పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉంటాను అని అన్నారు.

# దళితులను రక్షించేందుకే జాతీయ ఎస్సీ కమిషన్

కోదాడ, ఫిబ్రవరి 16 (విజన్ ఆంధ్ర): దళితులను రక్షించేందుకు జాతీయ ఎస్సీ కమిషన్ నిరంతరం కృషి చేస్తుందని కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామచందర్ స్పష్టం చేశారు. సోమవారం కోదాడ పట్టణంలో ఇటీవల పోలీసు లాక్ అప్ డెత్ కు గురైన కర్ల రాజేష్ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా రాజేష్ తల్లి లలితమ్మతో రాజేష్ మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రభుత్వ నుండి మంజూరైన పెన్షన్ పత్రాన్ని జిల్లా కలెక్టర్ నందలాల్ పవర్,అడిషనల్ డీజీ చౌహాన్, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ సమక్షంలో అందజేశారు. అనంతరం కోదాడ ఆర్డీవో కార్యాలయంలో ఉన్నత స్థాయి అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో కేసు వివరాలను అధికారులతో దర్యాప్తు చేశారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కర్ల రాజేష్ కేసు పత్రికల్లో చూసి ఎస్సీ కమిషన్ సుమోటో కింద కేసు నమోదు చేసిందన్నారు. కమిషన్ కేసులో ప్రవేశించిన అనంతరం ఎఫ్ఐఆర్ చేశారని అంతకుముందు జరగలేదన్నారు. రాజేష్ మృతి పై నేటి వరకు ఛార్జ్ షీట్ ఎందుకు వేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసులో బాధ్యులైన సిఐని సస్పెండ్ చేయడమే కాదు ఎస్సైని వారం రోజుల్లో సస్పెండ్ చేయాలని అడిషనల్ డీజీ,జిల్లా ఎస్పీని ఆదేశించారు. పది రోజుల్లో రీ పోస్టుమార్టం చేసి నివేదికను అందించాలని ఆదేశించారు. జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్ సెక్షన్ 4 ప్రకారం కమిషన్ ఆదేశాలకు అనుగుణంగా అధికారులు జవాబు ఇవ్వకపోతే నిర్లక్ష్యపు చట్టం ప్రకారం సస్పెన్షన్ తో పాటు ఆరు నెలలు జైలు ఉంటుందని హెచ్చరించారు. రాజేష్ తల్లికి మూడు రోజుల్లో ఉద్యోగం, పెన్షన్, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, మూడు ఎకరాల భూమి ఆరు నెలల్లో ఇచ్చేందుకు కలెక్టర్ అంగీకరించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ, అడిషనల్ డీజీ చౌహన్, కలెక్టర్ తేజస్ నంద లాల్ పవర్ పవర్, ఎస్పీ నరసింహ,ఆర్డీవో సూర్యనారాయణ, డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి దయానందరాణి,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోవిందు నరేష్ మాదిగ,ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ 34 వ వార్డు కౌన్సిలర్ గంధం బాలేంద్ర, పాండు,బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి వంగవీటి శ్రీను,ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా ఇన్చార్జి బచ్చలకూరి వెంకటేశ్వర్లు,ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు యలమర్తి రాము, కొండపల్లి ఆంజనేయులు, వడ్డేపల్లి కోటేష్, యాతాకుల రాజన్న, కుడుముల శ్రీను, ఏపూరి సత్యరాజు,పిడమర్తి వెంకట్రావు , బిజెపి నుండి నూనె సులోచన, బొలిశెట్టి కృష్ణయ్య, అంజి యాదవ్, బచ్చలకూరి ప్రసాద్, చింత్రాల బాలచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.




ESTD : 1999


# విజన్ ఆంధ్ర


తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

ఉమ్మడి వరంగల్ జిల్లా

మంగళవారం, ఫిబ్రవరి 17 - 2026





## కాంగ్రెస్.. విజయ దరహాసం..!

-ఉమ్మడి జిల్లాలోని 9 బల్దియాల్లో చైర్మన్ వైస్ చైర్మన్ల ఎన్నిక

- ఎన్నిక జరిగిన తొమ్మిది బల్దియాల్లో 9 కాంగ్రెస్ ఖాతాలోనే..

-సాంకేతిక లోపాలతో 9 చోట్ల వాయిదా - నేడు ఎన్నిక

2లో

## ప్రశాంతంగా.. వర్ధన్నపేట నర్సంపేట సమావేశాలు..!



- ఎన్నికల అధికారి దిశా నిర్దేశం - కట్టుదిట్టమైన ఏర్పాట్లు

- సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించిన ప్రిసైడింగ్ అధికారులు

- వర్ధన్నపేట, నర్సంపేట చైర్‌మెన్, వైస్ చైర్మన్‌గా సారంగపాణి, శ్రీలక్ష్మి

5లో

## వేసవిలో నీటి ఎద్దడి లేకుండా.. చర్యలు చేపట్టండి..

-నగర మేయర్ సుధారాణి

-కమిషనర్ చాహత్ బాజ్పాయ్‌తో కలిసి

వడ్డేపల్లి ఫిల్టర్ బెడ్ సందర్శన



4లో

# మునిసిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయ దరహాసం ..!

**ఉమ్మడి జిల్లాలో 9 బల్దియాల్లో చైర్మన్, వైస్ చైర్మన్ల ఎన్నిక**
**ఎన్నిక జరిగిన తొమ్మిది బల్దియాలూ కాంగ్రెస్ ఖాతాలోనే..**
**సాంకేతిక లోపాలతో 3 చోట్ల ఎన్నిక వాయిదా**
**ఆ మూడు చోట్ల తిరిగి మంగళవారం ఎన్నిక**

**వరంగల్ జిల్లా ప్రతినిధి.ఫిబ్రవరి16(విజన్ ఆంధ్ర) :** ఉమ్మడి వరంగల్ జిల్లా మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో అధికార కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేసింది. మొత్తం 12 మున్సిపాలిటీలకు గాను తొమ్మిది చోట్ల కాంగ్రెస్ చైర్మన్ పీఠాలను కైవసం చేసుకుంది. జనగామ, తొర్రూరు,డోర్నకల్ మున్సిపాలిటీల్లో వివిధ కారణాలతో ఎన్నిక వాయిదా పడింది. వాయిదా పడిన మున్సిపాలిటీల్లో మంగళవారం ఉదయం పదకొండు గంటలకు ఎన్నిక నిర్వహించనున్నారు. మిగతా తొమ్మిది చోట్ల సోమవారం ఉదయం కొత్తగా ఎన్నికైన కౌన్సిలర్లు ప్రమాణ స్వీకారం చేశారు. అధికారులు వెంటనే పరోక్ష పద్ధతిలో చైర్మన్, వైస్ చైర్మన్ పదవులకు ఎన్నిక పూర్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ తన అసంతృప్త నేతలను బుజ్జగించి ఏకతాటిపైకి తీసుకురావడంతో మెజారిటీ స్థానాల్లో విజయం ఏకపక్షంగా సాగింది.

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని తొమ్మిది మున్సి పాలిటీల్లో సోమవారం ఉత్కంఠంగా చైర్పర్సన్, వైస్ చైర్మన్ల ఎన్నిక జరిగింది. తొర్రూరు, జనగామ, డోర్నకల్ మున్సిపాలిటీల్లో రాజకీయ ఉద్రిక్తలు, సాంకేతిక కారణాల వల్ల చైర్మన్, వైస్ చైర్మన్ ల ఎన్నిక వాయిదా పడింది. ఎన్నిక జరిగిన తొమ్మిది బల్దియాలను అధికార కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేసింది. తద్వారా ఉమ్మడి జిల్లాలో తన ఆధిపత్యాన్ని చాటుకుంది. దీంతో ఆ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. తొమ్మది చోట్లా ఎన్నికల సరళి ఉత్సాహంగా సాగింది.



ఉదయం కొత్తగా ఎన్నికైన కౌన్సిలర్లు ఆయా చోట్ల ప్రమాణ స్వీకారం చేశారు. అధికారులు వెను వెంటనే పరోక్ష పద్ధతిలో చైర్పర్సన్, వైస్ చైర్మన్ పదవులకు ఎన్నిక నిర్వహించారు. మెజారిటీ వార్డులను గెలుచుకున్న కాంగ్రెస్ పార్టీ, అసంతృప్త నేతలను బుజ్జగించి ఏకతాటిపైకి తీసుకువచ్చారు. కొన్ని చోట్ల స్వతంత్ర అభ్యర్థుల మద్దతు కూడా అధికార పార్టీకే లభించడంతో ఎన్నిక ఏకపక్షంగా ముగిసింది. ఎన్నికలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

## -చైర్ పర్సన్లు, వైస్ చైర్మన్లు వీరే..

పరకాల పురపాలక సంఘం చైర్మన్ గా పావుశెట్టి సునీల్ కుమార్, వైస్ చైర్మన్ గా ఏకు దివ్య ఎన్నికయ్యారు. వారికి ఆర్డీవో డాక్టర్ కన్నం నారాయణ ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ములుగు చైర్పర్సన్ చింతనిప్పుల చంద్ర కళ, వైస్ చైర్మన్ గా ఆసియా షాహిన్ ఎన్నికయ్యారు.

వారికి ఆర్టీవో వెంకటేష్ ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. కేసముద్రం చైర్పర్సన్ గా సునీత, వైస్ చైర్మన్ గా అల్లం రమ ఎన్నికయ్యారు. నర్సంపేట చైర్పర్సన్గా పెండెం శ్రీలక్ష్మి, వైస్ చైర్మన్ గా గంధం నరేందర్ ఎన్నికయ్యారు. ఆర్డీవో పోలం ఉమారాణి వారికి ధ్రువీకరణ పత్రాలు అందించారు. చైర్పర్సన్, వైస్ చైర్మను సర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. భూపాలపల్లి చైర్పర్సన్ గా బుర్ర కొమురయ్య, వైస్ చైర్మన్ గా అంబాల ల శ్రీనివాస్ శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ఎన్నికయ వారికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు శుభాకాంక్షలు తెలిపారు. మహబూబాబాద్, వర్ధన్నపేట, స్టేషన్ ఘన్పూర్, మరిపెడ మున్సిపాలిటీలనూ కాంగ్రెస్సే దక్కించుకుంది, చైర్పర్సన్, వైస్ చైర్మన్ల పదవులను కైవసం చేసుకుంది.

## -మూడుచోట్ల వాయిదా ఎందుకంటే..

ఎన్నిక వాయిదా పడిన మూడు మున్సిపాలిటీల విషయాని కొస్తే.. జనగామలో కౌన్సిలర్ల మధ్య ఏకాభిప్రాయం కుదర లేదు. కోరం కూడా లేకపోవడంతో ఎన్నిక వాయిదా పడింది. తొర్రూరులో కొన్ని సాంకేతిక ఇబ్బందులు తలెత్తగా, డోర్నకల్లో సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఆలస్యం కావడంతో ఎన్నిక రేపటికి వాయిదా పడింది.

ఈ మూడు మున్సిపాలిటీల్లో రేపు ఉదయం 11 గంటలకు తిరిగి ఎన్నిక జరుగనుంది. హంరగ్ ఏర్పడిన కేసముద్రం, వర్ధన్నపేట మున్సిపాలిటీలో ఎంపీ పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు ఎక్స్ అఫీషియో ఓటు హక్కు వినియోగించి కాంగ్రెస్ కౌన్సిలర్లను చైర్మన్లుగా గెలిపించారు.



నర్సంపేట మునిసిపల్ చైర్పర్సన్గా పెండెం శ్రీలక్ష్మి
వైస్ చైర్మన్ గదం నరేందర్



మరిపెడ మునిసిపల్ చైర్పర్సన్గా విసారపు ప్రగతి
వైస్ చైర్పర్సన్గా కాలం సునీత



మహబూబాబాద్ ముునిసిపల్ చైర్పర్సన్గా గుగులోతు జ్యోతి, వైస్ చైర్మన్గా సూర్నపు సోమయ్య



కేసముద్రం మునిసిపల్ చైర్పర్సన్గా బానోతు
సునిత, వైస్ చైర్పర్సన్గా అల్లం రమ



భూపాలపల్లి మునిసిపల్ చైర్పర్సన్గా బానోతు
సునిత, వైస్ చైర్పర్సన్గా అల్లం రమ









# కాంగ్రెస్‌లో జోష్!







**వరంగల్ జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి16(విజన్ ఆంధ్ర) :** ఉమ్మడి వరంగల్ జిల్లాలో మెజార్టీ మున్సిపాలిటీలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. వైద్య, వైస్ చైర్మన్ పదవులను సొంతం చేసుకుంది. ఉమ్మడి జిల్లాలో మొత్తం 12 మున్సిపాలిటీలు ఉన్నాయి ఇందులో సోమవారంమానుకోట సర్వం పేట, పరకాల, భూపాలపల్లి, స్టేషన్ ఘన్ పూర్, మరిపెడ, ములుగు, కేసముద్రం వద్దన్నపేట మునిసిపాలిటీలలో చైర్మన్, వైస్ చైర్మన్లను ఎన్ను కున్నారు. నూతన పాలకవర్గాలతో అధికారులు ప్రమాణస్వీకారం చేయించారు. కాగా, పలు కారణాలతో జనగామ, తొర్రూరు, డోర్నకల్ మున్సిపాలిటీలలో ఎన్నిక వాయిదా పడింది. కాగా, చైర్మన్, వైస్ చైర్మన్ పదవులను దక్కించుకున్న కాంగ్రెస్ పార్టీ జోరుగా విజయోత్సవ ర్యాలీలు నిర్వహించింది. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యేలు, నాయకులు పాల్గొని నూతన చైర్మన్, వైస్ చైర్మన్ కౌన్సిలర్లను ఘనంగా సన్మానించారు. ఈ విజయంతో కాంగ్రెస్ పార్టీలో మరింత జోష్ కనిపిస్తోంది.

# శివనామ స్మరణతో మార్మోగిన ఆలయాలు




## వైభవంగా శివపార్వతుల కళ్యాణం

## భక్తులతో పోటెత్తిన ఆలయాలు

**సంగెం ఫిబ్రవరి 16 విజన్ ఆంధ్ర :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని కుంటపల్లి లోని రామలింగేశ్వర స్వామి, సంగెం లోని సంగమేశ్వరాలయం, గవిచర్ల లోని రామలింగేశ్వర స్వామి ఆలయం, కాట్రపల్లి లోని రామలింగేశ్వర స్వామి ఆలయం, చింతలపల్లి లోని భవాని శంకరాలయం, ఆశాలపల్లి లోని మల్లికార్జున స్వామి దేవాలయంలో, ఎల్గూర్ రంగంపేటలోని లక్ష్మీ గణపతి రామలింగేశ్వర స్వామి ఆలయంలోని శివాల యాలు శివ నామస్మరణతో మార్మోగాయి. శివునికి అత్యంత ప్రీతి పాత్రమైన మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా తెల్లవారు జాము నుంచే వేలాది మంది భక్తులు క్యూ లైన్ లలో నిలబడి శివ దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. ఆలయ పరిసరాలు భక్తులతో కిక్కిరిసి ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భక్తులు ప్రత్యేక అభిషేకాలు, రుద్రభిషేకాలు, లింగర్చనలు నిర్వహిస్తూ స్వామివారికి ప్రత్యేక అలంకరణలు, అభిషేకాలు, పూజలు కొనసాగాయి, భక్తుల రద్దీతో హర హర శివ శంకర అంటూ శివనామ స్మరణతో మారుమోగుతున్న భక్తి పరవశంతో భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. భక్తులు ఉపవాస దీక్ష చేపట్టారు. పలు ఆలయాల్లో స్వామి అమ్మవార్లకు కళ్యాణోత్సవం కనుల పండుగగా సాగింది. రాత్రంతా భక్తిశ్రద్ధలతో శివజాగరణ చేశారు. భక్తి పాటలు, గానా కచేరీలు చేపట్టారు.

### ఆలరించిన సంస్కృతిక కార్యక్రమాలు

మహాశివరాత్రి వేడుకల సందర్భంగా సంగెం, కుంటపల్లి ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. భక్తి గీతాలు, హరి నామ సంకీర్తనలు, నృత్య ప్రదర్శనలు, ఎడ్ల బండ్లు, మేకల రాథాలు పలు ఆలయాల్లో సంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చారు. కుటుంబ సమేతంగా వచ్చిన భక్తులు కార్యక్రమాలను ఆస్వాదిస్తూ పర్వదినాన్ని ఆనందోచాలతో జరుపుకున్నారు. ఆలయ ప్రాంగణం కళా సంస్కృతిక వాతావరణంతో కళకళలాడింది. పలు ఆలయాల్లో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, పరకాల కంటెస్టడు ఎమ్మెల్యేలు డాక్టర్ విజయ్ చందర్ రెడ్డి, డాక్టర్ ఖాళి



ప్రసాద్, కుంటపల్లి ఆలయ చైర్మన్ ఇందూరి శివారెడ్డి, పలు ఆలయాల చైర్మన్లు, ప్రజాప్రతినిధులు అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు, పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. పలు ఆలయాల్లో బొమ్మల దుకాణాలు, స్వీట్ షాపులతో జాతర శోభ సంతరించుకుంది. ఆలయ కమిటీ సభ్యులు ఆయా గ్రామాల భక్తులు, పంచాయతీ సిబ్బంది పాల్గొని పూజలు చేశారు. స్వామివారి ఆలయ కళ్యాణోత్సవం అనంతరం విగ్రహ ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. పలు ఆలయాల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా సంగెం ఎస్సై వంశీకృష్ణ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

# భవాని శంకర ఆలయంలో కూచిపూడి నృత్య ప్రదర్శన






**వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి16(విజన్ ఆంధ్ర) :**వరంగల్ నగరంలో గల రంగశాయిపేటలోని శ్రీ భవాని శంకర ఆలయంలో మహాశివరాత్రి పురస్కరించుకొని శ్రీ కృష్ణ మ్యూజిక్‌డాన్స్ అకాడమీ గురువు కొంపెల్లి భ్రమరాంబ గురువు కస్తూరి సుమన గారి ఆధ్వర్యంలో కూచిపూడి ప్రదర్శన ప్రదర్శించారు ఈ కార్యక్రమంలో కూచిపూడి కళాకారులు షేర్ల అశ్విని మనస్విని రాగి తేజస్విని అక్షయ ఆరాధ్య పాకాల తన్మయి శ్రీ చీకటి మనోజ ఉప్పుల శ్రీ వేద పరికి పండ్ల సమన్వి మాడిశెట్టి ఆధ్వ పి.మహతి పోశాల శ్రీనిక తేజస్వి తదితర క్రీడాకారులు ప్రదర్శించారు. కార్యక్రమంలో భక్తులు ఆలయ కమిటీ ఆలయ పూజారులు తదితరులు పాల్గొన్నారు

## వర్ధన్నపేటలో బీఆర్ఎస్ కౌన్సిలర్ల ప్రమాణస్వీకారం మాజీ ఎమ్మెల్యే అరూరి సన్మానం



**వర్ధన్నపేట, ఫిబ్రవరి 17 ( విజన్ ఆంధ్ర ):** వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ వర్ధన్నపేట మున్సిపాలిటీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేసి ఘన విజయం సాధించి సోమవారం కౌన్సిలర్లగా ప్రమాణస్వీకారం చేసి పదవి బాధ్యతలు స్వీకరించిన 2వ వార్డు సభ్యురాలు బానోత్ జ్యోతి నవీన్,3వ వార్డు సభ్యులు గుజ్జ విర రాఘవ రావు,7వ వార్డు సభ్యులు తిరుపతి సురేష్ .9వ వార్డు సభ్యురాలు సింగరబోయిన రమ-రాజశేఖర్ .10వ వార్డు సభ్యురాలు తుమ్మల అరుణ-శ్రీధర్,11వ వార్డు సభ్యులు సిలువేరు కుమారస్వామి అభ్యర్థులకు శాలువాతో సత్కారించి శుభాకాంక్షలు తెలియజేసినారు.

## వర్ధన్నపేట మున్సిపాలిటీ చైర్మన్ వైస్ చైర్మన్ పీఠాలను ఎస్టీలకు కేటాయించడం దుర్మార్గమైన చర్య

తెలుగుదేశం పార్టీ -- వర్ధన్నపేట నియోజకవర్గం ఇంచార్జి చాడా మారియా (సురేఖ)

**వరంగల్ , ఫిబ్రవరి 16 ( విజన్ ఆంధ్ర ):** వర్ధన్నపేట పట్టణ ప్రజల ప్రయోజనాలకు విరుద్ధంగా తీసుకుంటున్న నిర్ణయాలపై తెలుగుదేశం పార్టీ -- వర్ధన్నపేట నియోజకవర్గం ఇంచార్జి చాడా మారియా (సురేఖ) తీవ్ర ఆందోళనను వ్యక్తం చేశారు.



ఇటీవల వర్ధన్నపేట మున్సిపల్ చైర్మన్ మరియు వైస్ చైర్మన్ పీఠాలను ఎస్టీలకు కేటాయించడం, దుర్మార్గమైన చర్య,ఇదే సమయంలో, మున్సిపాలిటీ ఎన్నికల అనంతరం తండాలను మున్సిపాలిటీ పరిధి నుండి వేరు చేసి గ్రామపంచాయతి లుగా చేస్తామని హామీ ఇచ్చిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే కె ఆర్. నాగరాజు ప్రభుత్వం ఇప్పుడు వ్యతిరేక దిశగా చర్యలు తీసుకుంటున్నట్టు కనిపిస్తోందని చాడ మరియా (సురేఖ ) అన్నారు.వర్దన్నపేట మున్సిపాలిటీ లో ఎస్ సి లు,బీసి లు, ఓసి లు,కనపడం లేదా జనరల్ సిట్ లో  చైర్మన్, వైస్ చైర్మన్ నియామకం చేయటం ఎస్ సి ,బీసీ, ఓ సి మరియు ఇతర కులాలును అవమాన పర్చుటం అని అన్నారు.తండాలను మున్సిపాలిటీ నుండి వేరు చేయాలనే ఆలోచన నిజంగా ఉంటే, సాంకేతికంగా మున్సిపల్ చైర్మన్ మరియు వైస్ చైర్మన్ పదవులను ఎస్టీలకు కేటాయించడం ఎలా సాధ్యమవుతుంది? మున్సిపాలిటీలో కొనసాగాలని కోరుకోని ఎస్ టీ వర్గాలకు అదే మున్సిపాలిటీలో ఉన్న అత్యున్నత పదవులు ఇవ్వడం వెనుక అసలు ఉద్దేశ్యం ఏమిటి?ఇది పట్టణ ఓటర్లను మోసం చేయడమా? లేక తండాల ప్రజలను తప్పుదోవ పట్టించడమా? అనే అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. వర్ధన్నపేట ఇంచార్జి చాడా మారియా (సురేఖ) ప్రకటనలో తెలిపారు.

## వేసవిలో నీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు చేపట్టండి

నగర మేయర్ గుండు సుధారాణి

కమిషనర్ చాహాత్ బాజ్పాయి తో కలిసి వడ్డేపల్లి ఫిల్టర్ బెడ్ సందర్శన.....

వడ్డేపల్లి జంక్షన్ విస్తరణకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశం.....




**వరంగల్ జిల్లా ప్రతినిధి.ఫిబ్రవరి16(విజన్ ఆంధ్ర):** రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని నగర ప్రజలకు తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని మేయర్ గుండు సుధారాణి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.సోమవారం కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి హనుమకొండ పరిధిలోని వడ్డేపల్లి ఫిల్టర్ బెడ్‌ను మేయర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా నీటి శుద్ధి ప్రక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వేసవి కాలంలో ప్రజలకు తాగునీటి కొరత లేకుండా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని మేయర్ స్పష్టం చేశారు. నీటి శుద్ధి కోసం అవసరమైన రసాయనాలను సమృద్ధిగా నిల్వ ఉంచుకోవడంతో పాటు, పైప్‌లైన్లలో లీకేజీలను గుర్తించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని సూచించారు. నీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతర పర్యవేక్షణ ఉండాలని తెలిపారు.నగరానికి ధర్మసాగర్ నుండి నీటి సరఫరా జరుగుతున్నందున అక్కడి నీటి మట్టాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, నీటి లభ్యతపై స్పష్టమైన అవగాహనతో చర్యలు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.అంతకుముందు వడ్డేపల్లి ప్రాంతంలోని జంక్షన్‌ను మేయర్, కమిషనర్‌లు పరిశీలించారు. రహదారి రద్దీ సమస్యలను దృష్టిలో ఉంచుకుని జంక్షన్ విస్తరణకు సంబంధించి సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ విభాగాన్ని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎస్‌ఈ శ్రీనివాస్ రావు, ఈఈలు రవికుమార్, మాధవి లత, డీఈలు రాజ్‌కుమార్, సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తుల సమస్యల పరిష్కారం పై దృష్టి సారించండి

బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

ప్రజల నుండి ఫిర్యాదు సంబంధ దరఖాస్తులను స్వీకరించిన కమిషనర్

వివిధ విభాగాలకు చెందిన 65 ఫిర్యాదుల స్వీకరణ



**వరంగల్ టౌన్.ఫిబ్రవరి16(విజన్ ఆంధ్ర) :** ప్రజావాణి దరఖాస్తుల సమస్యల పరిష్కారం పై దృష్టి సారించాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి (గ్రీవెన్స్) కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో కమిషనర్ ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదులు వివరాలు విభాగాల వారిగా : 1. టౌన్ ప్లానింగ్.....33,2.ఇంజనీరింగ్,22 3.రెవిన్యూ04,4.హెల్త్ శానిటేషన్....02, 5.నీటి సరఫరా04, మొత్తం = 65 ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చంద్రశేఖర్ సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి డి ఎఫ్ ఓ శంకర్ లింగం, సి హెచ్ ఓ రమేష్ ,ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్ లు ప్రసన్న రాణి, సమ్మయ్య ఎం హెచ్ ఓ డా.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నారంలో టిడిపి జెండా ఆవిష్కరణ

**వరంగల్ ఫిబ్రవరి16(విజన్ ఆంధ్ర) :**వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని అన్నారం గ్రామంలో తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. వర్ధన్నపేట టిడిపి ఇన్చార్జి మారియమ్మ ముఖ్యఅతిథిగా విచ్చేసి జెండా ఆవిష్కరణ చేసి మాట్లాడారు. తెలంగాణలో టిడిపికి మంచి రోజులు వచ్చాయని రానున్న రోజుల్లో అన్ని మండలాల్లో జెండా ఆవిష్కరణలు చేసి వచ్చే ఎన్నికల నాటికి పార్టీని బలోపేతం చేసే దిశగా పయనిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ మండల అధ్యక్షులు గొల్లపల్లి మహేందర్, సీనియర్ నాయకులు రామసాని కృష్ణ, జనగాం లక్ష్మణ్



సముద్రాల వెంకటేశ్వర్లు, అలీసాబ్, గొడుగు వెంకటాద్రి, దురిశెట్టి ప్రభాకర్, వంశీ తదితరులు పాల్గొన్నారు

# ప్రశాంతంగా వర్ధన్నపేట, నర్సంపేట మున్సిపల్ ప్రత్యేక సమావేశాలు

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దిశానిర్దేశం కట్టుదిట్టమైన ఏర్పాట్లు**

**సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించిన ప్రిసైడింగ్ అధికారులు**

**వర్ధన్నపేట, నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్ లుగా పాలకుర్తి సారంగపాణి, పెండెం శ్రీ లక్ష్మీ**

**నర్సంపేట చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్‌ల ఏకగ్రీవ ఎన్నిక**



**వరంగల్ జిల్లా ప్రతినిధి.ఫిబ్రవరి16(విజన్ ఆంధ్ర) :** వరంగల్ జిల్లాలోని వర్ధన్నపేట, నర్సంపేట మున్సిపాలిటీల ప్రత్యేక సమావేశాలు సోమవారం పూర్తయ్యాయి. నూతనంగా ఎన్నికైన సభ్యుల ప్రమాణ స్వీకారం, చైర్ పర్సన్/వైస్ చైర్ పర్సన్ ల ఎన్నిక కోసం నిర్వహించిన ఈ ప్రత్యేక సమావేశాలకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద మార్గనిర్దేశంలో అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు.

వర్ధన్నపేట, పురపాలక సంఘం సమావేశానికి వరంగల్ ఆర్డీఓ సుమా ప్రిసైడింగ్ అధికారిగా వ్యవహరించగా, నర్సంపేట ప్రిసైడింగ్ అధికారిగా ఉమారాణి బాధ్యతలు నిర్వర్తించారు.

రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన మేరకు ఉదయం 11.00 గంటలకు ప్రత్యేక సమావేశాలు ప్రారంభం అయ్యాయి. ఆయా పార్టీల వారీగా సభ్యులు సమావేశ మందిరాలలోకి చేరుకోగా, వరుస క్రమంలో నూతనంగా ఎన్నికైన సభ్యులతో ప్రిసైడింగ్ అధికారులు ముందుగా ప్రమాణ స్వీకారం చేయించారు. ఎక్స్ అఫీషియో సభ్యులుగా హోదా కలిగిన ఎమ్మెల్యేలు సైతం స్పెషల్ మీటింగ్ లకు హాజరై చైర్ పర్సన్/ వైస్ చైర్ పర్సన్ ఎన్నికలో పాల్గొన్నారు. ఎన్నికల సాధారణ పరిశీలకులు శివకుమార్ నాయుడు ఎన్నిక ప్రక్రియను నిశితంగా పర్యవేక్షణ జరిపారు.

మధ్యాహ్నం 12.30 గంటలకు సరిపడా కోరం ఉందని



నిర్ధారించుకున్న మీదట ఎన్నిక ప్రక్రియకు శ్రీకారం చుట్టారు.

వర్ధన్నపేట మున్సిపాలిటీ నగర చైర్మన్ పదవి కోసం కాంగ్రెస్ అభ్యర్థిగా ఎన్నికైన పాలకుర్తి సారంగపాణి పేరును ఆ పార్టీకి చెందిన సభ్యుడు మాలోతు దేవేందర్ ప్రతిపాదించగా, బెజ్జం పాపయ్య బలపర్చారు. అలాగే, బి ఆర్ ఎస్ పార్టీ నుండి బి ఫామ్ సకాలంలో రానందు వల్ల బి ఆర్ ఎస్ తరపున ఎన్నికల బరిలో నిలుచున్న చైర్మన్ అభ్యర్థిగా గుజ్జ వీరన్న పేరును స్వతంత్ర అభ్యర్థిగా పరిగణిస్తూ బానోతు జ్యోతి ప్రతిపాదించగా, చిలువేరు రమ బలపర్చారు.కాంగ్రెస్ పార్టీ నుంచి మాత్రమే విప్ జారీ చేయడం జరిగిందని, ఇతర పార్టీల నుంచి విప్ జారీ చేయబడలేదని ఈ సందర్భంగా ఆర్డీఓ సుమా పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ తరపున చైర్పర్సన్ అభ్యర్థిగా బరిలో నిలిచిన పాలకుర్తి సారంగపాణి కు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ నుంచి ఎన్నికైన 5 గురు, స్వతంత్ర అభ్యర్థి గా గెలుపొందిన నేతావత్ షిబారాణి, ఎక్స్ అఫీషియో సభ్యులుగా చేతులెత్తే విధానంలో వర్ధన్నపేట శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు చెయ్యి ఎత్తు విధానం ద్వారా ఓటు వేయడంతో మొత్తం కోరంకు కావలసిన 7 గురి మద్దతు ఉండడంతో పాలకుర్తి సారంగపాణిని వర్ధన్నపేట పురపాలక సంఘం చైర్పర్సన్ గా ఎన్నికైనట్లు ఆర్డీఓ సుమా ప్రకటించారు.అలాగే బిఆర్ఎస్ నుంచి గెలుపొందిన 6 మంది సభ్యులు గుజ్జ వీరన్న కు మద్దతుగా చేతులెత్తే విధానం ద్వారా మద్దతు ప్రకటించారు. అనంతరం వైస్ చైర్మన్ గా స్వతంత్ర అభ్యర్థి నేతావత్ షిబారాణి పేరును కాంగ్రెస్ సభ్యులు సునావత్ కామ్లి ప్రతిపాదించగా, అదే పార్టీ అభ్యర్థి వాణి తిరుపల్లి బలపరిచారు.

బిఆర్ఎస్ సభ్యుల తరపున వైస్ చైర్మన్ అభ్యర్థిగా తిరుపతి సురేష్ కు అదే పార్టీ అభ్యర్థిని తుమ్మల అరుణ ప్రతిపాదించగా, బీఆర్ ఎస్ నుండి చిలువేరు కుమారస్వామి బలపరిచారు. స్వతంత్ర అభ్యర్థి షిబారాణి కు 6 గురు మంది కాంగ్రెస్ సభ్యులతోపాటు, ఎక్స్ అఫీషియో సభ్యులుగా చేతులెత్తే విధానంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు చేతులెత్తే విధానం ద్వారా ఓటు వేయడంతో మొత్తం కోరంకు కావలసిన 7 మంది మద్దతు ఉండడంతో నేతావత్ షిబారాణి ను వైస్ చైర్మన్ గా ఎన్నికైనట్లు ఆర్డీఓ సుమా ప్రకటించారు. అనంతరం చైర్పర్సన్ గా ఎన్నికైన సారంగపాణితో,



వైస్ చైర్మన్ గా ఎన్నికైన సునావత్ షిబారాణి తో ఆర్డీఓ సుమా ప్రమాణ స్వీకారం చేయించారు. అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి, క్షేత్రస్థాయిలో స్వీయ పర్యవేక్షణ జరుపుతూ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ఎన్నికల సంఘం నిబంధనలను తు.చ తప్పకుండా పాటిస్తూ, వీడియో చిత్రీకరణ నడుమ పూర్తి పారదర్శకంగా ఈ ఎన్నికల ప్రక్రియను జరిపించారు. నర్సంపేట మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ ఎన్నికల కార్యక్రమం ప్రశాంతంగా జరిగింది.మున్సిపల్ ఎన్నికల ఆథరైజ్డ్ అధికారి, నర్సంపేట ఆర్డీవో పోలం ఉమారాణి ఆధ్వర్యంలో, మున్సిపల్ కమిషనర్ భాస్కర్ సుధీర్ కుమార్ గారి సమక్షంలో గెలుపొందిన వార్డు సభ్యులతో ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మున్సిపల్ చట్టం ప్రకారం చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ అఫిషియో సభ్యుడిగా నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి పాల్గొన్నారు.మున్సిపాలిటీ చైర్‌పర్సన్‌గా పెండెం శ్రీలక్ష్మి రామానంద్ గారు, వైస్ చైర్‌పర్సన్‌గా గంధం నరేందర్ గారిని ఏకగ్రీవంగా (కాంగ్రెస్ పార్టీ) ఎన్నుకున్నట్లు ఆథరైజ్డ్ అధికారి అధికారికంగా ప్రకటించారు. మొత్తం 30 వార్డులకు గాను కాంగ్రెస్ పార్టీ 21, బీఆర్ఎస్ 6, బీజేపీ 1, సీపీఎం 1, ఇండిపెండెంట్ 1 స్థానాలను గెలుచుకున్నాయి. వార్డు సభ్యుల మద్దతుతో కాంగ్రెస్ అభ్యర్థులు శ్రీలక్ష్మి రామానంద్ చైర్‌పర్సన్‌గా, గంధం నరేందర్ వైస్ చైర్‌పర్సన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. చైర్ పర్సన్/ వైస్ చైర్ పర్సన్ ల ఎన్నికను పురస్కరించుకుని ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు తావులేకుండా మున్సిపల్ కార్యాలయాల వద్ద కట్టుదిట్టమైన పోలీసు ఏ.సీ.పీ లు నర్సయ్య , ఇతర పోలీసు అధికారులు బందోబస్తును పర్యవేక్షించారు.



# కట్ర్యాలలో ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గులు

**సుల్తాన్ ఎల్లమ్మ నాంపెల్లి దేవేందర్**

**వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య**

**వరంగల్ , ఫిబ్రవరి 16 ( విజన్ ఆంధ్ర ) :** వరంగల్ జిల్లా, వర్ధన్నపేట నియోజక వర్గం, కట్రియా ల గ్రామంలో ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు ఆదేశాల మేరకు సుల్తాన్ ఎల్లమ్మ నాంపెల్లి దేవేందర్ లబ్ధిదారుల ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోయడం కొరకు వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య గ్రామ పార్టీ అధ్యక్షుడు బండారి సతీష్ గౌడ్, మైనార్టీ మండల అధ్యక్షుడు ఎం డి అక్బర్ లు హాజరై ముగ్గులు పోసే కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా చైర్మన్ నరుకుడు వెంకటయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం మొదటి విడతలో బూతు కు 12 ఇండ్ల చొప్పున నియోజక వర్గంలో 3500 వందల ఇండ్లు రావడం జరిగింది అయితే కొందరు మాత్రమే మరి జాగా ఉండి కట్ట లేని స్థోమత లేని.వారికి ఎమ్మెల్యే నాగరాజు ఒక్క పేరు మోసిన కంపెనీ తో మాట్లాడి ఆయా లబ్ధి దారులకు ఇండ్లు కట్టించే కార్యక్రమము ఎమ్మెల్యే ( కే ఆర్) తీసుకోవడం జరిగింది.ఇందులో భాగంగానే ముగ్గులు పోసే కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. కార్యక్రమంలో ఇందిరమ్మ



కమిటీ సభ్యులు తాటికాయాల కుమారస్వామి, గ్రామ 7 వ,వార్డు సభ్యులు ఎలికట్టె చిన్న రాజు లు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి పోలీస్ క్రీడల్లో సత్తా చూపాలి

## - వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**వరంగల్ జిల్లా ప్రతినిధి.ఫిబ్రవరి16(విజన్ ఆంధ్ర) :** నాల్గవ తెలంగాణ రాష్ట్ర పోలీస్ డ్యూటీ మీట్ క్రీడల్లో వరంగల్ కమిషనరేట్ పోలీసులు సత్తా చాటాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సూచించారు. మంగళవారం నుండి సైబరాబాద్ కమిషనరేట్ లో ప్రారంభమయ్యే తెలంగాణ పోలీస్ స్పోర్ట్స్ మీట్ పోటీల్లో, క్రీడా గ్రామంలో ఎగురవేసే వరంగల్ పోలీస్ కమిషనరేట్ క్రీడా పతకాన్ని పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులు, క్రీడాకారులతో కలసి ఆవిష్కరించారు. అనంతరం ఈ పోటీల్లో పాల్గొనే పోలీస్ క్రీడాకారులకు క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, ఖూా గారి చేతుల మీదుగా ట్రాక్ సూట్ తో పాటు స్పోర్ట్స్ షూ, టీ షర్ట్ అందజేశారు.



ఈ సందర్భంగా సీపీ గారు మాట్లాడుతూ రాష్ట్ర పోలీస్ క్రీడల్లో వరంగల్ పోలీస్ క్రీడా కారులు తమ సత్తా చూపాలని, పోలీసులు శాంతి భద్రతల్లోనే కాదు క్రీడల్లో కూడా రాణించగలరని, క్రీడల్లో ప్రతిభ కనబరిచిన సిబ్బందికి శాఖపరమైన గుర్తింపు వుంటుందని



సీపీ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏసీపి నాగయ్య, ఆర్.ఐ సతీష్, ఆర్. ఎస్.ఐ శ్రవణ్ కుమార్, క్యాంపు క్లర్క్ వేణుగోపాల్ పాల్గొన్నారు.

# ఎన్నిక ఏదైనా కాంగ్రెస్ పార్టీదే విజయం

### సభండ వర్గాల అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

### వర్ధన్నపేట మున్సిపల్ చెర్మెన్,వెస్ చెర్మెన్ ఎన్నికే నిదర్శనం

### మండల కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్

**వరంగల్ ,ఫిబ్రవరి 16 ( విజన్ ఆంధ్ర ) :** వరంగల్ జిల్లా కేంద్రంలోని పర్వతగిరి మండలం కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ఏ ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని దీనికి ఉదాహరణ గ్రామపంచాయతీ ఎన్నికల్లో, మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించామని శ్రీనివాస్ నాయక్ తెలిపారు.సభండా వర్గాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది అని,అందుకు నిదర్శనం వర్ధన్నపేట మున్సిపాలిటీ చెర్మెన్, వెస్ చెర్మెన్ ఎన్నిక అన్నారు.



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా ఇస్తూ, ఆరు గ్యారెంటీలు అమలు చేసే దిశగా మా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు.

గతంలో పాలించిన నాయకులు ఈ ప్రాంత అభివృద్ధి కోసం గానీ, ఈ ప్రాంత పేద ప్రజలను గాని ఏనాడు పట్టించుకోలేదని అన్నారు. కేవలం వారి స్వార్థం కోసం, స్వార్థ రాజకీయాల కోసం తప్ప ఏనాడు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు తగిన గౌరవ ఇవ్వలేదని తెలిపారు.ఈ ప్రజా ప్రభుత్వంలో అణగారిన ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇల్లు, సన్నబియ్యం, రేషన్ కార్డు, ఇందిరమ్మ చీరలు, రైతు ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ భరోసా ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చి ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు తీసుకున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని శ్రీనివాస్ నాయక్ తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో, ప్రజానాయకుడు ఎం ఎల్ ఎ కెఆర్ నాగరాజు నాయకత్వంలో ఏ ఎన్నికలు వచ్చినా కూడా విజయం సాధించి రాష్ట్ర ముఖ్యమంత్రికి మా శాసన సభ్యుల వారికి కానుకగా అందిస్తామని శ్రీనివాస్ నాయక్ తెలిపారు. గత ప్రభుత్వంలో దళితులకు మూడు ఎకరాలు భూమి, దళిత బంధు ఇస్తామని మోసం చేశారని మా ప్రభుత్వంలో దళారీ వ్యవస్థ లేకుంటేనే అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్నమణి తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, బూత్ కన్వీనర్లు పాల్గొన్నారు.

# చక్రం తిప్పిన కేంద్ర మంత్రి బండి సంజయ్..

## - కరీంనగర్ కార్పోరేషన్ బీజేపీ కైవసం..

**హైదరాబాద్ ,ఫిబ్రవరి 16 ( విజన్ ఆంధ్ర ) :** కేంద్ర మంత్రి బండి సంజయ్ చక్రం తిప్పి చాకచక్యంగా రాజకీయం నడిపించడంతో కరీంనగర్ మున్సిపల్ కార్పోరేషన్ బీజేపీ కైవసం చేసుకుంది . తెలంగాణాలో ఎన్నికలు జరిగిన ఏడు కార్పోరేషన్ లలో కరీంనగర్ పీఠంను దక్కించుకునేందుకు అన్నిపార్టీలు తమదైన వ్యూహలతో ముందుకు వెళ్లినా చివరకు కాషాయ పార్టీ కరీంనగర్ కార్పొరేషన్ ను బీజేపీ సొంతం చేసుకుంది. కరీంనగర్ లో 66 స్థానాలకు గాను బీజేపీ 30, కాంగ్రెస్ 14, బీఆర్ఎస్ 9, మజ్లిస్ 3, ఇతరులు 10 మంది కార్పొరేటర్లుగా గెలిచారు. కార్పొరేషన్లో ఎక్స్అఫీషియోతో కలిపి సభ్యుల సంఖ్య 69కి చేరగా, మేయర్ పదవికి 35 మంది మద్దతు అవసరం . ఎన్నికల అనంతరం బీజేపీలో కొందరు కార్పొరేటర్లు చేరడంతో, బీజేపీ బలం 34 వరకు చేరుకుంది. కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఎక్స్ అఫీషియో ఓటు హక్కును వినియోగించుకున్నారు .ముఖ్యంగా కేంద్ర మంత్రి



బండి సంజయ్ వ్యూహాత్మకంగా ముందుకు వెళ్లడంతో కరీంనగర్ కార్పొరేషన్ బీజేపీ సొంతమయ్యింది .

దీంతో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గా కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ గా సునీల్ రావు ఎన్నికయ్యారు. మొత్తంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ తన వ్యూహలతో ఎలాగైన కరీంగనగర్ కార్పొరేషన్ పై బీజేపీ జెండా ఎగురవేయాలని ఆయన తన పంతంను నెగ్గించుకున్నట్లైంది. మొత్తంగా బీజేపీ క్యాడర్ కూడా దీనిపై జోష్ గా ఉన్నారు .మరోవైపు కరీంనగర్ కార్పొరేషన్ మేయర్ ఎన్నికలకు దూరంగా ఉంటున్నామని బీ ఆర్ ఎస్ పార్టీ ముందే ప్రకటించింది .